www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 30-10-2019 | పేజీలు: 14 + 20 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 60 సంచిక (Issue) : 194 | శ్రీవికారినామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీకమాసం, శుక్లపక్షం; తిథి: తదియ రా. 2.02 తదుపరి చవితి; నక్షత్రం: అనూరాధ రా. 10.00 తదుపరి జ్యేష్ఠ; వర్జ్యం: తె. 3.29-5.03; దుర్ముహూర్తం: ఉ. 11.36-12.22; అమృతఘడియలు: మ. 12.07-1.38; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.17; సూర్యాస్తమయం: 5.42 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఇసుకోత్సవాలు!

వారంలో పూర్తిగా అందుబాటులోకి.. రాబందుల్లా రాళ్లేస్తున్నారు: జగన్

ఇసుకలో కుడి ఎడమలా దోచేశారు

దానిని పూర్తిగా రిపేరు చేస్తున్నాం

వరదలు తగ్గగానే అందుబాటులోకి

రాగానే వారోత్సవాలు నిర్వహిస్తాం

ఉపాధి దొరకలేదనడం సరికాదు

దుష్ప్రచారాలను ఖండించాలి

ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక ఇతర రాష్ట్రాలకు వెళ్లకూడదు

సమీక్షలో సీఎం జగన్ ఆదేశం

ఇప్పుడే ఎక్కువ పనులు

భవన నిర్మాణ కార్మికులకు ఇంతకు ముందులా ఇప్పుడు పని దొరకలేదనడం సరికాదు. గతంలో అవినీతి, మాఫియాలతో ఇసుక తరలించేవారు. ఇప్పుడు ప్రభుత్వమే ఇసుక తరలిస్తున్నందున మరింతగా పనులు వారికి లభిస్తాయి. పనులు దొరకలేదన్న సమస్యే తలెత్తదు.

-సీఎం జగన్

అమరావతి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇసుకపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని.. ప్రతిపక్ష నేతలు రాబందుల్లా తన ప్రభుత్వంపై రాళ్లు వేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఇసుక తవ్వకాల్లో అవినీతిని దూరంగా పెట్టామని గర్వంగా చెప్పగలమన్నారు. స్పందన కార్యక్రమంలో భాగంగా మంగళవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, డీజీపీ గౌతం సవాంగ్, సీఎంవో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇసుక విధానంపై సీఎం సమీక్షించారు. పండ్లు ఇచ్చే చెట్టుమీదే రాళ్లు వేస్తున్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. 'గతంలో వ్యవస్థ తీవ్ర అవినీతిమయమైంది. కుడి, ఎడమల తేడా లేకుండా దోచేశారు. దీనిని పూర్తిగా

మిగతా 11వ పేజీలో...

అధికారులూ భేష్!

మీ స్పందన బాగుంది.. ప్రజల్లో సంతృప్తి నెలకొంది

వినతుల పరిష్కారంలో నాణ్యత.. 5 నుంచి ప్రత్యేక దృష్టి

జిల్లాలకు సీఎంవో అధికారులు.. నా కళ్లూ చెవులు కలెక్టర్లు, ఎస్పీలే

మీ పనితీరు బాగుంటే ప్రభుత్వానికీ మంచిపేరు.. సీఎం స్పష్టీకరణ

ఏడాదిలో డైకీ ఉత్పత్తి

మంత్రి మేకపాటితో కంపెనీ ప్రతినిధుల భేటీ

ప్లాంట్‌లో ఉద్యోగాల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రం

నేడు కేబినెట్ భేటీ

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌పై స్పష్టతనిచ్చే అవకాశం

'ప్రజారవాణా'కు పచ్చజెండా?

1న ఆర్టీసీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయానికి రంగం సిద్ధం

ఉద్యోగుల విలీనం.. విరమణ వయసు పెంపునకూ ఓకే!

విలపిస్తున్న గోపి భార్య కళావతి

ఇసుక లేదు... ఇటుక లేదు!

పనిలేక ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య

అప్పులు, పనుల్లేకపోవడమే కారణం

మృతుడి భార్య, తల్లి ఆవేదన

కొరత వల్లే కొరకొర!

ఇసుకపై సర్కారు తప్పటడుగులు

- తొలి 3 నెలలు ఆపడంతో సమస్య మొదలు
- ఒక్కసారిగా 200 రీచ్‌లు మూసివేత
- వర్షాకాలానికి ముందు సిద్ధం కాని స్టాక్
- స్టాక్‌పాయింట్లకు ఇసుక చేర్చడంలో జాప్యం
- ఈలోపు వర్షాలు, వరదలతో ఇక్కట్లు
- కనిపించని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- వరుసగా ఐదు నెలలుగా ఇసుక కొరత
- దీని ఫలితం... నిర్మాణ రంగంలో సంక్షోభం
- 'వారోత్సవాల'పైనే అందరి ఆశలు

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

'వానలు వచ్చినప్పుడు... నదులు నిండుగా ప్రవహిస్తున్నప్పుడు ఇసుక కొరత రావడం మామూలే! ఇసుక కొరత వల్లే కూలీలకు పనులు దక్కడంలేదనడం తప్పు"... ఇది సర్కారు వారి వాదన! కానీ... విపక్షాలు, కార్మికులు, కాంట్రాక్టర్లు ఇందుకు పూర్తి భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. ఇసుక విషయంలో ప్రభుత్వం చేసిన పొరపాట్లు, వ్యూహాత్మక తప్పిదాలే ప్రస్తుత పరిస్థితికి కారణమని స్పష్టం చేస్తున్నారు. పొరుగునే తెలంగాణలోనూ నదులు పొంగినప్పటికీ... అక్కడ ఇసుక సంక్షోభం రాలేదని గుర్తు చేస్తున్నారు. ఈ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం... ప్రతిసారీ

మిగతా 11వ పేజీలో...

సూపర్ డాగ్

బగ్దాదీని వెంటాడిన జాగిలం ఫొటో విడుదల

కలుగులో ఎలుకలా తప్పించుకుపోదామనుకున్న ఐఎస్ చీఫ్ అల్ బగ్దాదీని ప్రాణభయంతో పరుగులు తీయించి, అతడి చావుకు కారణమైన సైనిక జాగిలం ఇది. ఈ ఫొటోను ట్రంప్ విడుదల చేశారు.

బగ్దాదీ శరీర భాగాలు సముద్రంలో ఖననం

14

రహస్యంగా లోదుస్తులు సేకరించిన కుర్దు ఏజెంట్

వాటి నుంచి డీఎన్ఏ సేకరణ

బగ్దాదీ నిర్ధారణలో అదే కీలకం

భరోసా.. తమాషా

పథకం దరఖాస్తుకింతని దక్షిణ.. లేదంటే ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణే

పీఎం డబ్బులు పడ్డాయి, సీఎం డబ్బులే రాలేదు

"పీఎం కిసాన్ యోజన పథకం కింద మా అకౌంట్‌లో డబ్బులు పడ్డాయి. సీఎం పథకం కింద కూడా డబ్బులు పడినట్టు మెసేజ్ వచ్చింది. తీరా బ్యాంకుకు వెళితే డబ్బులు జమ కాలేదని అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వెళితే బ్యాంకులో ఎన్‌పీసీ లింకు చేయించుకోవాలని చెబుతున్నారు"

- తుమ్మపాల చిన్న, రైతు, లక్ష్మీపురం, విశాఖపట్నం

ఆంధ్రజ్యోతి పరిశీలన

పేరు మార్చాలంటే రూ.20 వేలు.. అర్హతున్నా జమకాని డబ్బులు

అంతులేని సాంకేతి'కథ'లతో అల్లాడిపోతున్న అన్నదాతలు

రెండో జాబితాలోనైనా చోటుకు నెల రోజులుగా నానాపాట్లు

రికార్డుల్లో 1.65 సెంట్ల భూమి ఏడాదికల్లా సెంటయిన వైనం

పసుపు-కుంకుమ కింద ఇచ్చిన భూమి గుర్తింపునకు నిరాకరణ

నెల్లూరు రూరల్ మండల తహసీల్దారు కార్యాలయం వద్ద రైతు భరోసా దరఖాస్తు కోసం వచ్చిన రైతుల ఎదురుచూపులు

2

పట్టాదారు పాసు పుస్తకంలో పేరు మార్చాలంటే డబ్బులు! 'ఆధార్'లో ఇంటి పేరు సరిదిద్దుకోవాలంటే తిప్పలు! ప్రజా సాధికార సర్వేలో నమోదు కోసం కష్టాలు! బ్యాంకు పాస్ బుక్కులో పేరు చక్కదిద్దుకోవడానికి ఇక్కట్లు! అన్ని అర్హతలున్నా... సాంకేతిక సమస్యలే అడ్డంకులు! సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు, వీఆర్‌వోలు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు! 'భరోసా' దక్కించుకునేందుకు రైతులు పడుతున్న కష్టాలపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న సమగ్ర కథనం...

బంగారమైనా దొరుకుతోంది..

ఇసుకేదీ?

సిమెంటును మించిపోయిన ధర

గతంలో లారీ 4 వేలు.. ఇప్పుడు 40 వేలు

మన ఇసుక మన రాష్ట్రంలో దొరకదు

11

హైదరాబాద్, బెంగళూరుల్లో ప్రత్యక్షం

కార్మికుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

సీఎం వీడియో గేమ్స్ ఆడుకుంటున్నారు.. వేధిస్తున్న అధికారుల జాబితా రెడీ

పోలవరం రివర్స్‌తో 7,500 కోట్లు నష్టం.. నిరూపించడానికి నేను సిద్ధం

జగన్ పాలన కేసీఆర్‌కూ చులకనే.. కృష్ణా జిల్లా టీడీపీ భేటీలో బాబు ధ్వజం

ఉల్లంఘనలపై కొరడా

కాలేజీల అంశంపై సీఎం సీరియస్

నాణ్యతపై రాజీ పడొద్దని ఆదేశం

విద్యా సంస్కరణల కమిటీతో సమీక్ష

రూ.5 కోట్ల ఖర్చుతో 1200 మంది టీచర్లకు శిక్షణ

జగన్‌కు వెల్లడించిన సుధా మూర్తి

పంచాయతీకో పాఠశాల!

12

డిజిటల్ ఎడ్యుకేషన్‌కు కార్పొరేషన్

అక్షర యజ్ఞంతో సామర్థ్య పెంపు

'విద్యా సంస్కరణల కమిటీ' నివేదిక

నువ్వే నా ప్రాణం అన్నోడే

ప్రాణం తీస్తా అంటున్నాడు!

3

ట్రైనీ ఐపీఎస్ వంకర బుద్ధి

దళిత అమ్మాయితో పదేళ్ల ప్రేమాయణం

గత సంవత్సరం కులాంతర వివాహం

ఆమె సహకారంతోనే సివిల్స్‌కు ఎంపిక

ఐపీఎస్ అయ్యాక పూర్తిగా మారిన ధోరణి

విడాకులివ్వకుంటే చంపేస్తానని బెదిరింపు

నెలక్రితం పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు

పట్టించుకోకపోవడంతో ట్విటర్‌లో ఆవేదన

సీఎం, ఎంపీ పేరిట బెదిరిస్తున్నట్లు ఆరోపణ

ఆరుగురు కూలీల కాల్చివేత

14

కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం

అందరూ స్థానికేతరులే

పరంజ్యోతి

జీవ, బ్రహ్మల ఐక్యమే సచ్చిదానందం



బ్రహ్మానందాన్ని పొందే మార్గాన్ని శ్రీకృష్ణుడు భగవద్గీతలో అద్భుతంగా సూచించాడు. ధ్యాన యోగ సాధనల ద్వారా చిత్తాన్ని నిగ్రహించాలని.. అలా నిగ్రహింపబడిన చిత్తం ఇంద్రియాతీతమై బుద్ధిగా పరిణతిచెంది ఆత్మ పరమాత్మునిలో లీనమవుతుందని తెలిపాడు.

యత్రో పరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా
యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి

యోగాభ్యాసంతో మనసు ఎప్పుడు నిగ్రహింపబడి పరమశాంతిని పొందుతుందో, ఎప్పుడు శుద్ధమైన మనసుతో పరమాత్మను తమ యందే దర్శిస్తారో అప్పుడే యోగ సిద్ధి కలుగుతుందని దీని అర్థం. మనసు అంతులేని ఊహలతో పరుగెడుతూ ఆలోచిస్తూనే ఉంటుంది. తనను తాను 'గజిబిజి' చేసుకుంటుంది. 'నన' పెడుతూ మనల్ని వేధిస్తూ ఉంటుంది. అలాంటి మనసుని.. దూరం నుంచి చూడడం అలవరచుకోవాలి. కొండపై నుండి కిందున్న మనుషులని చూస్తున్నట్టుగా చూడాలి. శరీర పోషణార్థం దేహానికి ఎలా ఆరోగ్యకర భోజనం అందిస్తామో అదేవిధంగా మనసుకి ఆరోగ్యకర దైవ సంబంధ ఆలోచనలని అందివ్వాలి. మనసును దుష్టతలంపుల నుంచి తప్పించి మంచి తలంపులతో నింపాలి. మాట వినని మనసును మచ్చికతో లొంగదీసుకోవాలి. జీవితం పట్ల స్పష్టత ఉంటేనే ఇది సాధ్యం. ఇందుకు యోగాభ్యాసం ఉపకరిస్తుంది. విజ్ఞులైన యోగాభ్యాసనాపరులు సాధనతో మనసుని వాసనారహితంగా చేసుకోగలరు. అజ్ఞానులు 'విషయవాసనల' వలయంలో చిక్కుకుంటే విజ్ఞులు యోగంతో మనసుని వశపరచుకొని, మనసుని బుద్ధిని ఏకంగా మార్చి ఏకాగ్రతని పొందుతారు. మనసు బుద్ధిలో లీనమవడం ద్వారా అది ఆత్మని సందర్శిస్తుంది. ఆ ఆత్మ మనలోనే హృదయస్థమై ఉందని తలచాలి. అలా ఆత్మని పరమాత్మలో విలీనం చేయాలి. అదియే ఉపరతి. అదే శాశ్వతానందం. ఆ సమయాన పరమాత్మని పరిపూర్ణుడనీ, జ్ఞానరూపుడనీ, సనాతనుడనీ, నిర్వికారియనీ, చైతన్యుడనీ, ఆనందరూపుడనీ, జీవనమరణ రహితుడనీ, 'ధృవుడు' అని తాదాత్మ్యత పొందాలి. ఆ అనుభవం నుండి వైదొలగక, తుమ్మెద పువ్వులోని మకరందాన్ని గ్రోలుతూ పూవు యందే స్థిరపడినట్టుగా తాదాత్మ్యత పొందాలి. అదియే అతీంద్రియ సుఖం, సచ్చిదానందం, సత్యరూపం. ఈ అద్వైతస్థితిలో.. మిగిలినవన్నీ హేయములని అర్థమవుతుంది. మానవుని అంతిమ ధ్యేయం పరాత్పరునిలో విలీనమవడమే. యోగం అంటే కలుపుకోవడం. పరమాత్మలో ఆత్మ కలిసిపోవడం. అది జీవ, బ్రహ్మల ఐక్యం. సత్యస్వరూపం.

- వేదాంతం జగన్నాథాచార్య, 9885950072

లోకం తీరు

వానా కాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
రాజమండ్రి	17.0	32.0
కడప	23.0	36.0
గుంటూరు	24.8	31.3
విశాఖపట్నం	25.2	32.0
నెల్లూరు	25.5	30.2

కోస్తాకు వర్షసూచన

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కొమరిన్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కేంద్రీకృతమై ఉంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దాని ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో తేలికపాటి వర్షాలు, ఒకటి, రెండుచోట్ల ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం రాగల 24 గంటల్లో బలపడి అరేబియా సముద్రం పరిసరాల్లో అల్పపీడనం తదనంతరం వాయుగుండంగా మారే అవకాశం వుందని పేర్కొంది. అయితే దాని ప్రభావం రాష్ట్రంపై వుండకపోవచ్చునని వెల్లడించింది.



అనాథలు, దివ్యాంగుల కోసం.. సీఎస్ఆర్ నిధులు కేటాయించండి

అనాథలు, దివ్యాంగుల సంక్షేమానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను వెచ్చించాలి. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి కంపెనీలు సీఎస్ఆర్‌లో భాగంగా ఏటా రూ. 10 వేల కోట్లు వెచ్చిస్తున్నాయి. ఆయా వర్గాల అభ్యున్నతికి కార్పొరేట్ సంస్థలు 2030ని డెడ్‌లైన్‌గా పెట్టుకోవాలి.

- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

షికాగో కంటే అఫ్గాన్ నయం

ప్రపంచంలో అందరూ షికాగో గురించి మాట్లాడుతుంటారు. కానీ, నేర సంబంధ కార్యకలాపాలు, అక్రమ వలసదారుల విషయంలో ఫెడరల్ అథారిటీతో కలిసి పనిచేయడంపై విముఖత కారణంగా ఈ నగరం దేశానికి ఇబ్బందికరంగా మారింది. నా దృష్టిలో చికాగో కంటే అఫ్గానిస్థాన్ సురక్షిత ప్రదేశం.

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

కశ్మీర్‌పై భారత్‌కు మద్దతిచ్చే దేశాలపైనా క్షిపణి దాడులు

కశ్మీర్ అంశంపై భారత్‌కు మద్దతిచ్చే దేశాలన్నీ మాకు శత్రువులే. యుద్ధమొస్తే ఆ దేశాలపైనా క్షిపణి దాడులు చేస్తాం. కశ్మీర్ వివాదంపై ప్రపంచ దేశాలు మౌనంగా ఉన్నాయి. భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు చూస్తుంటే రెండు దేశాల మధ్య యుద్ధం జరిగే అవకాశం లేకపోలేదు.

- అలీ అమీన్ గండాపూర్, పాకిస్థాన్ మంత్రి

జంతుమలంతో విద్యుత్ ఉత్పత్తి..

హెల్సింకీ, అక్టోబరు 29 : కాదేదీ విద్యుత్ ఉత్పత్తికి అనర్హం అంటున్నాయి ఫిన్‌ల్యాండ్ కంపెనీలు. అనడమే కాదు.. అది సాధ్యమేనని నిరూపిస్తున్నాయి కూడా!! ఇటీవల ఆ దేశ రాజధాని హెల్సింకిలో నాలుగురోజుల పాటు 'ఎఫ్ఈఐ గుర్రాల రేసు ప్రపంచకప్' పోటీలు జరిగాయి. 'ఫార్టమ్' అనే విద్యుత్ ఉత్పత్తి కంపెనీ ఈ పోటీల్లో పాల్గొన్న గుర్రాల మలాన్ని సేకరించి 150 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది. పోటీలు జరుగుతున్న ప్రాంగణం విద్యుత్ అవసరాలన్నీ ఆ కరెంటుతోనే తీర్చింది. ఇంకాస్త విద్యుత్ మిగిలితే నగరంలోని ఇళ్లకూ సరఫరా చేసింది. 'కుక్కల మలాన్ని వృథా చేయకండి.. మా విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌కు పంపండి' అంటూ 'వ్యాంటా ఎనర్జియా' అనే మరో కంపెనీ ఆన్‌లైన్ ప్రచారం చేస్తోంది.

భరోసా.. తమాషా

తహసీల్దార్ సంతకం కోసం కర్నూలు జిల్లా కల్లూరు మండలం సల్కాపురానికి చెందిన మిన్నెళ్ల అనే రైతు నెల రోజులుగా పడిగాపులు పడుతున్నారు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికీ లక్షన్నరకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

'భరోసా' కోసం రైతులు పెట్టుకొంటున్న దరఖాస్తులు భారీగా తిరస్కరణకు గురవుతున్నాయి. ఈ పథకానికి అర్హులైనా.. ధ్రువీకరణ పత్రం చేతికి రాక అవస్థలు పడుతున్నారు. తొలిజాబితాలో లేనివారు రెండో జాబితాలోనైనా తమ పేరు ఉండేలా చూసుకొనేందుకు పనులు మానుకొని మరీ నెలకు పైగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ వద్దకు వస్తున్న రైతులతో, ఆ పత్రం లేదు.. ఇది నమోదు కాలేదు అంటూ రెవెన్యూశాఖ అధికారులు ఇష్టానుసారం ఆడుకొంటున్నారు. రైతుల అసహాయతను, అవగాహన లేమిని సొమ్ము చేసుకుంటున్నారు. చిన్న చిన్న తప్పిదాల వల్ల మొదటి జాబితాలో తమ పేర్లు లేక రెండో జాబితాలోనైనా తమ పేర్లు ఉండే విధంగా చూసుకునేందుకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, రిజిస్ట్రార్ కార్యాలయం, బ్యాంక్‌ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

కృష్ణాజిల్లాలో రెవెన్యూ యంత్రాంగం పైస్థాయిలో పథకం అమలుకు సంబంధించి చర్యలు చేపట్టింది. అయితే, కింది స్థాయి సిబ్బంది చేతులు చాచటం వల్ల రైతు భరోసా దరఖాస్తులు ఒక పట్టాన తేలని పరిస్థితి ఏర్పడింది. వేర్వేరు కారణాలతో దాదాపుగా 60 వేలకు పైగా రైతులకు పథకం అమలు విషయంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 53,589 మంది రైతులకు సంబంధించిన ఆధార్ సీడింగ్ తప్పుల తడకలుగా ఉన్నాయని తేలింది. వీరిలో 21,683 మంది రైతులు ప్రజా సాధికారసర్వేలో నమోదు కాలేదు.

పుట్టింటి పేరే అడ్డమట!

ఒక మహిళా రైతు గతంలో అన్ని రైతు పథకాలలోనూ అర్హత పొందింది. ఇప్పుడు ఆ మహిళా రైతుకు అర్హత లేదనడంతో, విషయం ఏమిటని ప్రశ్నించింది. ఆమెకు పుట్టింటి నుంచి పసుపు కుంకుమగా లభించిన పొలానికి ఆమె పుట్టింటి పేరు ఉండడమే కారణమని తెలుసుకొని విస్తుపోయింది. ఆమె ఆధార్ కార్డులో భర్త ఇంటి పేరు ఉండడం వలన ఆన్‌లైన్‌లో సరిపోలడం లేదని, దస్తావేజులలో ఆమె పుట్టింటి ఇంటి పేరును తొలగించి, భర్త ఇంటిపేరుగా మార్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ సవరణ కోసం ఆమె పడుతున్న తిప్పలు అన్నీ ఇన్నీ కావు.

నమోదులో నత్తనడక..

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పెద్దబ్రాహ్మణవీధికి చెందిన రాజ మణిపాత్రోకు ఎకరన్నర పంట భూమి ఉంది. ప్రభుత్వం రైతు భరోసా ప్రకటించడంతో ఆమె ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి నెల రోజులుగా ప్రయత్నిస్తున్నారు. భూ వివరాలు కంప్యూటర్‌లో క్రోడీకరించకపోవడంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గతంలో పీఎం కిసాన్ సమ్మాన్ కింద ఈ జిల్లాలో మొత్తం 4.45 లక్షల మంది రైతులు ఉన్నట్లు తేల్చారు. వైఎస్ఆర్ భరోసా పథకం విషయంలో మాత్రం సాంకేతిక కారణాలు చూపుతూ అర్హుల జాబితాలో కోత విధిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు వారిలో 3.50 లక్షల మందే అర్హత సాధించారు.

అంతా బాగున్నా.. అందని సొమ్ము

ఆన్‌లైన్‌లో భూమి వివరాలు సరిగ్గా నమోదయ్యాయి. వాటికి ఆధార్ సీడింగ్ అయింది. బ్యాంకు అకౌంట్ కూడా పక్కాగా నమోదయింది. అయినా, ఆ ఖాతాకు రైతు భరోసా తొలి విడత సొమ్ములు మాత్రం జమ కాలేదు. విశాఖ జిల్లా రైతులను ఈ విచిత్ర పరిస్థితి అయోమయానికి గురిచేస్తోంది. బ్యాంకులో రైతు ఖాతాకు ఆధార్ సీడింగ్‌తో పాటు, విధిగా నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ సీడింగ్(ఎన్‌పీసీ) కూడా చేసి ఉండాలని అధికారులు చెబుతున్నారు. చాలా బ్యాంకులలో రైతుల ఖాతాలకు కేవలం ఆధార్ సీడింగ్ చేసి ఎన్‌పీసీ లింకు చేయకుండా వదిలేశారు. అటువంటి రైతుల ఖాతాలకు డబ్బులు జమ అయినప్పటికీ వారి ఖాతాలకు ఎన్‌పీసీ లింకు కాకపోవడంతో వెనక్కివెళ్లిపోతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఒక్క చోడవరం మండలంలోనే 1129 మంది డబ్బులు వెనక్కి వెళ్లిపోయాయి.

నమోదైనా డౌటేనా

రెండో విడత కోసం నమోదు చేయించుకున్న వారికి ఈ ఏడాది కష్టమేనన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భూముల వివరాలు కొత్తగా ఆన్‌లైన్ చేయించుకున్న వారి పేర్లు ఇంకా వ్యవసాయ శాఖ వెబ్‌సైట్‌లో చూపించడం లేదు. అక్టోబరు నెలకు ముందుగా ఆన్‌లైన్ చేయించుకున్న వారి పేర్లు మాత్రమే ఆన్‌లైన్‌లో చూపిస్తుండడంతో వీరికి ఈ పథకం ఎప్పటి నుంచి వర్తిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. కాగా, భరోసా పథకం లబ్ధికోసం ప్రకాశం జిల్లాలో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ జిల్లాలో 6.29 మంది రైతు ఖాతాలకు గాను ఇప్పటి వరకు 2.96 లక్షల కుటుంబాలకే నగదును ప్రభుత్వం జమ చేసింది. గుంటూరు జిల్లాలోని 4.93 లక్షలమంది రైతుల్లో తొలి విడతలో 3.74 మందే నమోదయ్యారు. విజయనగరం జిల్లాలో 1.06 లక్షల మంది అర్హత సాధించినా, సాంకేతిక కారణాలతో 11 వేల మందికే డబ్బు జమ అయింది.

వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు గుంటూరు జిల్లాలో సుమారు లక్షా 10వేల మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చారు. వీరిలో సుమారు 50 - 60 వేల మందికి బ్యాంకులు, సహకార సంఘాలు పంట రుణాలు ఇచ్చాయి. రైతు భరోసాలో మాత్రం సుమారు 6 వేల మందికి రూ.6 కోట్లు మాత్రమే సాయం అందింది.

కౌలుకు దక్కని సాయం..

'అనువంశిక' అడ్డంకులు

రైతు భరోసాకు అర్హత సాధించాలంటే అతను పట్టాదారుడిగానూ, అనుభవదారుడిగానూ ఉండాలి. ఈ విషయంలో అనువంశిక కేసులకు సంబంధించి సమస్యలు వస్తున్నాయి. ఉదాహరణకు ఒక కుటుంబంలో తండ్రికి నాలుగు ఎకరాలు భూమి ఉంది. ఆయనకు నలుగురు కొడుకులు ఉన్నారు. అకస్మాత్తుగా పట్టాదారునిగా ఉన్న వారి తండ్రి మరణించటంతో పిల్లలకు రైతు భరోసా అందుకునే విషయంలో సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి.

అలాగే ఎక్స్ అనే వ్యక్తి వై అనే వ్యక్తికి తన పొలాన్ని విక్రయించాడు. వై పేరు రికార్డులలోకి ఎక్కకపోవటం వల్ల భరోసా అందుకోలేకపోతున్నాడు. సాదా బైనామాలకు సంబంధించి ఇంకా క్రమబద్ధీకరణ కాకపోవటం సమస్యగా మారింది. కృష్ణాజిల్లాలో ఇలాంటి కేసులు 10 వేలవరకు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉంటూ, ఆంధ్రాలో భూములు ఉన్న వారికి రైతు భరోసా రావడం లేదు.

విశాఖ జిల్లా చోడవరం వ్యవసాయ కార్యాలయానికి వచ్చిన రైతులు

పైసా వసూల్

రెవెన్యూలోని వీఆర్వో, కార్యదర్శులకు 'రైతు భరోసా' బాగా కలిసి వచ్చింది. వారికి ఈ పథకం కాసులు కురిపిస్తోంది. ఆధార్ సీడింగ్, పల్స్ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు కాకపోతే రైతుభరోసా నిధులు జమ కావడంలేదు. ఇదే అదునుగా కడప జిల్లాలో అధికారులు చేతివాటం చూపుతున్నారు. ఆధార్ సీడింగ్ చేసే ప్రక్రియలో భారీగా లంచాలు తింటున్నారు. చనిపోయిన వారి పేరున ఉన్న భూములను కుటుంబీకుల పేరిట మార్చడానికి ఎకరాకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. కొన్ని ఖాతాల విషయంలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను గుంటూరులో అధికారులు సొమ్ము చేసుకొంటున్నారు. ఇక్కడి వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలోని ఎంపీఈవో, ఏఈవోలు రైతులకు.... ఆ లోపాల గురించి చెబుతున్నారు. వాటిని సరి చేసుకుంటే డబ్బు జమ అవుతాయంటూ ఒక్కొక్కరి నుంచి రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల గ్రామ వలంటీర్, వీఆర్‌వో చెరో రూ.100 చొప్పున తీసుకొంటున్నారు. వివరాలను సరిచేసే డీటీపీ ఆపరేటర్ రూ.200 చొప్పున డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం.

ఇదేం మాయో..

తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన చేబోలు నాగేశ్వరరావుకు ఒక దగ్గర ఎకరం 34సెంట్లు, మరో దగ్గర 31 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిపై 2018లో నాగేశ్వరరావు పంట రుణం రూ.70వేలు తీసుకుని తిరిగి బ్యాంకుకు చెల్లించారు. ఈఏడాది తిరిగి పంట రుణం కోసం 1-బీకి దరఖాస్తు చేయగా, కేవలం ఒక సెంటు భూమి మాత్రం భూమి రికార్డుల్లో ఉన్నట్టు తెలిసింది. 2018 డిసెంబరు 3న ఆన్‌లైన్‌లో వచ్చిన 1-బీ రికార్డులో ఎకరం 65 సెంట్లు భూమి ఉండగా 2019 అక్టోబరు 2న భూరికార్డుల్లో కేవలం సెంటుభూమి మాత్రం నాగేశ్వరరావు పేరున ఉండటంతో రైతు విస్మయానికి గురయ్యాడు. ఈరికార్డుల సవరణ కోసం రైతు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే, దీనిపై పరిశీలించి, నాగేశ్వరరావుకు న్యాయం చేస్తామని ప్రత్తిపాడు తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

భూమున్నా భరోసా లేదు..

"నాకు రెండు ఎకరాల పొలం ఉంది. రైతు భరోసా జాబితాలో నా పేరు లేదని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతు బీమా, రైతు రుణమాఫీ నా ఖాతాలో జమ అయ్యింది. ఇప్పుడు రైతు భరోసా పథకం నాకు ఎందుకు వర్తించడం లేదో తెలియడం లేదు. అధికారులను కలిస్తే మళ్లీ దరఖాస్తు చేయమని చెబుతున్నారు"

- బోళ్ల సత్యప్రసాద్, గొల్లవాని చెరువు, పశ్చిమ గోదావరి జిల్లా

పేరున్నా సొమ్ము జమ కాలేదు

"జాబితాలో నా పేరు ఉన్నా బ్యాంకు ఖాతాలో నగదు జమ కాలేదు. నెల రోజుల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా. వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకుల వద్దకు పదులసార్లు వెళ్లి బ్యాంకు ఖాతా, పట్టాదారుపుస్తకం, జిరాక్స్ కాపీలు ఇచ్చినా సొమ్ము మాత్రం జమకావడం లేదు"

- ఆదెప్ప, పాలవాయి, కళ్యాణదుర్గం మండలం, అనంతపురం జిల్లా

జట్టు జట్టుగా.. గెడ్డ దాటుదాం!

ఉప్పూ.. పప్పూ.. కూరలు.. ఏం కొనాలన్నా కురుపాం వెళ్లాల్సిందే. కురుపాం వెళ్లాలంటే గుమ్మిడిగెడ్డ దాటాలి. భారీ వర్షాల కారణంగా గుమ్మిడిగెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. విజయనగరం జిల్లాలోని ఈ గెడ్డపై వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.4 కోట్లు మంజూరు చేసింది. ఎన్నికలు కోడ్‌తో పనులు మొదలవలేదు. - కొమరాడ

బస్సులో పాము

అది కడప ఆర్టీసీ డిపో బస్సు. మంగళవారం ప్రొద్దుటూరు నుంచి 77 మంది ప్రయాణికులతో కడప వెళుతోంది. కడప శివారు వినాయకనగర్ వద్ద బస్సుకు అడ్డంగా ఓ పాము వచ్చింది. డ్రైవరు సడన్ బ్రేక్ వేశాడు. దీంతో పాము బస్సు ఇంజన్‌లోకి దూరేసింది. డ్రైవరు బస్సును ఆపేశాడు. ప్రయాణికులు గబాగబా బస్సు దిగేశారు. ఓ అర్ధగంట తర్వాత పాములు పట్టే వారు వచ్చి ఇంజన్ కింద ఉన్న పామును చాకచక్యంగా పట్టుకున్నారు. ఆతర్వాత బస్సు కదిలింది. - కడప మారుతీనగర్

ఏబీఎన్‌పై వైసీపీ దాడి

రిపోర్టర్, కెమెరామన్‌పై ముష్టిఘాతాలు.. తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

అమరావతి/తాడేపల్లిటౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఏబీఎన్-ఆంధ్రజ్యోతి విలేకరులు, సిబ్బందిపై వైసీపీ కార్యకర్తలు మంగళవారం దాడికి తెగబడ్డారు. ప్రకాశం జిల్లా పర్చూరు ఇన్‌చార్జిగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును తప్పించి రావి రామనాథంబాబును నియమించే యోచనలో అధిష్ఠానం ఉందంటూ ప్రచారం సాగుతోంది. దీంతో దగ్గుబాటి మద్దతుదారులు తాడేపల్లిలోని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నివాసానికి వచ్చి దగ్గుబాటినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ వార్త కవరేజీకి వెళ్లిన ఏబీఎన్ ప్రతినిధి డి.వెంకటనారాయణ, కెమెరామన్ వెంకటేశ్వర్లు, టెక్నీషియన్ వెంకటరావులను.. మిమ్మల్ని ఎవరు రమ్మన్నారంటూ వైసీపీ కార్యకర్తలు, నాయకులు.. ఏబీఎన్ లోగోను లాక్కొని విసిరేశారు. నారాయణను తోసేశారు. పిడిగుద్దులు గుద్దారు. నారాయణ మెడలోని 20 గ్రాముల బంగారు గొలుసును ఎవరో కాజేశారు.

ఒక్కసారిగా వైసీపీ కార్యకర్తలు, నాయకులు మూకుమ్మడి దాడికి తెగబడడంతో.. మిగిలిన మీడియా ప్రతినిధులు నిశ్చేష్టులయ్యారు. భయాందోళనలకు లోనయ్యారు. ఎలాగోలా ఏబీఎన్ సిబ్బంది అక్కడి నుంచి తప్పించుకుని.. తాడేపల్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లి.. దాడిపై ఫిర్యాదు చేశారు. దోషులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అప్పుల్లో ఉన్నా.. దుబారానే!

- నగదు పంపిణీ తప్ప ఒక్క ప్రాజెక్టు పనీ లేదు
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్): "రాష్ట్ర ప్రభుత్వం రూ.2.57 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా మంత్రి బుగ్గన రాజేంద్ర సంక్షేమ పథకాలతో వేల కోట్లు పంపిణీ చేసి దుబారా చేస్తున్నారు. కేంద్రం ఇచ్చిన వెసులుబాటును వాడుకున్నా ఇంకా గట్టెక్కే పరిస్థితి రాష్ట్రానికి కనిపించడం లేదు. ఐదు నెలలుగా సంక్షేమ పథకాల పేరుతో నగదు పంపిణీ తప్ప ఒక్క ప్రాజెక్టు పని కూడా జరగలేదు" అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైకోర్టు ఏర్పాటు చేయదలచుకున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. వల్లభనేని వంశీతో పాటు ప్రజాదరణ కలిగిన నాయకులను తమ పార్టీ ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. గాంధీ సంకల్ప యాత్ర ఈ నెల 30, 31 తేదీల్లో ముగింపు దశకు చేరుకుంటుందన్నారు. జిల్లాల్లో ముగింపు సభలు జరుగుతాయన్నారు. సభలకు పార్టీ జాతీయ కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల, తదితరులు పాల్గొంటారని ఆయన చెప్పారు. కాగా, మహాత్మా గాంధీ వారసులు నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కాదని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. గాంధీజీ ఆశయాలను ఈ నాయకులు ఎప్పుడూ పాటించిన దాఖలాలు లేవన్నారు. గాంధీ సిద్ధాంతాలను బీజేపీ అమలు చేస్తోందని స్పష్టం చేశారు.

కోటి గాజుల దుర్గమ్మ

విజయవాడ, ఆంధ్రజ్యోతి: బెజవాడ దుర్గమ్మకు మంగళవారం గాజుల అలంకారాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి గాజులంటే ఇష్టం. శతాబ్దాల క్రితమే అమ్మవారికి గాజుల అలంకారం చేసినట్టు పురాణ గాథలు చెబుతున్న నేపథ్యంలో భక్తులు విరాళంగా సమర్పించే గాజులను అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం లక్షల సంఖ్యలో భక్తులు సమర్పించిన గాజులను దండలుగా తయారు చేసి అమ్మవారి మూలవిరాట్‌కు అలంకరించారు. దేవదాయశాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, ఆ శాఖ కమిషనర్ పద్మ మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చారు.

అతి తెలివి తేటలు ప్రదర్శించారు

- అస్పష్టం.. పేలవం.. అసమగ్రం... నర్మగర్భంగా నివేదిక ఇచ్చారు
- టీ ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం కౌంటర్.. హైకోర్టు తీవ్ర అసంతృప్తి

హైదరాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): "పరిపాలనాపరమైన అంశాల్లో మేం జోక్యం చేసుకోలేం. కానీ, ఉప ఎన్నికలు ఉన్న ఒక ప్రాంతంలోనో.. మరో చోటో సంక్షేమ కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయల కేటాయింపులకు నిధులు మంజూరు చేసిన ఆర్థిక శాఖ.. ఆర్టీసీ కార్మికుల సమ్మె పరిష్కారానికి రూ.47 కోట్లు ఇవ్వలేమని చెప్పడం పట్ల మాకు ఆశ్చర్యం కలుగుతోంది. ఆర్టీసీ సమ్మెతో రాష్ట్ర ప్రజలందరూ అవస్థలకు గురవుతున్నారు. సమ్మెను కార్మికుల కోణంలో నుంచి కాకుండా రాష్ట్ర ప్రజల కోణంలో నుంచి చూడండి" అని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానానికి ప్రభుత్వం సమర్పించిన కౌంటర్ పేలవంగా, అస్పష్టంగా ఉందని తప్పుబట్టింది. అధికారులు చాలా తెలివిగా, నర్మగర్భంగా కౌంటర్ వేశారని అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో కోర్టు కోరిన అంశాలపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోవడాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. "ఐఏఎస్ అధికారుల నుంచి కచ్చితమైన గణాంకాలతో కూడిన వాస్తవిక అంశాలతో కౌంటర్ వస్తుందని మేం ఆశించాం. కానీ, అస్పష్టంగా, ఎటూ తేల్చకుండా సందిగ్ధమైన వివరణ ఇచ్చారు. ఆర్టీసీకి జీహెచ్ఎంసీ నుంచి రావాల్సిన బకాయిలు రూ.1492.70 కోట్లు, బస్‌పాస్‌ల రాయితీ రూ.784.40 కోట్లు, ఉమ్మడి రాష్ట్రంలో రావాల్సిన రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1099 కోట్లు.. మొత్తంగా రూ.3,966 కోట్లు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని కార్మిక సంఘాల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆయన చెప్పిన గణాంకాలను సరిపోల్చుకుని చెప్పాలని ఆదేశించాం. ఆర్టీసీ కార్మికులకు సంబంధించి నాలుగు ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి రూ.47 కోట్లపైనా ప్రశ్నించాం. కానీ, మేం అడిగిన ఈ రెండు అంశాల్లో వేటిపైనా సూటిగా స్పందించలేదు. కౌంటర్ వేయడంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి తెలివితేటలు ప్రదర్శించారు" అని ఆక్షేపించింది. సమ్మె విరమించాలని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ, గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్‌ను ఆదేశించాలని కోరుతూ ఉస్మానియా వర్సిటీ విద్యార్థి ఆర్.సుబేందర్ సింగ్ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ మంగళవారం మరోసారి విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా, "ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు ఎన్ని!? అప్పులు ఎన్ని? జీహెచ్ ఎంసీ నుంచి రావాల్సిన బకాయిల్లో రూ.335 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. వాస్తవంగా ఏ మేరకు రావాలి!? సమ్మె కాలంలో అక్టోబరు 5 నుంచి 30 వరకు ఆర్టీసీకి సమకూరిన ఆదాయం ఎంత? తదితర వివరాలను ఈనెల 31వ తేదీలోగా కోర్టు ముందు ఉంచండి" అని ఆదేశించింది. విచారణను నవంబరు ఒకటో తేదీకి వాయిదా వేసింది. తదుపరి విచారణకు ఆర్టీసీ ఇన్‌చార్జి ఎండీ, ఆర్థిక లావాదేవీలు నిర్వహించే మరో అధికారి కోర్టు ముందు హాజరు కావాలని నిర్దేశించింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, జస్టిస్ ఎ.అభినంద్ కుమార్ షావిలితో కూడిన ధర్మాసనం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.



ఐదేళ్లుగా ఏం చేస్తున్నారు!?

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఆర్టీసీ ఆస్తులు, అప్పుల విభజనకు సంబంధించి ఐదేళ్లుగా ఏం చేస్తున్నారని ప్రభుత్వాన్ని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ముఖ్యమైన సమస్య పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదని నిలదీసింది. ఉమ్మడి రాష్ట్రంలో చెల్లించాల్సిన బకాయిలు రూ.1,099 కోట్లను రాష్ట్ర పునర్విభజన చట్టం కింద ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య విభజన జరగాల్సి ఉందని అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ కోర్టుకు తెలిపారు. ఈ అంశం కేంద్రం పరిధిలో ఉందని చెప్పారు. దాంతో, "ఐదేళ్లుగా ఏం చేస్తున్నారు!? ఆస్తులు, అప్పులను 42:58 నిష్పత్తిలో పంచుకోవాలని పునర్విభజన చట్టంలోనే స్పష్టంగా ఉంది. చట్ట ప్రకారం విభజన చేసుకోవడానికి ఎవరు అడ్డుపడ్డారు? బకాయిలు రూ.1099 కోట్లు ఉంటే.. వాటిలో 42 శాతం తెలంగాణ ప్రభుత్వమే చెల్లించాలని చట్టంలోనే ఉంది కదా" అని నిలదీసింది. ఈ అంశం కేంద్రం పరిధిలో ఉంటే ఐదేళ్లుగా ఎందుకు ఒప్పించలేకపోయారని తప్పుబట్టింది. కాగా, చచచెల్లించాల్సిన దానికంటే ఎక్కువ మొత్తాన్నే ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ కోర్టుకు తెలిపారు. ఆర్టీసీకి రూ.4,253.36 కోట్లు ఇచ్చామని, ఇది చెల్లించాల్సిన దానికంటే ఎక్కువ అని అఫిడవిట్‌లో కూడా పేర్కొన్నారు. అయితే, అందులోని వివరాలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది.

'ఆంధ్రజ్యోతి' విలేకరి హత్య కేసులో.. ఆరుగురి అరెస్టు

తుని, అక్టోబరు 29: తూర్పుగోదావరి జిల్లా తొండంగి అర్బన్ 'ఆంధ్రజ్యోతి' విలేకరి కాతా సత్యనారాయణ హత్యకేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. విశాఖ జిల్లాకు చెందిన నలుగురు, తూర్పుగోదావరి జిల్లా వాసులు ముగ్గురు ఈ హత్య చేసినట్లు తేల్చారు. వీరిలో ఆరుగురిని అరెస్టు చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ నయీం అస్మి మంగళవారం తుని రూరల్ పోలీసు స్టేషన్‌లో విలేకరులకు వెల్లడించారు. 'మృతుడి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తంచేసిన గాబు రాజు తదితరులను విచారించాం.. వారు హత్యకు పాల్పడలేదని వెల్లడైంది. సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో సెల్ టవర్ కాల్స్ ఆధారంగా కొంతమందిపై నిఘా ఉంచగా వారిలో విశాఖ జిల్లా నక్కపల్లి మండలం వెంకట్ నగర్‌కు చెందిన సకురు దుర్గ, నక్కపల్లికి చెందిన అల్లాడ బాబ్జి, గంగిశెట్టి జోగి సురేశ్, చిన్న దొడ్డిగల్లుకు చెందిన బొక్కిన రమేశ్‌లు అనుమానితులుగా తేలింది. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా వీరితోపాటు తుని మండలం ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన వంగలపూడి గౌరి వెంకట రమణ అలియాస్ గౌరి, అదే గ్రామానికి చెందిన మడగల దొరబాబు, పెనుముచ్చు శివరామకృష్ణ తాతాజీ అనే తేజ నిందితులుగా తేలింది' అని వివరించారు.

ఐపీఎస్ కాగానే మారిపోయాడు!

- నువ్వే నా ప్రాణం అన్నాడు
- ఇప్పుడు ప్రాణాలు తీస్తానంటున్నాడు..
- దళిత మహిళననే వద్దంటున్నాడు
- ప్లేట్ ఫిరాయిస్తున్న ట్రైనీ ఐపీఎస్
- సీఎం, వైసీపీ ఎంపీల పేరిట బెదిరింపు
- ట్విటర్ వేదికగా బాధితురాలి ఆరోపణ

ట్రైనీ ఐపీఎస్ మహేశ్‌రెడ్డితో భావన (ఫైల్)

హైదరాబాద్/రాయచోటి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కాలేజీలో మొదలైన పరిచయం.. ప్రేమగా మారింది. నువ్వంటే నాకిష్టం.. జీవితాంతం నీతోనే ఉంటానన్నాడు. పెళ్లి కూడా చేసుకున్నాడు. ఇప్పుడు సివిల్స్ గట్టెక్కి ఐపీఎస్‌గా సెలక్టవడంతో.. ఇంట్లో వాళ్లు ఒప్పుకోవడం లేదంటూ అడ్డం తిరిగాడు. భారీగా కట్నం తెస్తేనే ఏలుకుంటా.. లేదంటే విడాకులే.. చంపేస్తా అంటూ బెదిరిస్తున్నాడని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. నెల రోజులు గడుస్తున్నా పోలీసుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ట్విటర్ వేదికగా తన ఆవేదన వెళ్లగక్కింది. సీపీ ఆదేశాలతో పోలీసులు ట్రైనీ ఐపీఎస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం పందిళ్లపల్లె గ్రామం సోములవాండ్లపల్లెకు చెందిన ప్రొబేషనరీ ఐపీఎస్ అధికారి కోకంటి వెంకటమహేశ్వర్‌రెడ్డికి, మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ అయ్యప్ప కాలనీకి చెందిన బిరుదుల భావనకు 2009లో ఉస్మానియా యూనివర్సిటీలో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారింది. విషయం భావన వాళ్ల ఇంట్లో తెలియడంతో 2018 ఫిబ్రవరిలో మహేశ్ ఆమెను పెళ్లి చేసుకున్నాడు. కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పెళ్లిని రిజిస్ట్రేషన్ చేయించారు. అప్పటికే సివిల్స్ సన్నద్ధమవుతున్న మహేశ్ భావనతో కలిసి కాపురం పెట్టాడు. ఆ తర్వాత సివిల్స్ గట్టెక్కి ఐపీఎస్‌గా సెలక్టయ్యాడు. అప్పటి నుంచి మహేశ్ ప్రవర్తనలో మార్పు వచ్చింది. 'దళిత మహిళవైన నిన్ను పెళ్లి చేసుకోవడం నా తల్లిదండ్రులకు ఇష్టం లేదు' అంటూ ప్లేట్ ఫిరాయించాడు. పెద్ద పెద్ద సంబంధాలు చూస్తున్నారు. భారీగా కట్నకానుకులు తెస్తేనే భార్యగా స్వీకరిస్తానని, లేదంటే విడాకులిచ్చి మరో పెళ్లి చేసుకుంటానంటున్నాడు. ఒప్పుకోకపోతే ప్రాణాలు తీస్తానని బెదిరిస్తున్నాడని భావన గత నెలలో జవహర్ నగర్ పోలీసులుకు ఫిర్యాదు చేసింది.

పోలీసులు పట్టించుకోలేదని ఆరోపణ..

ఫిర్యాదు చేసి నెలరోజులు గడుస్తున్నా పట్టించుకోలేదని రాచకొండ పోలీసులు, భర్త మహేశ్‌పై భావన ట్విటర్ వేదికగా పలు ఆరోపణలు చేసింది. షీటీమ్స్ ఏర్పాటై 5 ఏళ్లు గడిచిన సందర్భంగా ఘనంగా వార్షికోత్సవం జరిపిన పోలీసులు ఒక మహిళకు అన్యాయం జరిగితే పట్టించుకోరా..! అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. పెళ్లికి ముందు, ప్రేమించినప్పుడు నేనొక దళిత మహిళను అనే విషయం గుర్తుకురాలేదా అని మహేశ్‌ను నిలదీసింది. మహేశ్ తనను, తన కుటుంబాన్ని చంపడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించింది. అందుకు ముఖ్యమంత్రి జగన్, కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల పేర్లను వాడుకుంటున్నాడని తెలిపింది. రాచకొండ సీపీ భగవత్ ఆదేశాల మేరకు ఈ నెల 27న జవహర్ నగర్ పోలీసులు ట్రైనీ ఐపీఎస్ మహేశ్ రెడ్డిపై 498(ఏ), 323, 506(ఐపీసీ), ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీబీకి చిక్కిన కేడీసీసీ బ్యాంక్ సీఈవో

- రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

మచిలీపట్నం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(కేడీసీసీ) సీఈవో ఎన్.రంగబాబు ఏసీబీకి చిక్కారు. 2020 సంవత్సరానికి బ్యాంకు క్యాలెండర్లు, డైరీలు ముద్రించేందుకు కోసూరి లక్ష్మీనాంచారయ్యతో రూ.7.50 లక్షలకు ఒప్పందం కుదిరింది. ఈ మొత్తాన్ని ఇవ్వాలంటే తనకు రూ.లక్ష లంచంగా ఇవ్వాలని సీఈవో రంగబాబు డిమాండ్ చేశారు. దీనికి అంగీకరించిన లక్ష్మీనాంచారయ్య ఏసీబీకి ఫిర్యాదు చేశారు. రూ.లక్షను కవర్లో ఉంచి లక్ష్మీనాంచారయ్య మంగళవారం రంగబాబుకు ఆయన చాంబర్‌లో అందజేశారు. వెంటనే ఏసీబీ అధికారులు వచ్చి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. రంగబాబుపై కేసు నమోదు చేసినట్టు ఏసీబీ అదనపు ఎస్పీ సోమంచి సాయికృష్ణ తెలిపారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P.LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.
"e-Procurement Short Tender Notice"
Tenders are invited from APEPDCL registered vendors for supply of Cables, Transformer Oil, ISBMs, Traction Meters, Fabrication materials, CTPT Sets, PTs through e-tendering.
For further details please visit www.apeprocurement.gov.in
Phone No.: 0891-2582302, Email: cgm_pmm@apeasternpower.com
Advt- 73 Chief General Manager (P&MM)
CC bills can be paid thru PayTm and also POS machines at our counters at ERO s for cashless transactions

గుంటూరు నగరపాలక సంస్థ
ఇ.టి.నెం: 34/2019-20 తేది: 25-10-2019
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిస్టరు కాంట్రాక్టు దారుల నుండి కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ 34/2019-20
మొత్తం పనుల సంఖ్య : 01
అంచనా మొత్తం : రూ. 1,41,00,000/-
టెండరు బిడ్‌లను డౌన్ లోడ్ చేయుటకు ఆఖరు తేదీ: 25-10-2019 సా॥ 4:00 గం॥లకు
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ : 11-11-2019 సా॥ 4:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేదీ : 11-11-2019 సా॥ 4:30 గం॥లకు
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, నగరపాలక సంస్థ, గుంటూరు.

రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్
Rail Vikas Nigam Limited
(భారత ప్రభుత్వ సంస్థ)
CIN: L74999DL2003GOI118633
(ఆనెక్స్ ఆఫీస్) డి.నెం. 9-1-127/4, నెం. 203, ఆమ్రీత్ ఇన్‌సిక్, 2వ అంతస్తు, మెడిక్విస్ట్ డయాగ్నోస్టిక్స్ పైన, సరోజినీ దేవి రోడ్డు, సికింద్రాబాద్ - 500 003.
ప్రొఫార్మా 10-01
భారతీయ రైల్వే
బహిరంగ ప్రకటన
సెక్షన్‌కి ఎదురుగా నిర్దేశించిన తేదీన 25,000 Volts 50 HZ AC ఓవర్ హెడ్ ట్రాన్సమిషన్ వైర్లు శక్తివంతము చేయబడునని భారతీయ రైల్వే యొక్క దిగువ పేర్కొనబడిన పూర్తి చేయబడిన సెక్షన్‌పై ఉన్న రైల్వే లైనులు మరియు ఆవరణలు వినియోగించు వారందరికీ ఇందుమూలముగా ప్రకటన చేయడమైనది. ఆ తేదీన మరియు సదరు తేదీ నుండి ఓవర్ హెడ్ ట్రాన్సమిషన్ ఎల్లవేళలలో "సజీవము"గా ఉండునని భావించవలెను మరియు సదరు ఓవర్ హెడ్ లైన్ పరిధులలో ఎట్టి అనధీకృత వస్తువు ప్రవేశించరాదు లేక పని చేయరాదు.

సెక్షన్	తేదీ	జోన్
1. గుడివాడ - మచిలీపట్నం	30.12.2019	దక్షిణ మధ్య రైల్వే

ప్రొఫార్మా 10-02
భారతీయ రైల్వే
25 KV AC ట్రాన్సమిషన్ ప్రవేశ పెట్టుట
"రోడ్డు వినియోగదారులకు హెచ్చరిక"
భారతీయ రైల్వేలో దిగువ సెక్షన్లను ఎదురుగా తెలుపబడిన ఆ తేదీ మరియు అక్కడి నుండి 25 KV AC ఎలక్ట్రిక్ ట్రాన్సమిషన్ ప్రారంభించుచున్న సందర్భంగా "సజీవ" ట్రాన్సమిషన్ వైర్లకు తగులకుండా లేదా అపాయకర పరిధికి చేరకుండు విధంగా అత్యధిక ఎత్తు లోడ్ నిలువరించు ఉద్దేశ్యంతో అన్ని టెలెక్ (రాకింగ్) వద్ద 4.78 మీటర్ల నుండి 4.78 మీటర్ల స్టీలర్ స్టైల్ గేజీలు ఏర్పాటు చేయబడియున్నవని ఇందుమూలంగా సామాన్య ప్రజానీకమునకు సమాచారము తెలుపబడమైనది. (కాంటాక్ట్ వైర్), ఇది టెలెక్ (రాకింగ్) వద్ద నైజ స్థాయి నుండి కనీసం 5.5 మీటర్ల ఎత్తులో ఉండాలి.

సెక్షన్	తేదీ	జోన్
1. విజయవాడ - మోటూరు	30.11.2019	దక్షిణ మధ్య రైల్వే
2. మోటూరు - తీడువరం టౌన్	30.11.2019	
3. తీడువరం టౌన్ - తీడువరం జంక్షన్	30.11.2019	
4. గుడివాడ - మచిలీపట్నం	31.12.2019	
5. గుంతకల్లు - గొల్లపాలెయము	30.11.2019	
6. భాదర్‌పేట - కల్లూరు	30.11.2019	

వాహనము లోడ్ చేయునపుడు పైన నిర్దేశించబడిన ఎత్తును గమనించవలసిందిగా మరియు వాహనములలో తరలించబడుచున్న లోడ్ ఎట్టి పరిస్థితులలోనూ హైటెల్ గేజీలకు దీ కొనకుండా చూడవలసిందిగా ఇందుమూలంగా ప్రజలకు తెలియచేయడమైనది.
అత్యధిక ఎత్తు లోడు వలన కలుగు అపాయములు దిగువ విధంగా :
i) హైటెల్ గేజికి ప్రమాదకరము మరియు అందువలన రోడ్డుకు మరియు రైల్వే లైనుకు అటంకము.
ii) తరలించబడుచున్న మెటీరియల్స్‌కు లేదా తరలిస్తున్న వాహనానికి కూడా అపాయకరము.
iii) తగులుట వలన లేదా కండక్టర్లకు అపాయకర పరిధికి వచ్చుట వలన అగ్ని ప్రమాదమునకు మరియు ప్రాణహాని అపాయము.
ప్రదేశం: సికింద్రాబాద్ గ్రూప్ జనరల్ మేనేజర్ (ఎలక్ట్రికల్)
తేదీ: 29.10.2019 రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్, సికింద్రాబాద్
దిగువస్థుతో వినియోగదారులకు సేవలందిస్తాంది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
శ్రీయుత జిల్లా కలెక్టర్, ప.గో.జిల్లా, ఏలూరు వారి ఉత్తర్వుల ప్రకారం
ర.క. నెం. 1183943/2018 (G2) ఏలూరు, తేది. 23-10-2019
ఫారం నెం.VII
(2013 భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)
రూఢి ప్రకటన
ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా వేడంగి గ్రామములో స్మశాన వాటిక మరియు స్మశాన వాటికకు దారి ఏర్పాటుకు పోడూరు మండలం వేడంగి గ్రామము నందు ర.స. నెం. 52/2బి, 78/2ఎ, 78/1ఎ, 77-1ఎ-1 మరియు 50-3బి-1లలో ఎ. 0.90 సెంట్లు భూమి కావలసియున్నది అని శ్రీయుత జిల్లా కలెక్టర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంను అనుసరించి సంబంధిత వ్యక్తుల నుండి అభ్యంతరములు కోరగా, వచ్చిన అభ్యంతరములు సెక్షన్ 15, చట్టం 30/2013ననుసరించి విచారణ జరుపడమైనది. దరిమిలా శ్రీయుత జిల్లా కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు వారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. భూసేకరణకు అవసరమగు సొమ్ము మొత్తంను రిక్విజిషన్ డిపార్ట్‌మెంట్ వారు జమ చేయడమైనది. అందుపై ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగము అనుసరించి చేయబడింది.
రూఢి ప్రకటన
శ్రీయుత జిల్లా కలెక్టరు, పశ్చిమ గోదావరి, ఏలూరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనములకై వేడంగి గ్రామములో స్మశాన వాటిక మరియు స్మశాన వాటికకు దారి ఏర్పాటుకు అవసరమైనదని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.
షెడ్యూలు
మండలం : పోడూరు గ్రామం: వేడంగి

క్రమ సంఖ్య	సర్వే నం/ సబ్ డివిజన్ నెం.	భూమి వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం (ఎ. సెంట్లు)	భూ సేకరణ నిమిత్తం తీసుకున్న భూమి సుమారు విస్తీర్ణం (ఎ. సెంట్లు)	ప్రస్తుత అనుభవదారు	సరిహద్దులు: ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు: కట్టడములు	చెట్లు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	52-2B	పల్లం	2.76	0.01	గంధం మాపూళ్ళయ్య, తండ్రి నాగభూషణం	52-2B పార్ట్	53	77-1A	52-2C	లేవు	లేవు
2	78-2A	పల్లం	0.53	0.06	కొండేటి రవీంద్రప్రసాదరావు తండ్రి సత్యనారాయణ మూర్తి	52-1	52-2	78-3	78-1 పార్ట్	లేవు	లేవు
3	78-1A	పల్లం	1.58	0.06	కొండేటి రామలక్ష్మి భర్త రవీంద్రప్రసాదరావు	50-3A, 3B	78-2 పార్ట్	78-1 పార్ట్	78-1 పార్ట్	లేవు	లేవు
4	77-1A -1	పల్లం	1.85	0.11	మేక సీతమ్మ భర్త బాలయ్య	52-2 పార్ట్	76	77-1A పార్ట్	78-2	లేవు	లేవు
5	50-3B-1	పల్లం	0.88	0.33	జనపాముల రామమూర్తి తండ్రి రామచంద్రారావు	50-3A	50-3B-2A పార్ట్	50-3B-2B	50-4	లేవు	లేవు
6				0.33	జనపాముల అభిమన్య మూర్తి తండ్రి రామచంద్రరావు	50-3B-2A పార్ట్	50-3B-2B పార్ట్	78-1A, 1D	50-4	లేవు	లేవు
		మొత్తం	7.70	0.90							

ఈ భూముల ప్లాను శ్రీ రెవిన్యూ డివిజనల్ అధికారి, నరసాపురం మరియు జిల్లా కలెక్టర్, ఏలూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయములోనైన తనిఖీ చేసుకొనవచ్చును.
ఈ భూ సేకరణ వలన నిర్వాసితులు అయిన కుటుంబములు ఏమియు లేవు.
బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుటకు గాని తొలగించుట గాని చేయవలెను.
సం/- రేపు ముత్యాల రాజు, IAS
జిల్లా కలెక్టర్,
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు

కన్నవారినే చంపేశాడు!

- పిచ్చోడన్నారని ఘాతుకం
- తాడేపల్లిగూడెంలో దారుణం

తాడేపల్లిగూడెం క్రైం, అక్టోబరు 29: మానసిక పరిస్థితి బాగోలేని కన్నకొడుకును ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించాలనుకోవడమే ఆ తల్లిదండ్రులు చేసిన పాపం!. కొడుకు అనారోగ్యం గురించే నిత్యం ఆందోళన చెందుతున్న వారు.. సోమవారం రాత్రి గాఢనిద్రలో ఉండగా దారుణంగా కొట్టి చంపేశాడా ప్రబుద్ధుడు!!. అయితే.. తల్లిదండ్రులు కూడా అందరిలానే తనను పిచ్చోడన్నారని, అందుకే చంపేశానని నిందితుడు తెలిపాడు. పోలీసుల కథనం మేరకు.. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్దకు చెందిన జాలపర్తి నాగేశ్వరరావు(55), మార్తమ్మ(48) చిన్నకుమారుడు రమేష్ మానసిక పరిస్థితి సరిగా లేక విచిత్రంగా ప్రవర్తించేవాడు. అతనికి వైద్యం చేయించడంతో నయమైంది. అనంతరం చాగల్లు మండలం మలకపల్లికి చెందిన ఓ యువతితో వివాహం జరిపించారు. వివాహమైన 3 నెలల తర్వాత మళ్లీ డిప్రషన్‌కు లోనై భార్యను హింసించడం మొదలుపెట్టాడు. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. రెండు రోజులుగా రమేష్ పరిస్థితి దారుణంగా తయారైంది. కొడుకు పరిస్థితి విషమించడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు.. అతడిని ఆస్పత్రికి తీసుకువెళ్లాలని నిర్ణయించి.. వేరే ఊళ్లలో ఉంటున్న పెద్దకొడుకు, కుమార్తెలకు సోమవారం ఫోన్ చేసి రావాలని కోరారు. ఈ విషయం తెలిసి తల్లిదండ్రులను చంపుతానని రమేష్ బెదిరించాడు. ఈ నేపథ్యంలో ఆ రాత్రి నాగేశ్వరరావు, మార్తమ్మ.. ఇంట్లో గాఢనిద్రలో ఉండగా.. రమేష్ ఇనుప రాడ్డుతో వారి తలలపై మోది అత్యంత దారుణంగా హతమార్చాడు. ఇంతలో పెద్దకొడుకు సూర్యచంద్రరావు, అల్లుడు నేకూరి ప్రసాద్, కుమార్తె రాజేశ్వరి మంగళవారం ఉదయం రమేష్‌ను ఆస్పత్రికి తీసుకుని వెళ్లేందుకు ఆ ఇంటికి వచ్చారు. ఇంట్లో నాగేశ్వరరావు, మార్తమ్మ విగతజీవులుగా పడి ఉండడం చూసి హతాశులయ్యారు. వారిని చూసిన రమేష్ అక్కడి నుంచి పరుగులంకించుకున్నాడు. పోలీసులు సాయంత్రం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

'చిలీ మేలుకొంది'!

లాటిన్ అమెరికా దేశం చిలీలో సాగుతున్న ప్రజా ఉద్యమం మొన్న శుక్రవారం పతాకస్థాయిలో ప్రతిఫలించింది. 'చిలీ మేలుకొంది' అని నినదిస్తూ పదిలక్షలమంది ప్రజలు దేశరాజధాని శాంటియాగోలో ఒక భారీ నిరసనర్యాలీ నిర్వహించారు. మెట్రో రైలు టిక్కెట్టు ధరను పెంచడం ఈ నిరసనకు పురిగొల్పి ఉండవచ్చునేమో కానీ, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో దశాబ్దాలుగా గూడుకట్టుకొని ఉన్న ఆగ్రహమే వారిని వీధుల్లోకి నడిపించింది. దీనికి రెండురోజుల ముందు దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో డెబ్బయ్‌కు పైగా జరిగిన నిరసన ప్రదర్శనల్లో మరో పదిలక్షలమంది పాల్గొన్నారు. పెరిగిపోతున్న ఖర్చులు, తగ్గిపోతున్న సంక్షేమ వ్యయం, విపరీతమైన ఆర్థిక అసమానతలు ప్రజలను తాడోపేడో తేల్చుకొనేందుకు పురిగొల్పాయి. ప్రజా ఉద్యమాన్ని అణచివేసేందుకు దేశాధ్యక్షుడు తీవ్రంగా యత్నిస్తున్నప్పటికీ ఫలితం లేకపోతున్నది. పోలీసు కాల్పులు, సైనిక నిర్బంధం వారిని నిలవరించలేకపోతున్నాయి. దేశాధ్యక్షుడు తక్షణమే గద్దెదిగాలనీ, ప్రజాసంక్షేమాన్ని, కార్మిక శ్రేయస్సును పరిరక్షించే పాలకుడు తమకు కావాలని ప్రజలు నినదిస్తున్నారు.

సంపదకు ఏ లోటులేని చిన్నదేశం చిలీ. పసిఫిక్ మహాసముద్రం తీరం వెంబడి ఉన్న ఈ అందమైన దేశం పర్యాటకానికీ, వైన్ ఉత్పత్తికి ప్రసిద్ధి. ప్రపంచంలోనే అత్యధిక రాగి ఖనిజం నిల్వలున్నాయి. కానీ, దశాబ్దాల సరళీకృత ఆర్థిక విధానాలు సృష్టించిన అసమానతలతో, పడిపోతున్న జీవన ప్రమాణాలతో ప్రజలు విసిగిపోయారు. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయాయి, విద్యావైద్యం వంటివి సామాన్యులకు దూరమైపోయాయి. ప్రజాసంక్షేమంపై వ్యయం సన్నగిల్లుతున్నది, పింఛన్లపై కోతలు హెచ్చుతున్నాయి. సంస్కరణలపేరిట పాలకులు తీసుకొనే నిర్ణయాలన్నీ సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. మరొకవైపు ఒకశాతం సంపన్నుల చేతిలో అరవైశాతం దేశసంపద పోగుబడి, ప్రజల కళ్ళెదుటే కొద్దిమంది వరుసబెట్టి కోటీశ్వరులవుతున్నారు. పెరిగిపోతున్న జీవన వ్యయంతో పిల్లల చదువో, పెద్దల ఆరోగ్యమో ఏదో ఒకటి త్యాగం చేయాల్సిన దుస్థితిలోకి సామాన్యులు జారిపోయారు. ఈ పరిస్థితి సమూలంగా మారాలంటే, విధానాలు మారాలి, అందుకు పాలకులు మారాలి. ఈ సుదీర్ఘ లక్ష్యంతోనే, సమన్యాయం కోసం, ఆర్థిక అసమానతల నిర్మూలనకోసం టాక్సీ డ్రైవర్లనుంచి యూనివర్సిటీ విద్యార్థుల వరకూ అన్ని రంగాలవారూ రోడ్లమీదకు వచ్చారు. ఉద్యమాన్ని నిర్మించడానికీ, సాగించడానికీ ఏమాత్రం వీల్లేని వాతావరణాన్ని పాలకులు అడుగడుగునా సృష్టిస్తున్నప్పటికీ, సామాజిక మాధ్యమాల తోడ్పాటుతో యువతరం ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతున్నది.

ఈ ఉద్యమం ముప్పై పీసోల కోసం కాదు అన్న ఓ నిరసనకారుడి మాట అక్షరసత్యం. ఒక ఆశావహమైన భవిష్యత్తుకోసం దేశజనాభాలో పదిశాతం కదనరంగంలోకి దూకింది. ఆరోగ్యం, విద్య, వైద్యరంగాల ప్రైవేటీకరణ, వేతనాల కోతలు, సంక్షేమ పథకాల కత్తిరింపులు ఇవన్నీ నిలిచిపోయే కాలం కోసం, ఒక సామాజిక, రాజకీయ పరివర్తన కోసం సాగుతున్న పోరాటమిది. వివిధ వర్గాల, వయసుల, ప్రాంతాల ప్రజల చేరికలతో బలపడుతున్న ఈ ఉద్యమం ఇప్పట్లో ముగిసేట్టు లేదు. ప్రజలకు తీయని మాటలు చెబుతూ, తప్పు మంత్రివర్గం మీదకు నెట్టేస్తూ అమెరికా ఆదేశిత విధానాలను అమలు చేస్తున్న అధ్యక్షుడు సెబాస్టియన్ పినేరా మెడలువంచడం ప్రజల అసలు లక్ష్యం.

చిలీలో 60వ దశకం మధ్యనుంచి తన అనుకూల ప్రభుత్వం స్థాపనకోసం శతథా ప్రయత్నించిన అమెరికా, ప్రజాస్వామ్యవాది సాల్వెడార్ అలెండీని గద్దె నెక్కనివ్వకుండా నిలువరించేందుకు ఎంతో ప్రయత్నించి విఫలమైంది. తరువాత అతడిని పదవీచ్యుతుడిని చేసే వరకూ అమెరికా విశ్రమించలేదు. దేశంలోని గనులను జాతీయం చేసి, బహుళజాతి సంస్థలను పారదోలిన అలెండీ 1973 సెప్టెంబర్లో అమెరికా ఆశీస్సులతో సాగిన సైనిక కుట్రలో హత్యకు గురైనారు. ఆర్మీ జనరల్ అగస్టో పినోషే అధికారంలోకి వచ్చి, 17 సంవత్సరాలు మిలటరీ పాలన సాగించాడు. ఆతడి దుర్మార్గమైన పాలనలో 40 వేల మంది నిరసనకారులు హత్యకు గురికావడం అటుంచితే, అమెరికా అనుకూల ఆర్థిక విధానాలతో బహుళజాతి కంపెనీలు విపరీతంగా లాభపడ్డాయి. ప్రభుత్వ రంగం చావుదెబ్బతిని, కార్మికసంఘాలన్నీ రద్దయినాయి. నియంత పినోషే పాలనలో ఒక ఫుట్‌బాల్ స్టేడియంలో నిర్బంధించిన ఏడువేలమందిలో విక్టర్ యారా అనే వాగ్గేయకారుడు కూడా ఒకరు. సైనికాధికారులు అతడిని పాట పాడమని ఒత్తిడిచేసి, గిటార్ మీటుతున్న ఒక్కో చేతివేలిమీదా కాల్పులు జరుపుతూ చివరకు చంపివేశారు. ఇప్పుడు శాంటియాగో ప్రదర్శనకారులు తమ నిరసన రూపంగా విక్టర్ గేయం 'ది రైట్ టు లివ్ ఇన్ పీస్'ను పాడుతూ తమ అంతిమ లక్ష్యం ఏమిటన్నది విస్పష్టంగా తెలియచెప్పారు. ఇటీవల ఇరాక్‌లోనూ, లెబనాన్‌నుంచి చిలీవరకూ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో సాగుతున్న ఉద్యమాలు రూపంలో వేరు కావచ్చును కానీ, సారాంశంలో ఒక్కటే.

'ఉద్దీపన' ఉద్ధరించేనా?

కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్‌ల పునరుద్ధరణకు రూ.70వేల కోట్లతో ఉద్దీపన ప్యాకేజీని ఈ నెల 23న జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రకటించింది. ఈ ప్రభుత్వ రంగ టెలికం సంస్థలను రెండింటిని విలీనం చేయడం, బిఎస్ఎన్ఎల్‌కు 4జి స్పెక్ట్రమ్ సేవలను అనుమతించడం, వాటి అప్పులు తీర్చడానికి రూ.15 వేల కోట్ల బాండ్లకు గ్యారంటీ ఇవ్వడం, ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంటు స్కీం కింద రూ.30 వేల కోట్ల కేటాయింపు, వీటి నిధుల కోసం ఈ సంస్థల ఆస్తుల అమ్మకం ద్వారా రూ.38 వేల కోట్లు ఆర్జించడం వంటివి ఈ ఉద్దీపన పథకంలో భాగంగా ఉన్నాయి.

ఈ నిర్ణయం చూస్తే ప్రభుత్వానికి ఈ సంస్థల పట్ల ఎంతో అభిమానం ఉన్నట్లు కనపడుతుంది. అయితే, ఈ ప్రభుత్వం 2019లో తిరిగి అధికారానికి వచ్చిన తరువాత వారానికో ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటీకరిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుత నిర్ణయాన్ని లోతుగా పరిశీలించాలి. కేంద్రం ఆధీనంలోని టెలికం రంగాన్ని ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్ అనే మూడు ముక్కలుగా విడగొట్టింది. ఆనాటి ఎన్డీయే ప్రభుత్వం 2002లో బిఎస్ఎన్ఎల్ (విదేశీ సంచార్ నిగమ్ లిమిటెడ్)ను కారు చవకగా అమ్మేసింది. ఎంటిఎన్ఎల్‌లో 46శాతం వాటాలను క్రమేణా విక్రయించింది. 2000 సంవత్సరంలో కార్పొరేషన్‌గా ఏర్పడిన బిఎస్ఎన్ఎల్ ఒక్కటే నేడు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంది. లాభాల దృష్టితో కాకుండా కేవలం సామాజిక బాధ్యత దృక్కోణం నుండి చూడడం వల్లనే కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిఎస్ఎన్ఎల్ టెలికం సేవలు అందుబాటులోకి వచ్చాయి. అవన్నీ చేసినా 2002 నాటికి భారత దేశంలోనే అత్యధిక ఆస్తులు కలిగిన ప్రభుత్వ సంస్థగా బిఎస్ఎన్ఎల్ నిలిచింది. అప్పుడే మొబైల్ సేవలలో ప్రైవేటు ఆపరేటర్లను కేంద్రం అనుమతించింది. కాని దీన్ని మాత్రం మొబైల్ సేవలకు అనుమతించడంలో తీవ్ర జాప్యం చేసింది. దీనితో ప్రైవేటు సంస్థలు మొబైల్ మార్కెట్‌ను ఆక్రమించాయి. అలా ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగానే బిఎస్ఎన్ఎల్‌ను వెనక్కి నెట్టింది. అప్పటి నుండి బిఎస్ఎన్ఎల్‌కు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఒకప్పుడు రూ.63,365 కోట్ల విలువైన ఆస్తులు కలిగి, ప్రపంచ టెలికం కంపెనీలలో ఏడవ స్థానంలోనూ, దేశ ప్రభుత్వ రంగ సంస్థలలో మొదటి స్థానంలోనూ నిలిచిన ఈ సంస్థ నేడు ఉద్యోగులకు జీతాలు కూడా సకాలంలో ఇవ్వలేని దుస్థితికి చేరింది. ఈ వినాశనానికి ప్రభుత్వ విధానమే కారణం తప్ప మరొకటి కాదు. ప్రైవేటు ఆపరేటర్లందరికి 4జి సేవల వినియోగానికి అనుమతించి, ఇప్పటి వరకు బిఎస్ఎన్ఎల్‌ను అనుమతించకపోవడమే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. మరో పక్క బిఎస్ఎన్ఎల్‌కు అవసరమైన పెట్టుబడిని అప్పు తీసుకోవడానికీ ప్రభుత్వం నిరాకరిస్తోంది.

రూ.70 వేల కోట్ల ఉద్దీపన ప్యాకేజీని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినా వాస్తవంగా అందులో రూ.38 వేల కోట్లు బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ సంస్థల ఆస్తుల అమ్మకం ద్వారానే సమకూరుస్తారట. రూ.20 వేల కోట్లు విలువగల 4జి స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తారు తప్ప నగదు బదిలీ ఏమీ ఉండదు. మరో రూ.15 వేల కోట్లు బిఎస్ఎన్ఎల్ అప్పును బాండ్ల రూపంలోకి మారుస్తారట. ఏదైనా డబ్బు రూపంలో వస్తే అది ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చే రూ.38 వేల కోట్లే.

రూ.70వేల కోట్ల ఉద్దీపన ప్యాకేజీని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినా వాస్తవంగా అందులో రూ.38 వేల కోట్లు వాటి ఆస్తుల అమ్మకం ద్వారానే సమకూరుస్తారట. రూ.20వేల కోట్లు విలువగల 4జి స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తారు తప్ప నగదు బదిలీ ఏమీ ఉండదు. మరో రూ.15 వేల కోట్లు బిఎస్ఎన్ఎల్ అప్పును బాండ్ల రూపంలోకి మారుస్తారట. ఏదైనా డబ్బు రూపంలో వస్తే అది ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చే రూ.38వేల కోట్లే. వెరసి ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ ఉద్ధరణకు చేసిందేమిటీ అంటే వీఆర్ఎస్ పేరుతో ఉద్యోగాలు పీకడం తప్ప మరేమీ లేదు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార శాఖ మంత్రి రవిశంకర ప్రసాద్ మరో రెండు విషయాలు తెలిపారు. మొదటిది, ఈ రెండు సంస్థలూ ఆర్మీ, బ్యాంకులతో సహా అనేక కీలకమైన సంస్థలకు ఇంటర్నెట్ సేవలందిస్తున్నాయి. అందువల్ల వీటిని మూసేయడంగానీ, అమ్మడంగానీ, మూడో పార్టీకి ఇవ్వడం గానీ చేయమని అన్నారు. కానీ, రక్షణ రంగంతో సహా అనేక రంగాలలో ప్రైవేటు పెట్టుబడిని, పైగా విదేశీ పెట్టుబడులనూ ఆహ్వానించిన ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు మినహాయింపు ఇస్తుందనడం సందేహాస్పదమే. మంత్రి తెలిపిన మరో విషయం ఏమిటంటే ఎంటిఎన్ఎల్‌లో ఇప్పటికే 46శాతం వాటాలు అమ్మటం వల్లా, బిఎస్ఎన్ఎల్‌లో నూరు శాతం వాటా ప్రభుత్వమే కలిగి ఉండడం వల్లా.. వీటి విలీనం ఇప్పుడే సాధ్యం కాదు, కనుక ప్రస్తుతానికి బిఎస్ఎన్ఎల్‌కు ఎంటిఎన్ఎల్ సబ్సిడరీగా ఉంటుందని చెప్పారు. దీని ప్రకారం పూర్తి విలీనం జరగాలంటే, ఎంటిఎన్ఎల్‌లో ప్రభుత్వం అమ్మిన 46 శాతం వాటాలను ప్రభుత్వం తిరిగి కొనుక్కోవడమైనా జరగాలి, లేదా బిఎస్ఎన్ఎల్‌లో కూడా అదే స్థాయిలో వాటాలను అమ్మేయాలి. వీటిలో ప్రభుత్వం దేనిని ఎంచుకుంటుందన్నదాన్ని బట్టి ఈ సంస్థ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అయితే, నేడు వాటాలు అమ్మడమే ప్రభుత్వ విధానంగా ఉన్న నేపథ్యంలో దేనికి అవకాశముందో తెలుసుకోవడానికి మేధావితనమేమీ అవసరం లేదు.

■ ఎ. అజశర్మ
ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక

రాజకీయ కాలుష్యం మాటేమిటి?

ఇండియాగేట్

■ ఎ. కృష్ణారావు

దీపావళి తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో సూర్య కిరణాలు కూడా నేలను తాకేందుకు భయపడుతున్నాయా అన్నట్లు వాయుకాలుష్యం కమ్ముకున్నది. రహదారులపై నడుస్తుంటే స్తంభించిన గాలిని ఛేదిస్తున్నట్లు, మనుషులు, భవనాలు కళా విహీనమైనట్లు అనిపిస్తోంది. శిశిర రుతువు ప్రవేశిస్తూనే ఒక అనారోగ్య వాతావరణాన్ని వెంట తీసుకురావడం ఢిల్లీ వాసులను కలవరపరుస్తోంది. ఇందుకు కారణాలు ఏమైనప్పటికీ దేశ రాజకీయ, సామాజిక వాతావరణంలో కూడా కాలుష్యం కమ్ముకున్నదా అన్న విషయం ఇదే సమయంలో చర్చనీయాంశం అవుతున్నది.

వాతావరణం ఎప్పుడూ ఒకే విధంగా ఉండదని హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీలతో పాటు దేశ వ్యాప్తంగా జరిగిన ఉపఎన్నికల ఫలితాలను బట్టి అర్థమవుతోంది. అయిదు నెలల క్రితం లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలకూ ఈ ఫలితాలకూ ఏ మాత్రం పోలిక లేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలో బిజెపి మొత్తం 10 లోక్‌సభ సీట్లు గెలుచుకుని, 79 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆధిక్యత కనపరిచింది. దీనితో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మొత్తం 90 సీట్లలో 75 సీట్లు గెలుచుకుంటుందని చాలా మంది భావించారు. కాని అది గత పార్లమెంట్ ఎన్నికల్లో గెలుచుకున్న అసెంబ్లీ సెగ్మెంట్లలో సగం కూడా సాధించుకోలేక కేవలం 40 సీట్లకే పరిమితమైంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఫలితాలతో పోలిస్తే హర్యానాలో కాంగ్రెస్ 16 సీట్లు ఎక్కువ గెలుచుకుంది. గత ఎన్నికల్లో ఊసే లేని జననాయక్ జనతా పార్టీ ఒక యువ నేత సారథ్యంలో 10 సీట్లు సాధించింది. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మంత్రివర్గంలో 8 మంది మంత్రులతో పాటు ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కూడా పరాజయం పాలయ్యారు. ఇక మహారాష్ట్రలో గత లోక్‌సభ ఫలితాలను బట్టి అంచనా వేస్తే బిజెపి–శివసేన కూటమి కనీసం 220 అసెంబ్లీ సీట్లు సాధించి ఉండాలి. కానీ, ఈ కూటమికి కేవలం 161 సీట్లే రాగా, బిజెపి పోటీ చేసిన 164 సీట్లలో 105 సీట్లే దక్కాయి. ఫడ్నవీస్ మంత్రివర్గంలోని 9 మంది మంత్రులు పరాజయం పాలయ్యారు. శివ సేన 126 సీట్లలో పోటీ చేస్తే కేవలం 56 సీట్లే వచ్చాయి. కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో కంటే రెండు సీట్లు ఎక్కువగా అంటే 44 సీట్లు రాగా శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు ఎక్కువగా అంటే 54 సీట్లు లభించాయి.

నిజానికి హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారానికి ముందే చేతులెత్తేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా తో పాటు కేంద్ర మంత్రులు ఈ రెండు రాష్ట్రాల్లో ఉధృతంగా ప్రచారం చేశారు. కశ్మీర్‌లో 370 అధికరణ రద్దు లాంటి జాతీయ అంశాలనే మోదీ ప్రచారం చేశారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ సైనిక దాడులు జరిపింది. సోనియా, రాహుల్ గాంధీలు పెద్దగా ప్రచారంలో పాల్గొనలేదు. కేవలం స్థానిక నేతలే తమ తిప్పలు తాము పడ్డారు. మహారాష్ట్రలో ఫడ్నవీస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల పేరుతో భారీ ఎత్తున నిధులు కుమ్మరించింది. ఫడ్నవీస్ మహాజనసందేశ్ యాత్ర పేరుతో విస్తృతంగా ప్రజల్లో తిరిగారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ నేతలు పలువురిని బిజెపి తమ వైపుకు ఆకర్షించింది. ఎన్‌సిపి నేతలు వివిధ కేసుల్లో ఇరుక్కుని అష్టదిగ్బంధనంలో చిక్కుకున్నారు. హర్యానాలో దుష్యంత్ చౌతాలా తండ్రి అజయ్ చౌతాలా అవినీతి కేసుల్లో చిక్కుకుని జైలులో ఉన్నారు. దుష్యంత్ స్వంత కుటుంబమే అతడిని ఐఎన్ఎల్‌డి నుంచి బహిష్కరించి వేరే పార్టీ పెట్టేందుకు పరోక్షంగా దోహదం చేసింది. అయినప్పటికీ మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్, ఎన్‌సిపితో పాటు ఈ పని పార్టీ కూడా బిజెపి ధాటిని ఎంతో కొంత అడ్డుకోవడం ఏ సంకేతాలను అందిస్తోంది? ఈ రాష్ట్రాల్లోనే కాదు, ఉత్తరప్రదేశ్, గుజరాత్, పంజాబ్, బిహార్‌తో పాటు పలు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ ఉనికిని చాటుకోగలిగాయి. మోదీ, అమిత్ షాల స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఆరు అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ మూడు సీట్లు గెలుచుకోగలిగింది.

ఈ ఎన్నికల పర్యవసానమేమంటే ఎన్నికలకు ముందు హర్యానాలో బిజెపి నేతలు కుటుంబ పార్టీగా తిట్టిపోసిన జెజెపితో అధికారం పంచుకుని ఆ పార్టీ నేత దుష్యంత్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ధారాదత్తం చేసింది. హర్యానాలో అభివృద్ధిపై బిజెపి అబద్ధాలు చెబుతోందని, గత అయిదు సంవత్సరాలుగా నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం తీవ్రతరమయ్యాయని దుష్యంత్ చేసిన దూషణల్ని బిజెపి ఎన్నికలైన వెంటనే మరిచిపోయింది. ఇక మహారాష్ట్రలో శివసేన గతంలో కంటే తీవ్ర స్థాయిలో భారతీయ జనతా పార్టీ కొమ్ములు వంచేందుకు ప్రయత్నిస్తోంది. సమర్థవంతుడైన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న దేవేంద్ర ఫడ్నవీస్ పరిస్థితి డోలాయమానంగా మారింది.

తెలంగాణలో హుజూర్ నగర్‌లో బిజెపి హంగామా సృష్టించింది. హోంశాఖ సహాయమంత్రి అయిన తర్వాత కిషన్ రెడ్డి తెలంగాణలో ఉధృతంగా ప్రచారం చేసిన నియోజకవర్గం ఇది. ఆయనతో పాటు బిజెపి నేతలు ఇల్లూవాడా ఏకం చేశారు. అయినప్పటికీ బిజెపి గతంలో కంటే కేవలం వేయి ఓట్లు ఎక్కువ గెలుచుకుని యథా ప్రకారం డిపాజిట్‌ను కోల్పోయింది. తెలంగాణలో టిఆర్ఎస్ శక్తిని అంచనా వేయడంలో బిజెపి పూర్తిగా విఫలమైంది.

ఇతర పార్టీల నుంచి నేతలను ఆకర్షించినంత మాత్రాన వచ్చే వాపు బలుపు కాదనే గుణపాఠాన్ని మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ద్వారా భారతీయ జనతా పార్టీ నేర్చుకోవాలి. తమ ఆచరణ, సిద్ధాంతం ద్వారా, క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలను ప్రోత్సహించడం ద్వారానే క్రమంగా ప్రజల్లో ఆదరణ సంపాదించగలమని అధికార పార్టీనేతలు గ్రహించాలి. కొత్తగా వచ్చిన వారి వల్ల తమ విలువ ఏమీ పెరగకపోగా ప్రత్యేకత నీరుకారిపోతుందని, ఎన్నికల్లో గెలిచేందుకు నేరచరితులను, అవినీతిపరులను ప్రోత్సహిస్తే ప్రజలు ఆదరించరన్న విషయాన్ని బిజెపి అర్థం చేసుకోవాలి.

ఈ ఎన్నికలు చెబుతున్న స్పష్టమైన సంకేతాల్లో ఒకటి – ప్రజలు లోక్‌సభ ఎన్నికలకూ, అసెంబ్లీ ఎన్నికలకూ మధ్య విచక్షణ పాటిస్తారన్నది. జాతీయ స్థాయిలో టీనా (దేర్ ఈజ్ నో ఆల్టర్నేటివ్ – ప్రత్యామ్నాయం లేని స్థితి) కారణంగా బిజెపిని ఎవరూ అడ్డుకోలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రాల స్థాయిలో ప్రత్యామ్నాయం కనపడితే, భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో కూడా బిజెపికి బలమైన ప్రత్యామ్నాయం చూపగలిగితే ప్రజలు ఆ ప్రత్యామ్నాయాన్ని ఆదరిస్తారన్న సంకేతం కాంగ్రెస్, ఇతర పార్టీలకు పంపినట్లు కనపడుతోంది. నిజానికి మహారాష్ట్ర, హర్యానాలలో కాంగ్రెస్ సర్వశక్తులూ పుంజుకుని ఎన్‌సిపి లాగా పోరాడి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదని పరిశీలకులు అంటున్నారు. కాని నాయకత్వ సంక్షోభం, కాలం చెల్లిన నేతలు, నైతిక దౌర్బల్యాల వల్ల కాంగ్రెస్ చతికిలపడిపోయింది కనుకనే బిజెపిని దీటుగా అడ్డుకోలేని పరిస్థితిలో పడిపోయింది.

హర్యానా, మహారాష్ట్రలలో బిజెపి పాలన పట్ల ప్రజలు పూర్తిగా సంతృప్తిగా లేరని, జాతీయ స్థాయిలో నరేంద్ర మోదీ ఆకర్షణలో పడి తమ అన్ని ఆర్థిక, సామాజిక సమస్యలను మరిచిపోయేందుకు సిద్ధంగా లేరని కూడా ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. స్థానిక ప్రభుత్వాల పట్ల వ్యతిరేకత ను మోదీ తన ప్రభంజనం ద్వారా అడ్డుకోలేరని అర్థమవుతోంది. ఈ కారణాలతో పాటు ఈ ఎన్నికల్లో బిజెపి దెబ్బతినేందుకు కారణాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బిజెపిలో కాంగ్రెస్ సంస్కృతి ప్రవేశించడం. దేశాన్ని కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీల నుంచి విముక్తం చేసి ఎక్కడా తమకు తిరుగు లేకుండా చేసుకోవాలన్న తపనలో బిజెపి ఇతర పార్టీలనుంచి నేతల్ని ఆకర్షించి వారిని తమ పార్టీలో చేర్చుకోవడం ఆ పార్టీ విశ్వసనీయతను దెబ్బతీసింది. హర్యానాలో ఎన్నికలకు ముందు ఐఎన్ఎల్‌డికి చెందిన పలువురు సిట్టింగ్ ఎంపీలను బిజెపిలో చేర్చుకున్నారు. 12 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలతో సహా స్థానిక నాయకులను కాదని రంగులుమార్చిన నేతలకు టిక్కెట్లు ఇచ్చారు. దీనితో అనేకమంది బిజెపి నేతలు తిరుగుబాటు చేసి స్వతంత్రులుగా పోటీ చేసి బిజెపి సాంప్రదాయ ఓటు బ్యాంకును దెబ్బతీశారు. ప్రజలు పార్టీ ఫిరాయించి బిజెపిలో చేరి పోటీ చేసిన అత్యధికుల్ని చిత్తుగా ఓడించారు. కుస్తీ క్రీడాకారిణి అయిన బబితా ఫోగట్ కామన్ వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించి ఉండవచ్చు కాని ఎన్నికల కుస్తీలో స్థానిక నాయకులను కాదని ప్రవేశపెడితే విజయం సాధిస్తుందని బిజెపి నాయకత్వం ఎలా భ్రమించింది? గత ఎన్నికల్లో గెలిచిన బిజెపి అభ్యర్థే ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా ఫోగట్‌కు వ్యతిరేకంగా పోటీ చేసి గెలుపొందారు.

మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపి, శివసేనల్లో చేరిన 11 మంది పరాజయం పాలయ్యారు. ఈ నేతలవల్ల కాంగ్రెస్, ఎన్‌సిపి బలహీనపడడం దేవుడెరుగు, బిజెపి, శివసేన పార్టీలకు తీవ్ర నష్టం జరిగింది. ఈ రాష్ట్రంలో ఈ సారి 50మందికి పైగా తిరుగుబాటు అభ్యర్థులు పోటీ చేశారు. మహారాష్ట్రలో బిజెపి దెబ్బతినేందుకు దారితీసిన ప్రధాన కారణాల్లో ఒకటి తిరుగుబాటు అభ్యర్థులేనని ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు చంద్రకాంత్ పాటిల్ స్వయంగా అంగీకరించారు. తిరుగుబాటు దారులను అరికట్టి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని ఆయన చెప్పారు.

గుజరాత్‌లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రకంపనం సృష్టించిన బిసి నేత అల్పేష్ ఠాకూర్‌ను బిజెపి ఆకర్షించింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ రాజ్యసభ ఎన్నికల్లో అల్పేష్ ఠాకూర్ బిజెపి అభ్యర్థి, విదేశాంగ మంత్రి జయశంకర్‌కు అనుకూలంగా ఓటు వేశారు. ఆ తర్వాత ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మరో కాంగ్రెస్ నేత ధవళ్ సింగ్ జాలా, వందలాది కార్యకర్తలతో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అయితేనేం వారిని ప్రజలు ఈ ఎన్నికల్లో ఓడించారు.

నిజానికి జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో తమ హవా అద్భుతంగా ఉన్నదని బిజెపి భావిస్తున్నప్పటికీ రాష్ట్రాల్లో రాజకీయాలను ప్రభావితం చేయలేకపోతోంది. కర్ణాటకలో ముఖ్యమంత్రి యడ్యూరప్పను కాదని బిజెపి అగ్రనేతలు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

ఇతర పార్టీల నుంచి నేతలను ఆకర్షించినంత మాత్రాన వచ్చే వాపు బలుపు కాదని బిజెపి ఈ ఎన్నికల ద్వారా గుణపాఠం నేర్చుకోవాలి. తమ ఆచరణ, సిద్ధాంతం ద్వారా, క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలను ప్రోత్సహించడం ద్వారానే క్రమంగా ప్రజల్లో ఆదరణ సంపాదించగలమని బిజెపి నేతలు గ్రహించాలి. కొత్తగా వచ్చిన వారి వల్ల తమ విలువ ఏమీ పెరగకపోగా తన ప్రత్యేకత నీరుకారిపోతుందని, ఎన్నికల్లో గెలిచేందుకు ఇతర పార్టీల్లాగా నేరచరితులను, అవినీతి పరులను ప్రోత్సహిస్తే ప్రజలు ఆదరించరన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా బయటి పార్టీల్లో ఉంటే అవినీతిపరులుగా ముద్ర వేసి తమ పార్టీలో చేరితే సచ్చరిత్రులుగా భావించే సంస్కృతిని విడనాడాలి. వాతావరణ కాలుష్యం నివారించవచ్చు కాని రాజకీయ కాలుష్యాన్ని మాత్రం ప్రజలు హర్షించరు.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

జనవాక్యం

ప్రజాస్వామ్యానికి ఊతం సమాచార హక్కు చట్టం

సామాన్యుడి చేతిలో వజ్రాయుధం వంటి సమాచారహక్కు చట్టం, స్వతంత్రం వచ్చిన ఐదు దశాబ్దాల తర్వాత రూపుదిద్దుకుంది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి ఈ చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. అయితే కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని సవరిస్తూ సవరణ బిల్లు 2019 ప్రవేశపెట్టింది. కేంద్ర సమాచార కమిషనర్ పదవీకాలం, జీతభత్యాలు కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసుకునేందుకు వీలుగా సవరణ తెచ్చారు. ఇది కమిషనర్ స్వతంత్రాన్ని హరించడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నం అని సమాచార హక్కు చట్టం కార్యకర్తలు, ఉద్యమకారులు వ్యతిరేకిస్తున్నారు. స.హ. చట్టం అమలు మొదలైన 2005 తరువాత ఎన్నో వి

మనోగతం

బతికేది కొద్ది రోజులే అని తెలిసిన తర్వాత, ఆ కొద్ది కాలాన్ని నవ్వుతూ, తుళ్లుతూ, జోకులు పేలుస్తూ గడిపేసింది ఆ అమ్మాయి. కేన్సర్‌తో తన పోరాటాన్ని బాలీవుడ్ డైలాగులు, హాస్యోక్తులతో రంగరించి ఏకంగా ఓ పుస్తకమే రాసేసింది. ఆమధ్య విడుదలైన ఆ పుస్తకం 'టేల్స్ ఫ్రమ్ ది టెయిల్ ఎండ్'లో మరణానికి ముందు కేన్సర్‌తో తన పయనాన్ని రాసుకున్న ఆ అమ్మాయి బెంగాల్‌కు చెందిన దివంగత అనన్యా చటర్జీ! ఆ పుస్తకంలో వ్యక్తమైన ఆమె మనోగతం ఇది!

మృత్యుదేవతను బుజ్జగించి కథలు చెప్పింది!

"సన్నిహితుల్లో కొందరు నా చేతులు పట్టుకుని, ఇంకొందరు ఏడ్చేసి.... 'అయ్యో! నీకే ఇలా జరగాలా?' అంటూ జాలి కురిపించేవారు. ఆ సమయంలో నేనెలా స్పందించాలో అర్థమయ్యేది కాదు. దాంతో చేతితో వాళ్ల కాళ్ల మీద తట్టి (మహిళలైతేనే సుమా!) 'డోంట్ వర్రీ! అంతా సర్దుకుంటుంది' అని ధైర్యం చెప్పేదాన్ని. దాంతో వాళ్లు నన్ను విచిత్రంగా చూసి, 'ఎంతైనా నీకు ధైర్యం ఎక్కువ' అని గొణుక్కుంటూ వెళ్లిపోయేవారు. నిజమే! నాకు మనోధైర్యం ఎక్కువ. అందుకు గర్వంగా కూడా ఉంటుంది. అంతమాత్రాన నాకు దుఃఖం రాకూడదా? 2016లో నాకు రొమ్ము కేన్సర్ అని తెలిసినప్పుడు మొదట విస్తుపోయినా, వెంటనే దాన్ని ఎలా ఎదుర్కోవాలనే విషయం మీదే దృష్టి పెట్టాను. ఆ వ్యాధితో చేసే సరదా పోరాటంలో ఉత్తమ వైద్యులను ఎంచుకున్నా. మంచి ఆహారం తీసుకున్నా. దేవుడిని మొండిగా ప్రార్థించా. కచ్చితంగా నాకు బాగవుతుందనే ఆశతో ఉండిపోయా. అయితే అలా ఆశపడడం వ్యర్థం అని ఏడాది తర్వాత తెలుసుకున్నా.

ఏడ్చింది చాలు... అనుకున్నా!

'గెలుపు నాదే!' అని కేన్సర్‌ను చిలిపిగా వెక్కిరించేలోపే, సరిగ్గా ఏడాది గడవకముందే, వ్యాధి తిరగబెట్టింది. ఈసారి మెటాస్టాటిస్ రూపంలో, రొమ్ముల నుంచి ఒళ్లంతా పాకిపోయి, నన్ను గెలిచి తీరాలనే పట్టుదలతో విజృంభించింది. అది కూడా అడ్వాన్స్ స్టేజ్. దాని గురించి ఇంటర్నెట్‌లో వెతికి నా చావు గురించి ధ్రువీకరించుకున్నాను. అప్పుడు మొదలైంది అదుపు చేయలేని దుఃఖం. అయితే దుఃఖాన్ని పెదవి కింద నొక్కిపెట్టి, తల పైకెత్తి డాక్టర్లు, కుటుంబసభ్యుల ముందు 'ఐ డోంట్ కేర్' అన్నట్టు అప్పటికి బింకం ప్రదర్శించాను. కంట్లో ఏదో పడింది అనే సాకుతో కళ్లు తుడుచుకునే బాలీవుడ్ హీరోయిన్‌లా మావారి ముందు నటించాను. ఆ తర్వాత తన్నుకొచ్చింది దుఃఖం. దిండులో తల పెట్టుకుని ఏడ్చాను. అద్దంలో నా ప్రతిబింబాన్ని చూసుకుని ఏడ్చాను. కర్టెన్లకు కూడా నా కన్నీళ్లను పరిచయం చేశాను. బాగా సన్నిహితులైన స్నేహితులతో దుఃఖం పంచుకున్నాను. అయితే ఏడ్చింది ఇక చాలు అనిపించింది. బాధపడడానికి కూడా హద్దులు ఉంటాయి. సెల్ఫ్ పిటీ అంతులేని లోయ లాంటిది. దానిలోకి దిగితే బయటకు రావడం కష్టం.

కోడిపుంజు గోల!

తర్వాత నెమ్మదిగా ఆ వేదన నుంచి బయటకొచ్చాను. వచ్చీ రావడంతోనే 'ఆనంద్' సినిమాలో రాజేష్ ఖన్నాలా భుజాల మీద శాలువా కప్పుకుని, టవల్ ఎలా మడతపెట్టాలో రెండు వందలోసారి మా వారికి నేర్పిస్తూ గోలగా ఇల్లంతా తిరగడం మొదలు పెట్టాను. ఇలా ప్రవర్తిస్తున్నంత మాత్రాన నాకు బాధ లేదా? ఎందుకు లేదు? ఇలాంటి జబ్బుల్లో బాధ మరీ ఎక్కువ. అయితే అన్నిటికన్నా బాధ పెట్టే అంశాలు ఏవి? అని అడిగితే మాత్రం ఒకటి.... కేన్సర్ వార్తతో గుండె పగలడం, రెండు... బికినీ వ్యాక్సింగ్ అని మాత్రం చెప్పగలను. అయితే బతుకుతాననే ఆశ ఉందా? అంటే అదీ చెప్పలేను. మాది 19వ అంతస్తు. అంత ఎత్తులో ఆకాశంలో విమానాలు తప్ప, కాకులు కూడా కనిపించవు. కానీ మా అపార్ట్‌మెంట్‌కు దగ్గర్లో ఉన్న మురికివాడలోని ఓ కోడిపుంజు అరుపు మాత్రం స్పష్టంగా వినిపిస్తూ ఉంటుంది. ఉదయం వెలుగు రాక ముందే తొలి కూత కూస్తుంది అది. ఆ తర్వాత 10.39కి మరో పొలికేక పెడుతుంది. మధ్యాహ్నం ఒంటి గంటకు హై పిచ్‌లో అరుస్తుంది. మధ్యాహ్నం మూడు గంటలకు ఇంకోసారి నోరు పారేసుకుంటుంది. పొద్దున్నే ఒకసారి అరిచి, నోరు మూసుకోవలసిన పుంజు, రోజంతా అరుస్తోందంటే దాని బాడీ క్లాక్ రిపేర్ అయి ఉంటుందా? అనుకునేదాన్ని. సరే... రోజులు అలా గడుస్తున్నాయి... కిమోథెరపీలతో. ఆ కిమో దెబ్బలకు జుట్టు ఊడిపోయి, తల గుండయింది. అదొక సరదా దశ.



ఊపిరి పీల్చడం, కోడి కూతలు వినడం, భర్తను విసిగించడం, విగ్గుతో దెబ్బలాడడం, స్నేహితులతో జోకులు పేల్చడం... ఇవి చాలవూ ఈ జీవితానికి!

నాలాగే విగ్‌కు టెక్కు ఎక్కువ!

గుండ్రంగా కోడిగుడ్డులా మెరిసే తలతో తిరుగుతుంటే, మా చుట్టుపక్కల ఆంటీలు నన్ను జాలిగా చూడడం మొదలు పెట్టారు. ఇక పిల్లలైతే నన్ను దెయ్యాన్ని చూసినట్టు చూసేవాళ్లు. ఇలా లాభం లేదనుకుని చివరికి విగ్ కొన్నాను. మానవ కేశాలతో తయారైన ఆ విగ్ ధర ఐదంకెలు. కానీ మావారికి మాత్రం వాటిలో ఒక అంకె తీసేసి చెప్పాను. దాంతో ఆయన హ్యాపీ, విగ్గుతో నేను హ్యాపీ! ఆ విగ్ మహిళల వెంట్రుకలతో తయారైంది కాబట్టి అది కూడా నాలాగా ఆడదే! దానికీ ఓ బుర్ర ఉంది. తలకు తగిలించుకుంటే, బుద్ధిగా నా సొంత జుట్టులాగే నటిస్తున్నట్టు అనిపిస్తుంది. ఏదేమైనా విగ్‌కు నాకు చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. తలపొగరు, ఆధారపడలేని తత్వం, చరిత్రహీనం... మా ఇద్దరి గుణాలు. ఊపిరి పీల్చడం, చప్పుడు చేస్తూ నడవడం, కోడి కూతలు వినడం, భర్తను విసిగించడం, విగ్గుతో దెబ్బలాడడం, స్నేహితులతో జోకులు పేల్చడం... ఇవి చాలవూ ఈ జీవితానికి! బతికి ఇంతకన్నా ఏం చేయాలి? నా ప్రాణం తీసి కేన్సర్ గెలిచానని విర్రవీగుతుందేమో? కానీ నా మటుకు నేను దాని చేతిలో ప్రాణం పోయేలోపే జీవితాన్ని నచ్చినట్టు, మనసారా ఆస్వాదించాను. అంతిమంగా నాదే విజయం!"

బెటర్ లైఫ్

అంతస్థుల తేడా వేధిస్తుందేమో!

మరింత ఉన్నతంగా ఎదిగాడు. సమస్య ఏమిటంటే, అంతకు ముందెన్నడూ లేని కొత్త భావాలు కొన్ని ఇటీవల నా మనసులో మెదలుతున్నాయి. మా ప్రేమ బంధం పెళ్లి దాకా వెళ్లడానికి పెద్ద అడ్డంకులేమీ ఉండ కపోవచ్చు. కానీ, ఆ తర్వాత అతని కుటుంబ సభ్యులు నన్ను ఆదరిస్తారా? వారు నన్ను హీనంగా చూస్తారా? నేను అతడిని స్వార్థబుద్ధితో వలలో వేసుకున్నాననే నిందలు వేస్తారా? ఒకరకంగా నాలో కూడా నాకు తెలియకుండానే ఏదో స్వార్థం ఉండి, నేను అతడిని నా ప్రేమతో బలితీసుకుంటున్నానేమో అనిపిస్తోంది. ఈ విషయమై నాలో నిజాయతీ ఉంటే మెల్లమెల్లగా నేనతనికి దూరం కావాలి. కానీ, అది నాతో అయ్యే పని కాదు. అలాగని నేను ఆతనితో బంధాన్ని కొనసాగిస్తే నా స్వార్థం గెలిచినట్లవుతుంది. విడిపోతేనేమో అది ఆత్మహత్యా సదృశమవుతుంది. ఈ స్థితిలో నేను ఏ వైపు మొగ్గుచూపాలి?

- కె. సౌజన్య, హైదరాబాద్

యుక్త వయసులోనే వాస్తవాల పునాదులపై నిలుచుని అలా ఆలోచించడం అభినందనీయం. కాకపోతే, ప్రేమయాత్రలో సగం దూరం పయనించాక మీరు పునరాలోచనలో పడ్డారు. ఇదే మిమ్మల్ని ఘర్షణకు గురిచేస్తోంది. మీ కుటుంబానికీ, వారి కుటుంబానికీ మధ్య ఉన్న ఆర్థిక స్థాయి బేధాలు మిమ్మల్ని వారు కించపరుస్తారేమోనన్నది మీ భావన. నిజమే... అలా జరిగే అవకాశం కూడా లేకపోలేదు. ఎక్కువ శాతం ప్రేమ వివాహాల్లో జరిగేది ఇదే. 'తమ పర్యవేక్షణలో జరగాల్సిన పెళ్లి తమకు తెలియకుండానే జరిగిపోయిందే' అన్న అక్కసు వాళ్లల్లో ఉండడం సహజమే! దానికి ఆర్థికస్థాయినో, కులాన్నో, వర్గాన్నో కారణంగా చెబుతూ నిందిస్తారు. కాకపోతే అందరూ అలాగే చూస్తారనుకోవడంలో కూడా నిజం లేదు. ఆ కారణంగా మరో ఆలోచన చేయడం కూడా అంత హేతుబద్ధంగా లేదు. అయినా నిందించే స్వభావం ఉన్నవాళ్లకు ఆర్థిక స్థాయి ఒక్కటే కారణంగా ఉండదు. వెతుక్కునే వాళ్లకు వెతుక్కున్నన్ని కారణాలు ఉంటాయి. ఏదో ఒక రకంగా నిందించే అవకాశాలు వారికి ఎప్పుడూ ఉంటాయి.

అయితే ప్రేమ ప్రతిపాదన మొదటిసారిగా చేసింది మీరు... ఇప్పుడు రివర్స్‌గా ఆలోచిస్తున్నదీ మీరే! ఆ మాటకొస్తే, ఎంత చక్కని వివాహబంధంలో అయినా నిందలూ, విమర్శలూ ఉండకుండా పోవు. ఒకే విధమైన ఆర్థికస్థాయి ఉన్న వారి మధ్య పెళ్లి జరిగినా, వారి మధ్య ఎప్పటికీ ఘర్షణలు తలెత్తవన్న గ్యారెంటీ ఏదీ లేదు. అందువల్ల నిబ్బరంగా ముందుకే వెళ్లండి. పెళ్లి తర్వాత ఏమైనా సమస్యలు వచ్చినా వాటిని అప్పుడు పరిష్కరించుకోవచ్చు. ఏదిఏమైనా ప్రేమబంధంలో ధైర్యంగా నిలబడాల్సిందే తప్ప వెనక్కి తగ్గడంలో అర్థంలేదు. అతని తల్లిదండ్రుల గురించి మీరేదో ఊహించుకుని, దిగులు చెందడం ఎందుకు? పైగా మీరు పీజీ గ్రాడ్యుయేట్. ఒక ఉద్యోగంలో చేరాక మీరూ సంపాదిస్తారు కదా! వారి ఆస్తి ఐశ్వర్యాల పైనే బతకాల్సిన పరిస్థితి కానీ, అవి లేకపోతే బతకలేని పరిస్థితి గానీ ఏదీ ఉండదు. అలాంటప్పుడు మీరు వ్యథ చెందాల్సింది ఏముంటుంది? అనవసరంగా మీ మనసు పాడు చేసుకుని, మీ ప్రేమికుడి మనసు పాడుచేసి ఎందుకు వేదనకు గురవుతారు. ఆత్మవిశ్వాసంతో పెళ్లి దిశగా అడుగులు వేయండి. ఒకవేళ ఒడుదొడుకులు ఎదురైనా నిబ్బరంగా తట్టుకుని, నిండైన జీవితాన్ని సొంతం చేసుకోండి.

• డాక్టర్ ప్రవీణ్‌కుమార్ చింతపంటి
కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, హైదరాబాద్

ఇలా చేయండి!

కూరగాయలు శుభ్రంగా...

వంటిట్లో నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద కూరగాయల్ని కడిగి వంటకు వాడతాం. అయితే అన్నిటిని అలానే శుభ్రం చేయకూడదు. కొన్ని రకాల వెజిటబుల్స్‌ను వెనిగర్, ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళ్లతో కడిగిన తరువాతే వంటకు ఉపయోగించాలి.

- వెనిగర్, ఉప్పు, నిమ్మరసం లేదా బేకింగ్ సోడా కలిపిన నీటితో శుభ్రం చేస్తే, కూరగాయల మీది మురికి, రసాయనాలు తేలికగా వదులుతాయి.
- బ్రకోలి, కాలీఫ్లవర్, క్యాబేజీని ముక్కలుగా చేసుకొని వెనిగర్ వేసిన నీళ్లలో అయిదు నిమిషాలు ఉడికించాలి. దీంతో వాటి ఘాటు వాసన వదులుతుంది. అంతేకాదు వాటిలో ఏమైనా పురుగులు, కీటకాలు ఉంటే చనిపోతాయి.
- బంగాళ దుంప, క్యారెట్, బీట్‌రూట్ వంటి వేరుజాతి కూరగాయల్ని రెండుసార్లు శుభ్రం చేస్తే గానీ వాటిమీది మురికి, మట్టి వదలదు.

ఆదర్శం

అన్నదాతలకు ఆపన్నహస్తం అందించే ఆయన సేవామార్గం జనహితం! ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలనే ఆయన అభిమతం పర్యావరణహితం! తల్లితండ్రుల నుంచి వారి శ్రమను, ఆదాయాన్ని... గురువు నుంచి జ్ఞానాన్ని కొంతకాలం వరకే తీసుకుంటాం. అదే రైతు నుంచి బతికున్నంతకాలం తీసుకుంటూనే ఉంటాం. అందుకే రైతుకు ధన్యవాదాలు తెలిపేందుకు 'లంచ్ విత్ ఫార్మర్' అనే వినూత్న కార్యక్రమం ఏర్పాటుచేశారు హైదరాబాద్‌లోని ఎ.ఎస్.రావు నగర్‌కు చెందిన పైడిమర్రి చంద్రశేఖర్. ఆ విశేషాలే ఇవి...

'బాధ్యత'గా... రైతులకు భరోసా!

పాఠశాల సెలవులకు సొంతూరుకు వెళ్లినప్పుడు చంద్రశేఖర్ తన తాతయ్యతో పొలానికి వెళ్లారు. దాంతో వ్యవసాయంతో ఆయనకు చిన్ననాటే మంచి అనుబంధం ఏర్పడింది. చదువు పూర్తయ్యాక హైదరాబాద్‌లోని ఒక బహుళజాతి కంపెనీలో మంచి ఉద్యోగంలో చేరారు. కానీ కొన్నాళ్లకే సేద్యం వైపు ఆయన మనసు మళ్లింది. ఉద్యోగానికి రాజీనామా చేసి 'బాధ్యత ఫౌండేషన్' స్థాపించారు. దానిద్వారా రైతులకు ప్రకృతి సేద్యంలో సలహాలు, శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు.

జనహిత ఆర్గానిక్ స్టోర్స్...

రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండించినా మార్కెట్లో మంచి ధర లభించకపోవడం చంద్రశేఖర్ దృష్టికి వచ్చింది. ఆర్గానిక్ స్టోర్స్ వాళ్లు కూడా రైతులకు న్యాయమైన ధర ఇవ్వడం లేదు. ప్రకృతి సేద్యంలో పండించినా లాభం లేదని రైతులు బాధపడుతుండడంతో 'బాధ్యత ఫౌండేషన్' తరపున అలాంటివారికి సాయపడేందుకు ఎ.ఎస్.రావు నగర్‌లోని తమ ఇంట్లోనే 'జనహిత ఫార్మర్స్ ఆర్గానిక్ స్టోర్' నడుపుతున్నారు. ఇందులో ప్రకృతి సేద్యంలో రైతులు పండించిన పప్పులు, నూనెలు, బియ్యం, పసుపు, కారం లాంటి ఉత్పత్తులు మాత్రమే అమ్ముతున్నారు. ఇవన్నీ రైతుల నుంచి నేరుగా వస్తాయి. "రైతును బాగా చూసుకోవాలి. రైతు బాధపడితే అందరూ బాధపడాల్సి వస్తుంది. మామూలుగా పెట్టే ఖర్చుకు అదనంగా మరో 10 శాతం ప్రకృతిసేద్యంలో పండించిన పంట ఉత్పత్తులకు ఖర్చు పెడితే అందరూ ఆరోగ్యకరమైన ఆహారం తినొచ్చు. ఎలాంటి జబ్బులూ లేకుండా ఉండొచ్చు. రైతు నవ్వు మన జేబులో ఉంది. తగిన రుసుం చెల్లించి తినాలి" అంటారు చంద్రశేఖర్.

రైతులకు ఆర్థిక సాయం

'బాధ్యత ఫౌండేషన్' తరపున కొందరు చిన్న రైతులను (నాలుగు ఎకరాల లోపు పొలం ఉన్నవారు) ఎంపిక చేస్తారు. అవసరమైన వారికి పంటల సాగుకోసం రూ.50 వేల నుంచి లక్ష రూపాయల దాకా సాయం చేస్తారు. రైతులకు సాయపడాలనే ఆసక్తి ఉన్నవారి నుంచి కొంత డబ్బును సేకరిస్తారు. రైతులు పంటలు అమ్ముకున్నాక ఆ డబ్బును తమకు సాయం చేసిన వారికి తిరిగి చెల్లిస్తారు. వారి నుంచి ఎలాంటి వడ్డీ వసూలు చేయరు. లేదా ఆ సొమ్ముకింద రైతులు పండించిన పంట ఉత్పత్తులకు న్యాయమైన ధర చెల్లించి తీసుకుంటారు. ప్రస్తుతం ఈ విధంగా ఆయన చాలామంది రైతులకు సాయం చేస్తున్నారు.

> "రైతును బాగా చూసుకోవాలి. రైతు బాధపడితే అందరూ బాధపడాల్సి వస్తుంది. మామూలుగా పెట్టే ఖర్చుకు అదనంగా మరో 10 శాతం ప్రకృతి సేద్యంలో పండించిన పంట ఉత్పత్తులకు ఖర్చు పెడితే అందరూ ఆరోగ్యకరమైన ఆహారం తినొచ్చు. ఎలాంటి జబ్బులూ లేకుండా ఉండొచ్చు. రైతు నవ్వు మన జేబులో ఉంది. తగిన రుసుం చెల్లించి తినాలి"

రైతుతో భోజనం

అందరికీ అన్నం పెట్టే రైతుకు ధన్యవాదాలు తెలిపేందుకు 'లంచ్ విత్ ఫార్మర్' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు చంద్రశేఖర్. "సెలబ్రిటీలంటే సినిమా హీరోలు, రాజకీయనాయకులు, క్రికెటర్లు మాత్రమే కాదు... రైతులు కూడా సెలబ్రిటీలే!' అంటారాయన. 'మీ అభిమాన నటుడితో కాఫీ తాగండి, హీరోయిన్‌తో సెల్ఫీ దిగండి' అనే ప్రకటనలు చూసి 'లంచ్ విత్ ఫార్మర్' కార్యక్రమానికి రూపకల్పన చేశారు. "ఇటీవల కాలంలో రైతు అంటే వీకెండ్ ప్రోగ్రాం అయిపోతున్నాడు. ఫోటో దిగి ఫేస్‌బుక్‌లో పెట్టుకోవడానికి?" అనే బాధతో ఆయన ఈ విభిన్న కార్యక్రమాన్ని ఎంచుకున్నారు. ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఇది సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోంది.

ప్లాస్టిక్ పని పడుతున్నారు!

ప్లాస్టిక్ లేకుండా బతకొచ్చు అంటే నమ్మలేరు కానీ పైడమర్రి చంద్రశేఖర్ కుటుంబాన్ని చూస్తే నమ్మక తప్పదు. ఇంట్లో ఒక్కటంటే ఒక్క ప్లాస్టిక్ వస్తువునూ వాడరు. వంటకూ, మంచినీళ్లు తాగడానికి మట్టిపాత్రలనే వాడుతారు. ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసి వర్షపు నీటిని పరిరక్షిస్తున్నారు. సమాజాన్ని ప్లాస్టిక్ రహితంగా చేయడానికి కృషి చేస్తున్నారు. ఇంట్లోని చెత్తను బయటపారేయడం లేదు. ఇంటి ఆవరణలో ఓ మూలన ఘన వ్యర్థాల నిర్వహణ ప్రదేశాన్ని ఏర్పాటుచేసుకున్నారు. బియ్యం కడిగిన నీటి నుంచి కూరగాయలు ఇతరత్రా వ్యర్థాలను అక్కడ పోసి ఎరువుగా మార్చుతున్నారు. మొదట్లో ఇరుగుపొరుగూ నవ్వేవాళ్లు. కానీ ఇప్పుడు వారు కూడా చంద్రశేఖర్ కుటుంబాన్ని అనుసరిస్తున్నారు.

వస్త్రంతో చేసిన సంచులతో వాయినం...

మారాలని చెప్పడం సులువు. కానీ మారడం కష్టం. అందుకే మార్పు మనతోనే మొదలుకావాలని చంద్రశేఖర్ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆయన కుటుంబసభ్యులంతా ఎక్కడికి వెళ్లినా వస్త్రంతో చేసిన సంచులు మాత్రమే వాడతారు. అంతేకాదు పాలిథీన్ కవర్లతో కలిగే దుష్ఫలితాలను కాలనీవాసులకు వివరిస్తున్నారు. ఒక్క క్లాత్ బ్యాగ్ పదేళ్లు ఉంటుంది. పండుగలు, పర్వదినాల్లో ఇంటికివచ్చే అతిథులకు వాయినంలో జాకెట్టు ముక్కకు బదులు క్లాత్‌బ్యాగ్, బొట్టుపెట్టి అందిస్తున్నారు. చంద్రశేఖర్ దంపతుల కృషితో ఏఎస్‌రావు నగర్ కాలనీ వాసులు చాలామంది ఇప్పుడు క్లాత్‌బ్యాగ్‌లు వాడుతున్నారు. స్థానిక 'మాధవ సేవాసమితి'తో కలసి మహిళల్లో చైతన్యం తెచ్చారు. పాత బట్టలు సేకరించి వాటితో సంచులు కుట్టడం నేర్పించి, మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. పర్యావరణహితంగా ఉత్సవాలు జరుపుకోవాలనుకునే వారికి తక్కువ ధరకే క్లాత్ బ్యాగులను ఇస్తున్నారు.

• దండేల కృష్ణ

వెంటాడి... వేటాడి!

వేటాడటంలో జాగిలాల పాత్ర తెలిసిందే. అందుకే సైన్యంవాటికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి బాంబులను పసిగట్టడంలో, తీవ్రవాదుల ఏరివేయడంలోనూ వినియోగిస్తూ ఉంటుంది. తాజాగా ఐఎస్ చీఫ్ అబు బకర్ అల్ బాగ్దాదీ జాడను పసిగట్టింది జాగిలమే. చివరి వరకూ అతణ్ణి తరుముకుంటూ వెళ్లి హతమయ్యేలా చేసిందీ జాగిలమే.

'అమెరికా సైన్యానికి చెందిన జాగిలాలు ఐఎస్ చీఫ్ అబు బకర్ అల్ బాగ్దాదీని తరిమి తరిమి వేటాడాయి. ఆ జాగిలం ఫొటో మీరూ చూడండి' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ జాగిలం ఫొటోను ట్విట్టర్‌లో పంచుకున్నారు. దాంతో ఆ జాగిలం ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. నిజానికి అమెరికా సైన్యంలో జాగిలాల వినియోగం చాలాకాలంగా ఉంది. బిన్ లాడెన్‌ను మట్టుబెట్టిన సమయంలోనూ వీటిని తీసుకెళ్లారు. ఇప్పుడు బాగ్దాదీని అంతమొందించే ఆపరేషన్‌లోనూ జాగిలాలు పాల్గొన్నాయి. చెప్పాలంటే బాగ్దాదీ జాడను పసిగట్టింది జాగిలమే. లేదంటే సొరంగంలో దాక్కుని సైన్యం కంటపడకుండా తప్పించుకునే వాడే. జాగిలం పసిగట్టి తరుముకుంటూ వెళ్లడం వల్లనే, ఏ దిక్కూతోచని స్థితిలో తనను తాను పేల్చుకుని చనిపోయాడు బాగ్దాదీ. ఆ పేలుడులో జాగిలం కూడా గాయపడింది. మొత్తానికి కరడుగట్టిన ఉగ్రనేతను అంతమొందించడంలో పాలుపంచుకున్న ఆ జాగిలం సేవలను ప్రపంచం మొత్తం కొనియాడుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'తన ట్విట్టర్ ఖాతాలో ఆ జాగిలం ఫోటోను షేర్ చేసి 'బ్యూటీఫుల్, టాలెంటెడ్ డాగ్' అని ప్రశంసించారు. ఆ దాడిలో పాల్గొన్న సైన్యం వివరాలు బయటకు పొక్కకుండా ఉండటం కోసం ఆ జాగిలం పేరును వెల్లడించలేదు. అయితే బెల్జియం మలినాయిస్ జాతికి చెందిన శునకంగా భావిస్తున్నారు. అమెరికా సైన్యం ఈ జాతి శునకాలను చాలాకాలంగా వినియోగిస్తోంది. బిన్‌లాడెన్‌ను వేటాడిన సమయంలోనూ నేవీ సీల్స్‌కు సహాయంగా ఈ జాతి శునకమే వెళ్లింది. తాజాగా బాగ్దాదీని హతమార్చేందుకు నిర్వహించిన 'ఆపరేషన్ కెలా ముల్లర్'లో గాయపడిన జాగిలాన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 'గాయపడిన జాగిలానికి చికిత్స జరుగుతోంది. ఆ జాగిలం అద్భుతమైన సేవలు అందించింది. ప్రస్తుతం అది కోలుకుంటోంది' అని జనరల్ మార్క్ మిల్లే అన్నారు.

ఇవి ఎంతో ప్రత్యేకం

బెల్జియం మలినాయిస్ జాతికి చెందిన శునకాలు చాలా ఎనర్జిటిక్‌గా, అగ్రెసివ్‌గా ఉంటాయి. వీటి చెవులు పైకి నిక్కబొడుచుకున్నట్టుగా ఉంటాయి. వీటి జీవితకాలం పన్నెండు నుంచి పదిహేనేళ్లు. మనుషుల కన్నా వీటి ఘ్రాణశక్తి 40 రెట్లు ఎక్కువ. ఆరేడు నెలల వయస్సున్న శునకాలను తీసుకొచ్చి సైన్యావసరాలకు తగిన విధంగా శిక్షణ ఇస్తుంటారు. సైన్యంలో విశిష్ట సేవలందించిన జాగిలాలకు అమెరికన్ ప్రభుత్వం కె-9 మెడల్స్‌ను ప్రకటిస్తుంది. ఆర్మీ జాగిలాలకు అందించే అత్యుత్తమ మెడల్ ఇది. ఇటీవలే సైన్యం నుంచి విరమణ పొందిన నాలుగు జాగిలాలకు ఈ మెడల్స్ ప్రకటించారు.

చూసొద్దామా?

బ్రహ్మ పుత్రష్కర శోభ!





పవిత్రమైన బ్రహ్మపుత్ర నది పుష్కరాలకు సిద్ధమవుతోంది. పుష్కర నదులు పన్నెండు. బృహస్పతి ఒక్కొక్క రాశిలోకి ప్రవేశించినప్పుడు ఒక్కొక్క నదికి పుష్కరం వస్తుంది. ఈసారి ధను రాశిలో బృహస్పతి ప్రవేశించబోతున్నాడు. ఈ సందర్భంగా అస్సాం రాష్ట్రంలోని గువాహటిలో బ్రహ్మపుత్ర పుష్కరాలకు సన్నాహాలు సాగుతున్నాయి.

పురుష నది

సాధారణంగా నదులకు స్త్రీ నామాలు ఉంటాయి. పురుషనామం ఉన్న నదిగా బ్రహ్మపుత్రకు ప్రత్యేకత ఉంది. హిమాలయాల్లో పుట్టిన ఈ నది టిబెట్, భారతదేశం, బంగ్లాదేశ్‌ల మీదుగా సుమారు 2,900 కిలోమీటర్ల మేర ప్రవహించి, బంగాళాఖాతంలో కలుస్తుంది. మన దేశంలో అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలు ఈ నదీ పరివాహకంలో ఉన్నాయి. ఈ ఏడాది పుష్కరాలకు దాదాపు యాభైవేల మంది సాధువులు, మూడు లక్షల పైచిలుకు యాత్రికులు వస్తారని అంచనా. యాత్రికుల్లో దక్షిణాది నుంచి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నట్టు పుష్కర నిర్వాహక కమిటీ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

పుష్కర స్నాన ఘట్టాలు

అస్సాంలోని గువాహటి నగరం మధ్య నుంచి బ్రహ్మపుత్ర నది ప్రవహిస్తోంది. ఆ నదీతీరంలోని వశిష్ఠఘాట్, శుక్రేశ్వర ఘాట్, నూన్‌మతి ప్రాంతంలోని చున్సాలీ ఘాట్, ఉజాన్ బజార్ ఘాట్, ఫ్యాన్సీ బజార్ దగ్గరలోని కచారీ ఘాట్‌లలో పుష్కర యాత్రికుల స్నాన ఘట్టాల ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఎప్పుడు?: నవంబరు 5 నుంచి 16 వరకూ

గువాహటిలో సందర్శించదగిన ఆలయాలు: అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కామాఖ్యా దేవి ఆలయం, వశిష్ఠ ఆలయం, శుక్రేశ్వర్ ఆలయం, భువనేశ్వరీ దేవి ఆలయం, పూర్వ తిరుపతి శ్రీ బాలాజీ ఆలయం

ఎలా వెళ్ళాలి?:

తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలూ, పట్టణాల నుంచి గువాహటికి వీక్లీ, ట్రై వీక్లీ రైళ్ళు ఉన్నాయి. గువాహటిలో విమానాశ్రయం ఉంది. ఇక, బ్రహ్మపుత్రా నది పుష్కరాల కోసం ప్రైవేట్ ఆపరేటర్లు ప్రత్యేక టూర్ ప్యాకేజీలను అందిస్తున్నారు. పుష్కరాలతో పాటు షిల్లాంగ్, కోల్‌కతా పర్యటనలు కూడా ఈ ప్యాకేజీల్లో భాగం. ఆరు రోజుల నుంచి పదకొండు రోజుల వరకూ ఈ టూర్లు ఉంటాయి.

అధ్యయనం

నడిరేయి దాకా మేల్కొంటే..

ఏ టైమ్ అయితేనేమిటి? ఆరేడు గంటలైతే నిద్రిస్తున్నా కదా అనుకుంటారు చాలా మంది. కానీ, లేటుగా పడుకుని సరిపడా నిద్రించే వారిలో కూడా ఎక్కువ మంది టైప్-2 మధుమేహం, కండరాల క్షీణత వంటి సమస్యల బారిన పడుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. ఎండోక్రినాలజీ అండ్ మెటబాలిజం.... క్లినికల్ జర్నల్‌లో ప్రచురితమైన దక్షిణ కొరియా అధ్యయనకారుల వ్యాసం ఒకటి ఈ విషయాన్నే స్పష్టం చేస్తోంది. సాధారణ వేళల్లో నిద్రించి మేలుకునే వారితో పోలిస్తే, లేటుగా పడుకుని లేటుగా లేచే వారిలో ఈ సమస్యలు ఉంటున్నాయి. వీరి అధ్యయనం ప్రకారం, మధ్య వయస్కులు, వృద్ధులు అని కాకుండా యువతలో కూడా లేటు నిద్రతో కొవ్వు, ట్రైగ్లిసరైడ్లు పెరగడం వంటి రుగ్మతలు తలెత్తుతున్నాయి. మొత్తంగా చూస్తే మధుమేహానికి బీజం పడటంతో పాటు, అధిక రక్తపోటు, అధిక షుగర్ నిల్వలు, కొలెస్ట్రాల్ నిల్వలు, గుండె జబ్బులు సమూహంగా వచ్చే మెటబాలిక్ సిండ్రోమ్, కండరాలు క్షీణించే సార్కోపెనియా వంటి సమస్యలు ఇతరులతో పోలిస్తే వీరిలో 3 రెట్లు అధికంగా తలెత్తుతున్నాయి. అయితే స్త్రీలతో పోలిస్తే ఈ తరహా సమస్యలు పురుషుల్లోనే ఎక్కువ. మరో విషయం ఏమిటంటే, జీవన శైలి విషయంలో నిర్ధిష్టంగా ఉండే వాళ్లు కూడా కేవలం లేటు నిద్రకారణంగానే మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్, కండరాల క్షీణత వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. పొగతాగడం, శరీర శ్రమ లేకపోవడం వంటివి కూడా ఉంటే లేటు నిద్రతో వచ్చే సమస్యలు మరింత తీవ్రంగా ఉంటున్నాయని అధ్యయనకారులు చెబుతున్నారు.

న్యూస్‌మేకర్

కెనడాలో మనోడే కింగ్‌మేకర్



జగ్మీత్ సింగ్... భారతీయ మూలాలున్న కెనడా దేశస్థుడు. ఇప్పుడు కెనడా రాజకీయాల్లో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు. అక్కడ జరిగిన ఇటీవలి సాధారణ ఎన్నికల్లో ఆయన నేతృత్వంలోని 'న్యూ డెమోక్రటిక్ పార్టీ' (ఎన్‌డీపీ) 24 సీట్లు గెలుచుకుంది. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో తిరిగి అధికారం చేపట్టాలంటే మరో పార్టీ మద్దతు తప్పనిసరయింది. ఈ సమీకరణాల నేపథ్యంలో జగ్మీత్ ఇప్పుడు అక్కడ కింగ్‌మేకర్‌గా మారారు.

జగ్మీత్ సింగ్ జిమ్మీ ధలివాల్... ఇదీ ఎన్‌డీపీ నేత పూర్తి పేరు. కానీ తన పేరు చివరలోని 'ధలివాల్' కులాన్ని సూచిస్తుండటం ఆయనకు నచ్చలేదు. దీంతో దాన్ని తీసేసి జగ్మీత్ సింగ్‌గానే ప్రపంచానికి చాటుకున్నారు. పంజాబ్‌కు చెందిన ఆయన తల్లిదండ్రులు కెనడాలోని ఒంటారియోలో స్థిరపడ్డారు. అక్కడే పుట్టి పెరిగిన జగ్మీత్ 2001లో సైన్స్ సబ్జెక్ట్‌తో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత యార్క్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ఆయనకు తమ్ముడు గురంటన్, చెల్లి మన్‌జోత్ ఉన్నారు. ప్రస్తుతం ఒంటారియో అసెంబ్లీ సభ్యుడైన గురంటన్ తన అన్నకు రాజకీయాల్లో పూర్తి సహకారం అందిస్తున్నారు. న్యాయశాస్త్రం చదివిన జగ్మీత్ కొంతకాలం క్రిమినల్ డిఫెన్స్ లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు. మానవహక్కులు, సామాజిక అంశాలకు సంబంధించిన పలు కీలక కేసులు వాదించారు. వివిధ న్యాయశాస్త్ర సంస్థలకు పని చేశారు. న్యాయ సంబంధ విషయాలపై ఉచిత సెమినార్లు ఇచ్చారు. సమానత్వంపై గొంతెత్తిన ఆయన స్వలింగ సంపరు, ట్రాన్స్‌జెండర్ల (ఎల్‌జీబీటీక్యూ)కూ మద్దతుగా నిలిచారు. వారి హక్కుల కోసం పోరాడారు.

మొదటి వ్యక్తి ఆయనే...

న్యాయవాదిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న జగ్మీత్ సింగ్... 2011లో రాజకీయల్లోకి ప్రవేశించారు. తాను పుట్టి పెరిగిన ఒంటారియో ప్రావినెన్స్‌లోని బ్రమలో-గోర్-మాల్టన్ నుంచి పోటీ చేశారు. ఆ తరువాత రాజకీయంగా ఆయన గట్టి పునాదులు వేసుకున్నారు. ఎన్‌డీపీలో బలం పెంచుకున్నారు. అనూహ్యంగా 2017లో పార్టీ నాయకుడిగా పగ్గాలు చేపట్టారు. నాయకత్వం కోసం జరిగిన అంతర్గత ఎన్నికల్లో గెలుపొందారు. తద్వారా కెనడాలోని ఓ ప్రధాన రాజకీయ పార్టీకి నేతృత్వం వహిస్తున్న తొలి శ్వేతజాతీయేతర నాయకుడిగా జగ్మీత్ సింగ్ చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం ఆయన దక్షిణ బర్న్‌బే ఎంపీ. అంతేకాదు... ఒంటారియో రాష్ట్ర చట్టసభలో సిక్కుల సంప్రదాయబద్ధమైన తలపాగాతో అడుగుపెట్టిన మొట్టమొదటి వ్యక్తి కూడా ఆయనే!

పార్లమెంట్‌లో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తానని, కెనడియన్ల హక్కుల కోసం పోరాడతానని ఎన్నికల ఫలితాల అనంతరం జగ్మీత్ సింగ్ చెప్పారు. అంతేకాదు... 'కొలువదీరబోయేది మైనారిటీ ప్రభుత్వమే. ట్రూడో దాన్ని గౌరవించి మమ్మల్ని కలుపుకొని పనిచేస్తారని ఆశిస్తున్నాం' అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దీన్నిబట్టి అధికార పార్టీకి తమ అవసరం ఎంతుందో చెప్పకనే చెప్పారు సింగ్.

ఫ్యాషన్ రాజా...

జగ్మీత్ ఫ్యాషన్‌ను బాగా ఫాలో అవుతారు. ఎప్పటికప్పుడు సరికొత్త స్టయిల్ స్టేట్‌మెంట్స్‌తో కెనడా మీడియాను ఆకర్షిస్తుంటారు. 'టొరంటో లైఫ్' మ్యాగజైన్ టాప్ 5 'యంగెస్ట్ రైజింగ్ స్టార్స్' జాబితాలో ఆయన చోటు దక్కించుకున్నారు. 2013లో టాప్ 10 'బెస్ట్ డ్రెస్డ్'గా కవర్ పేజీలపై కనిపించారు. టొరంటోలోని టాప్ 25 స్టయిలిష్ పర్సనాలిటీల జాబితాలో సింగ్ కూడా ఉండటం ఆయనకున్న డ్రెస్సింగ్ సెన్స్‌కు అద్దం పడుతుంది.

సింగ్ గత ఏడాది ఫ్యాషన్ డిజైనర్, పంజాబీ డిజైన్ డ్రెస్సుల 'జంగీరో' సంస్థ సహ వ్యవస్థాపకురాలు అయిన గురుకిరణ్ కౌర్ సిద్ధూను వివాహమాడారు. ఓ రెస్టారెంట్‌లో కౌర్‌కు జగ్మీత్ పెళ్లి ప్రతిపాదన చేశారు. కెనడాలో పెరిగినా మూలాలను మర్చిపోకపోవడం జగ్మీత్‌లోని ప్రత్యేకత. ఆయన తన మాతృభాష పంజాబీతో పాటు ఇంగ్లిష్, హిందీ, ఫ్రెంచ్ అనర్గళంగా మాట్లాడ గలరు.

సీట్లు తగ్గినా...

వాస్తవానికి చిన్న వయసులోనే జగ్మీత్ సింగ్ సారథ్యం వహిస్తున్న ఎన్‌డీపీకి గత ఎన్నికల కన్నా ఈసారి సీట్లు బాగా తగ్గాయి. 2015 ఎన్నికల్లో 44 సీట్లు సాధించిన ఎన్‌డీపీ ప్రస్తుతం 24 స్థానాలకే పరిమితమైంది. అయితే ట్రూడో నాయకత్వంలోని 'లిబరల్ పార్టీ' మొత్తం 338 ఎలక్టోరల్ డిస్ట్రిక్ట్స్‌కు గానూ 157 మాత్రమే గెలుచుకుంది. ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ 121 డిస్ట్రిక్ట్స్‌లో నెగ్గింది. దీంతో ట్రూడోకు ఇతరుల మద్దతుతో మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే జగ్మీత్ సింగ్‌కు కలిసొచ్చింది. సీట్లు తగ్గినా చక్రం తిప్పే స్థానంలో ఉన్న నలభై ఏళ్ల ఈ భారతీయ సంతతి నేత... చిన్న వయసులోనే రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేసుకున్నారు.

అక్కడ 18... ఇక్కడ 13...

భారత్‌లో... అలాగే కెనడాలో సిక్కుల జనాభా శాతం రెండే! కానీ ఇక్కడి కంటే అక్కడే ఎక్కువ మంది సిక్కులు ఎంపీలుగా ఉన్నారు. కెనడా తాజా ఎన్నికల్లో 18 మంది సిక్కులు 'హౌస్ ఆఫ్ కామన్స్'కు ఎన్నికవ్వగా, మన లోక్‌సభలో సిక్కు ఎంపీల సంఖ్య 13 మాత్రమే! వీరిలో 10 మంది పంజాబ్ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

విజ్ఞ

చేసేయండి!

కొంటె బొమ్మ

కావలసినవి
- అట్టపెట్టె
- చెక్కముక్క
- తీగ
- రబ్బరు బ్యాండ్స్
- కాగితం
- కత్తెర
- క్లిప్పులు
- చిన్న ఎలక్ట్రోమాగ్నెట్
- బ్యాటరీలు
- బటన్

ఈ ప్రయోగం చేయాలంటే ఒక ఎలక్ట్రోమాగ్నెట్ కావాలి. ఒక మెత్తని ఇనుప కడ్డీకి ఇన్సులేటెడ్ రాగి తీగను చుట్టి బ్యాటరీకి కలిపి కరెంటు పంపితే అది మాగ్నెట్ అవుతుంది.

ఒక పొడవాటి మేకు లేదా బోల్ట్ తీసుకుని ఇన్సులేటెడ్ రాగి తీగను దాని చుట్టూ చుట్టండి. ఒకసారి మీరు ఒక చివరికి చేరాక మళ్లీ చుట్టుకుంటూ మొదటికి రండి. ఈ పద్ధతి ఎక్కువ సార్లు చేసిన కొద్దీ మాగ్నెట్ బలంగా ఉంటుంది. చివరగా చుట్టింది ఊడిపోకుండా టేపుతో అతికించండి. ఇప్పుడు బొమ్మలో చూపించినట్టుగా చెక్క స్టాండ్ తయారుచేయండి. దానికి ఒకవైపు సాగే తీగముక్కను కలపండి. అట్టతో బొమ్మ చేసి, దాన్ని రబ్బరు బ్యాండ్లతో తీగ ఖాళీగా ఉన్నవైపు వేలాడదీయండి. దాని కాళ్లు, చేతులకు కాగితానికి పెట్టే క్లిప్పులు పెట్టండి. దానివల్ల మాగ్నెట్ ఆకర్షిస్తుంది. ఇప్పుడు మీరు తీగ చివరలను బ్యాటరీలకు కలపగానే కడ్డీకి మాగ్నటిక్ లక్షణాలు వచ్చేసి బొమ్మను తనవైపు లాగుతుంది. అలాగే అది విడిపోగానే బొమ్మ ఎగిరి వెనక్కి వెళుతుంది. వైర్ సర్క్యూట్‌కు పుష్ బటన్ పెట్టి, బటన్ నొక్కడం చేస్తుంటే బొమ్మ ఎగురుతూ ఉంటుంది.

రంగులు వేయండి



సరైన నీడను గుర్తించండి



చుక్కలు కలపండి



డైలీ సుడోకు-179

	3	7			1		4	
9		2		6				
	5	4	2					
	7				2		3	
		1				5		
	8		3				7	
					5	1	9	
				3		4		7
	6		4			8	5	

ఎలా పూరించాలి? ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు - 178 సమాధానం

1	9	3	7	6	8	4	2	5
5	4	6	2	9	3	7	1	8
8	7	2	1	4	5	6	9	3
2	6	7	5	8	9	1	3	4
3	8	9	4	1	7	2	5	6
4	1	5	6	3	2	9	8	7
9	5	4	3	7	1	8	6	2
7	3	1	8	2	6	5	4	9
6	2	8	9	5	4	3	7	1

సుమంత్

గ్యాంగ్‌స్టర్ కామెడీ

గోపీచంద్ 'రణం'లో విలన్ బిజు మీనన్ గుర్తున్నారా? ఆయన హీరోగా నటించిన మలయాళ చిత్రం 'పాదయోట్టం'. గ్యాంగ్‌స్టర్ కామెడీ డ్రామాగా రూపొందింది. కేరళలో గత ఏడాది విడుదలై విజయం సాధించింది. ఇప్పుడీ చిత్రాన్ని తెలుగులో సుమంత్ కథానాయకుడిగా నిర్మాతలు తమ్మినేని జనార్ధనరావు, శర్మ చుక్క రీమేక్ చేస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. డిసెంబర్ 15 నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నారు. విను యజ్ఞ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంతో తెలుగు చిత్రసీమకు ఐమా కథానాయికగా పరిచయం కానున్నారు. ఈ చిత్రానికి సి. రాజ్ కుమార్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత.

కల్యాణ్‌రామ్

'118' కాంబినేషన్

నందమూరి కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై మహేశ్ కోనేరు ఓ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఓ కొత్త తరహా కథతో రూపొందనున్న ఈ సినిమా వివరాలను త్వరలో తెలియజేస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మహేశ్ కోనేరు మాట్లాడుతూ "కల్యాణ్‌రామ్‌గారు మా సంస్థకు '118' చిత్రంతో అద్భుతమైన విజయాన్ని అందించారు. ఇప్పుడు మళ్లీ మా సంస్థలో ఆయన మరో చిత్రం చేయబోతున్నారు. దీపావళికి విజయ్ 'విజిల్'ను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేశాం. భారీ వసూళ్లతో, చక్కటి ప్రేక్షక ఆదరణతో ప్రదర్శింపబడుతోంది" అన్నారు.

భారతీయులకు గర్వకారణం!

-చిరంజీవి

చిరంజీవి, వీణాపాణి

'కళను నమ్ముకొన్న కళాకారుల ప్రతిభకు అవార్డులు, రివార్డులే కొలమానాలు. అవార్డుల్లో అత్యున్నతమైంది గిన్నిస్‌బుక్ అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు' అన్నారు మెగాస్టార్ చిరంజీవి. మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా ఇటీవల లండన్‌లోని భవన్స్ ప్రాంగణంలో సంగీత వేడుక జరిగింది. అందులో సంగీతంలోని విశిష్టమైన 72 మేళకర్త రాగాలను ఏకధాటిగా 61 గంటల 20 నిముషాల పాటు వీణావాదన చేసి గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించుకొన్నారు సంగీత దర్శకుడు వీణాపాణి. ఈ విషయం తెలిసి ఆయన్ని ఇంటికి ఆహ్వానించి సత్కరించారు చిరంజీవి. ఆయన మాట్లాడుతూ 'ఇంత గొప్ప గౌరవం దక్కడం తెలుగు వారు సహా భారతీయులందరి అదృష్టం. ఇటువంటి కళాకారులను వ్యక్తిగతంగా, వృత్తిగతంగా గౌరవించడం మన తెలుగు చిత్రపరిశ్రమకు గర్వకారణం' అన్నారు. తెలుగువాడు ఇంతటి ఘనకీర్తిని సాధించడం గొప్ప విషయమని అల్లు అరవింద్ అన్నారు. ఈ అవార్డును మహాత్మాగాంధీకి అంకితం ఇస్తున్నట్లు వీణాపాణి వెల్లడించారు.

శ్రద్ధా దాస్

విలన్‌గా నిర్మాత తనయుడు

సూపర్‌గుడ్ ఫిల్మ్స్ అధినేత ఆర్.బి. చౌదరి తనయుడు, హీరో జీవా సోదరుడు రమేశ్ మెయిన్ విలన్‌గా నటిస్తున్న చిత్రం 'నిరీక్షణ'. సాయి రోనక్, ఎనా సహా జంటగా టేక్ ఓకే క్రియేషన్స్ పతాకంపై పి. రాజన్ నిర్మిస్తున్న చిత్రమిది. వంశీకృష్ణ మళ్ళ దర్శకుడు. చిత్రీకరణ చివరి దశలో ఉంది. దీపావళి సందర్భంగా సినిమా ఫస్ట్ లుక్, ప్రమోషనల్ సాంగ్ 'రాక్షస...' విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న చిత్రమిది. హీరోగా పేరు తెచ్చుకున్న రమేశ్, విలన్‌గా అద్భుతంగా నటించారు. 'రాక్షస...' పాటకు మంచి స్పందన లభిస్తోంది" అన్నారు. శ్రద్ధా దాస్, సన ప్రత్యేక పాత్రల్లో, బ్రహ్మాజీ, 'ప్రభాస్' శ్రీను, అజయ్ ఘోష్ ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి 'మంత్ర' ఆనంద్ సంగీత దర్శకుడు. చంద్రబోస్ గేయ రచయిత.

అమలా పాల్

బర్త్‌డే@బాలి

అమలా పాల్ పుట్టినరోజు అక్టోబర్ 26న. ఈ ఏడాది పుట్టినరోజుకు ఐదు రోజుల ముందే ఇండోనేషియాలో బాలికి వెళ్లారామె. అక్కడ ప్రకృతిని ఆస్వాదిస్తూ బర్త్‌డే సెలబ్రేట్ చేసుకున్నారు. "నా 27వ సంవత్సరంలో చివరి సాయంత్రాన్ని, అందమైన సూర్యాస్తమయాన్ని చూస్తూ గడిపాను" అని ఈ నెల 25వ తేదీన ఏం చేసిందీ అమలా పాల్ సోషల్ మీడియాలో తెలిపారు. పుట్టినరోజున తనకిష్టమైన పింక్ కలర్ డ్రస్ వేసుకున్నానని ఆమె చెప్పారు. "సూర్యుడు, సముద్రం, నేను... నాకిష్టమైన డ్రస్ వేసుకోవడం... సంతోషం అంటే ఇదే. బెస్ట్ బర్త్‌డే" అని అమలా పాల్ అన్నారు. సముద్రపు ఒడ్డున ఊయల ఊగుతున్న ఫొటోనూ పోస్ట్ చేస్తూ... పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ థ్యాంక్స్ చెప్పారు.

రమణతేజ, ఉష, శంకర్‌ప్రసాద్

ప్రశ్నించే అశ్వద్ధామ

నాగశౌర్య కథానాయకుడిగా సొంత నిర్మాణ సంస్థ ఐరా క్రియేషన్స్ నిర్మిస్తున్న మూడో సినిమాకు 'అశ్వద్ధామ' టైటిల్ ఖరారు చేశారు. మెహరీన్ కథానాయిక. రమణ తేజ దర్శకుడు. శంకర్ ప్రసాద్ సమర్పణలో ఉషా ముల్పూరి నిర్మిస్తున్నారు. దీపావళి సందర్భంగా టైటిల్ లోగోను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "మహాభారతంలో అశ్వద్ధామ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రశ్నించడం తన లక్షణం. ఆ పాయింట్ ఆధారంగా ఈ సినిమా చేస్తున్నాం. శౌర్యాకు కొత్త పాత్ర ఇది" అని అన్నారు. ఉషా మాట్లాడుతూ "ఈ చిత్రానికి శౌర్య కథ అందించాడు. తను ఎప్పుడూ చెయ్యని పాత్ర ఇది. దర్శకుడు వందశాతం న్యాయం చేస్తాడు. అన్ను అరిపు ఆధ్వర్యంలో తెరకెక్కిన పోరాట ఘట్టాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. యాక్షన్ సన్నివేశాల కోసం చాలా కష్టపడ్డాం" అని చెప్పారు. "ఓ పాట మినహా చిత్రీకరణ పూర్తయింది. ఆ పాటను చిక్ మంగళూరులో తెరకెక్కిస్తాం. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తాం" అని సమర్పకుడు శంకర్ ప్రసాద్ అన్నారు.

పక్కా మాస్ మసాలా...

రాజ్, షాలు

రాజ్, షాలు జంటగా ఆది అరవల దర్శకత్వంలో కావలి రాజు నిర్మించిన 'రణస్థలం' చిత్రం ట్రైలర్‌ను పూరి జగన్నాథ్ మంగళవారం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ "ఆది నా దగ్గర చాలా సినిమాలకు పని చేశాడు. మంచి కథతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉంది" అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "చక్కని ప్రేమకథతో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉంటుంది" అని తెలిపారు. కెమెరామెన్ ప్రభాకర్ పనితనం, రాజ కిరణ్ సంగీతం సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయి. నవంబర్ చివర్లో సినిమాను విడుదల చేస్తాం" అని నిర్మాత అన్నారు.

మేఘనా రాజ్

జిందా గ్యాంగ్ ఏం చేసింది?

దేవరాజ్, మేఘనా రాజ్ కీలక పాత్రధారులుగా కన్నడంలో విజయవంతమైన 'జిందా' సినిమా తెలుగులో 'జిందా గ్యాంగ్' టైటిల్‌తో విడుదల కానుంది. సంజయ్ మహేశ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్.మంజు తెలుగులో అనువదించి నవంబర్ 1న విడుదల చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ "జిందా అనే దొంగల గ్యాంగ్‌లో చదువుపై ఆసక్తి ఉన్న ఓ వ్యక్తిని చదివించడం వల్ల ఆ గ్యాంగ్ ఎలాంటి పరిణామాలు ఎదుర్కొంది అన్నది సినిమా. ఇందులో చక్కని ప్రేమకథ, యాక్షన్ ఉన్నాయి" అని చెప్పారు.

ఇస్రోలో శాస్త్రవేత్త అవుతారా?

అంతరిక్ష రంగంలో అకాశమే హద్దుగా విజయ పరంపరను కొనసాగిస్తున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో కెరీర్ ప్రారంభించే చక్కని అవకాశం ముంగిట నిలిచింది. గ్రూప్-ఎ కేటగిరీలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ హోదా ఉండే సైంటిస్ట్ / ఇంజనీర్ ఉద్యోగాల భర్తీ కోసం ఇస్రో నుంచి నోటిఫికేషన్ వెలువడింది. సుస్థిర భవిష్యత్ అనే కక్ష్య దిశగా అడుగులు వేయడానికి రాకెట్‌లా ఉపయోగపడే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే అత్యుత్తమ సంస్థలో చక్కని కెరీర్ సొంతమవుతుంది. ఇందుకు సంబంధించిన వివరాలను తెలుసుకుందాం..

ఇస్రో ప్రస్తుత నోటిఫికేషన్ ద్వారా 327 సైంటిస్ట్ / ఇంజనీర్ ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. ఇందులో పలు బ్రాంచీలు ఉన్నాయి. బ్రాంచీల వారీగా ఖాళీల వివరాలు.. ఎలక్ట్రానిక్స్ - 131, మెకానికల్ - 135, కంప్యూటర్ సైన్స్ - 58, ఆటామనస్ బాడీ (ఎలక్ట్రానిక్స్) - 3. ఈ ఉద్యోగాల భర్తీలో ఈడబ్ల్యూఎస్ కోటా కూడా ఉంటుంది.

- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సంబంధిత బ్రాంచీల్లో 65 శాతం మార్కులు లేదా 6.84 సీజీపీఏతో బీఈ / బీటెక్.
- **వయసు:** 2019 నవంబరు 4 నాటికి 35 సంవత్సరాలు. రిజర్వ్‌డ్ అభ్యర్థులకు నిబంధనల మేరకు వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఎంపిక విధానంలో రెండు దశలు ఉంటాయి. మొదటి దశలో రాత పరీక్ష ఉంటుంది. రెండో దశలో ఇంటర్వ్యూను నిర్వహిస్తారు.
- **రాత పరీక్ష:** వచ్చిన దరఖాస్తుల్లోంచి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను రాత పరీక్ష కోసం షార్ట్‌లిస్ట్ చేస్తారు. షార్ట్‌లిస్ట్ జాబితాలో చోటు లభించిన వారికి డిసెంబరు చివరి వారంలో ఈ-మెయిల్ ద్వారా కాల్ లెటర్ పంపిస్తారు. రాత పరీక్షలో 80 ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు ఇస్తారు. అన్ని ప్రశ్నలకూ సమాన మార్కులు. రాత పరీక్ష కోసం సిలబస్ అంటూ ప్రత్యేకంగా పేర్కొనలేదు. ఇందుకు గతంలో నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ప్రామాణికంగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇస్రో వెబ్‌సైట్ నుంచి ఈ ప్రశ్నపత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ హాజరుకు సంబంధించిన వివరాలను సదరు అభ్యర్థులకు ఈ-మెయిల్ ద్వారా పంపిస్తారు. ఇంటర్వ్యూలో కనీసం 60 శాతం మార్కులు సాధించిన అభ్యర్థుల్లోంచి మెరిట్ ప్రకారం పోస్టులు కేటాయిస్తారు. రాత పరీక్ష కేవలం స్క్రీనింగ్ కోసమే. అందులో సాధించిన మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.

వేతనం, పోస్టింగ్

ఎంపికయిన వారికి దేశంలోని ఇస్రో సెంటర్స్ / యూనిట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ పరిధిలోని సంస్థలో ఎక్కడైనా పోస్టింగ్ ఇవ్వొచ్చు. ఈ పోస్టులకు ఎంపికయిన వారికి ప్రారంభంలో రూ. 56,100 మూల వేతనం లభిస్తుంది. దీనికి అలవెన్సులు అదనం. పెన్షన్ స్కీం సౌకర్యం కూడా ఉంటుంది.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.100 (మహిళలు, ఎస్సీ / ఎస్టీ, ఎక్స్-సర్వీస్‌మెన్, దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు)
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 4, 2019
- రాత పరీక్ష తేదీ: జనవరి 12, 2020
- పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, చండీగఢ్, గౌహతి, కోల్‌కతా, లక్నో, ముంబై, న్యూఢిల్లీ, తిరువనంతపురం.
- వెబ్‌సైట్: www.isro.gov.in/careers



SI, PC, GROUP-II
143 SI, 2119 PC ఉద్యోగాలు సాధించిన సంస్థ
త్వరలో TS 15 వేలు, AP 17 వేలకు నోటిఫికేషన్స్
Fee: PC- 8,000/- SI- 12,000/-
తెల్ల రేషన్ కార్డు వారికి 6,000/- మాత్రమే
రాజధాని ఇనిస్టిట్యూట్ దిల్‌సుఖ్‌నగర్, HYD 9959430501 9885361057

ఫీల్డ్ ఇంజనీర్

ఖాళీలు 28

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్) - గురుగ్రామ్ (హరియాణా), ఒప్పంద ప్రాతిపదికన ఫీల్డ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలు: ఎలక్ట్రికల్, సివిల్.
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ / బీటెక్
- దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 31, 2019.
- వెబ్‌సైట్: webapps.powergrid.in

నర్సింగ్ ఆఫీసర్

ఖాళీలు 84

పోస్టుగ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్) - చండీగఢ్, పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- పోస్టుల వారీగా ఖాళీలు: పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ - 2, నర్సింగ్ ఆఫీసర్ - 78, అసిస్టెంట్ డైటీషియన్ - 3, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 22, 2019.
- వెబ్‌సైట్: http://pgimer.edu.in

సైంటిఫిక్ ఆఫీసర్

ఖాళీలు 67

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ), పలు పోస్టుల భర్తీకి దరఖాస్తుల కోరుతోంది. వివరాలు..

- పోస్టులు: కంపెనీ ప్రాసెక్యూటర్, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్, డైరెక్టర్, స్పెషలిస్ట్
- అర్హత: సంబధిత సబ్జెక్టుల్లో డిప్లొమా / డిగ్రీ / ఎంబీబీఎస్ / ఎండీ / పీజీ, అనుభవం.
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 14, 2019.
- వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

టెక్నికల్ అసిస్టెంట్

ఖాళీలు 53

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- పోస్టులు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ కమర్షియల్ అసిస్టెంట్, స్టోర్ కీపర్, వెల్డర్ కమ్ ఫిట్టర్, ఫిట్టర్, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అకౌంటెంట్.
- అర్హత: పదో తరగతి, సంబంధిత ట్రేడ్ / సబ్జెక్టులో ఐటీఐ, ఇంజనీరింగ్ డిప్లొమా, గ్రాడ్యుయేషన్, అనుభవం.
- ఎంపిక విధానం: రాత పరీక్ష ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 18, 2019.
- వెబ్‌సైట్: cochinshipyard.com/

టెక్నీషియన్

ఖాళీలు 52

ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్‌కోర్ లిమిటెడ్ (ఫ్యాక్ట్), పలుపోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్ - 24, టెక్నీషియన్ - 28.
- విభాగాలు: ప్రొడక్షన్, ఇనుస్ట్రుమెంటేషన్, ఫైర్ అండ్ సేఫ్టీ, థర్మల్ ఎలక్ట్రికల్, థర్మల్ మెకానికల్, క్వాలిటీ ఎస్యూరెన్స్.
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఎస్సీ డిగ్రీ, ఇంజనీరింగ్, అనుభవం.
- వయసు: అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు-35 ఏళ్లు, టెక్నీషియన్ పోస్టులకు-37 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక విధానం: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 13, 2019.
- వెబ్‌సైట్: http://fact.co.in/

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ అప్రెంటీస్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. వివరాలు..

- టెక్నిషియన్ అప్రెంటీస్ విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా
- ట్రేడ్ అప్రెంటీస్ విభాగాలు: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, మెషీనిస్ట్
- అర్హత: రెగ్యులర్ విధానంలో ఐటీఐ ఉత్తీర్ణత

అకౌంటెంట్

- అర్హత: 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 26, 2019
- వెబ్‌సైట్: www.iocl.com

అప్రెంటీస్

ఖాళీలు 142

నావల్ షిప్ రిపేర్ యార్డ్ అప్రెంటీస్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్ / పదో తరగతి, 65 శాతం మార్కులతో ఐటీఐ ఉత్తీర్ణత.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 1, 2019
- వెబ్‌సైట్: https://apprenticeship.gov.in

జూనియర్ రీసెర్చ్ ఫెలో

ఖాళీలు 15

డీఆర్‌డీఓ - డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోఎనర్జీ రీసెర్చ్ (డీఐబీఈఆర్) - నైనిటాల్ (ఉత్తరాఖండ్) పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టుల వారీగా ఖాళీలు: జూనియర్ రీసెర్చ్ ఫెలో - 13, రీసెర్చ్ అసోసియేట్ - 2.
- విభాగాలు: అగ్రికల్చరల్ సైన్స్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బోటనీ, కెమిస్ట్రీ, రెన్యువబుల్ ఎనర్జీ.
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ.
- వయసు: జేఆర్ఎఫ్ - 28 ఏళ్లు, రీసెర్చ్ అసోసియేట్ - 35 ఏళ్లు మించకూడదు.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 15, 2020
- వెబ్‌సైట్: https://drdo.gov.in/

స్పెషలిస్టులు

ఖాళీలు 94

హైదరాబాద్, సనత్‌నగర్‌లోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- ఉద్యోగాలు: బోధనా సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ స్పెషలిస్టులు, సీనియర్ రెసిడెంట్లు, జూనియర్ రెసిడెంట్లు
- విభాగాలు: బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, జనరల్ మెడిసిన్, రేడియాలజీ, కార్డియాలజీ తదితరాలు.
- అర్హత: పీజీ డిప్లొమా / ఎమ్మెస్సీ / డీఎం / ఎంసీహెచ్ / ఎండీ / ఎంఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఇంటర్వ్యూ తేదీలు: అక్టోబరు 31 - నవంబరు 19
- వెబ్‌సైట్: www.esic.nic.in

టీచింగ్

ఖాళీలు 63

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - రాయ్‌పూర్ (చత్తీస్‌గఢ్), పలు టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టుల వారీగా ఖాళీలు: ప్రొఫెసర్ - 10, అసోసియేట్ ప్రొఫెసర్ - 16, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 37.
- విభాగాలు: అప్లయిడ్ జియాలజీ, ఆర్కిటెక్చర్, బయోమెడికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్, తదితరాలు.
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ / బీటెక్ / ఎంఈ / ఎంటెక్, పీహెచ్‌డీ, టీచింగ్ అనుభవం.
- దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 15, 2019.
- దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేదీ: నవంబరు 25, 2019.
- వెబ్‌సైట్: http://nitrr.ac.in/

సాంకేతిక రంగంలో.. సాటిలేని కొలువులు

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో చోటుచేసుకుంటున్న ఆవిష్కరణల ఫలితంగా వస్తున్న మార్పులు ఎన్నో అవకాశాలకు వారధిగా నిలుస్తున్నాయి. అదే సమయంలో ఆటోమేషన్ కారణంగా ఐటీ రంగంలో ఉద్యోగాలు పోతాయనే వాదనలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి నూతన ఆవిష్కరణలతో ఎన్నో కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ సర్వీస్‌లను అందించడంలో మన దేశానికి ప్రపంచంలో మంచి పేరు ఉంది. సాంకేతిక మార్పులను తమకు అనుకూలంగా మలుచుకోవడంలో భారతీయ కంపెనీలు ఎప్పుడూ ముందుంటాయి. అంతేకాకుండా ఉద్యోగాల కల్పనకు ఈ మార్పులను వినియోగించుకుంటాయి. ఈ నేపథ్యంలో టెక్నాలజీ రంగంలో అందుబాటులోకి వస్తున్న సరికొత్త ఉద్యోగాలపై విశ్లేషణ...

భవిష్యత్‌లో జరిగే ప్రతి ఆవిష్కరణ ఇంటర్నెట్ కేంద్రంగానే ఉండబోతోంది. ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ప్రొడక్ట్ బ్రాండింగ్, వ్యాపార నిర్వహణ వంటి అన్ని కార్యకలాపాలకు ఆన్‌లైన్ మాధ్యమాలే ఆధారంగా నిలుస్తున్నాయి. దీంతో టెక్నాలజీ రంగంలో కొత్త అవకాశాలు ముంగిట నిలుస్తున్నాయి.

డేటా సైంటిస్ట్

భవిష్యత్‌లో ప్రతి కంపెనీకి డేటా మైనర్స్ తప్పనిసరి. ఎందుకంటే చేసే వ్యాపారం లేదా అందించే సేవలకు సంబంధించి ఆయా సంస్థలకు విశ్లేషణాత్మక సమాచారాన్ని అందజేసే బాధ్యత డేటా సైంటిస్ట్‌లదే. ఉదాహరణకు ఒక వస్తువును తీసుకుంటే దాని లక్షిత వినియోగదారులు ఎవరు? వారి వయోవర్గం? ఎంత వ్యాపారం జరుగుతుంది? వినియోగదారుల స్పందన? మార్కెట్ పరిస్థితులు? వంటి అంశాలను విశ్లేషణాత్మకంగా గణాంకాలతో సహా వివరించడానికి డేటా సైంటిస్ట్‌లు అవసరం. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో డేటా సైంటిస్ట్, బిగ్ డేటా నిపుణులకు మంచి డిమాండ్ ఉంటుంది. ఈ రంగంలో ప్రవేశించాలనుకునే వారికి కావాల్సిన స్కిల్స్: ప్రాబ్లమ్ సాల్వింగ్, స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, విజువలైజేషన్, కమ్యూనికేషన్.

ఫుల్‌స్టాక్ ప్రోగ్రామర్లు

ప్రస్తుతం చాలా కంపెనీలు టెస్టింగ్, బిజినెస్ అనలిస్ట్ విభాగాలకు సంబంధించి ఆయా నిపుణులు ఉన్నప్పటికీ.. ఫుల్‌స్టాక్ ప్రోగ్రామర్స్‌ను రిక్రూట్ చేసుకుంటున్నాయి. హార్డ్‌వేర్, ఫ్రంట్ ఎండ్, బ్యాక్ ఎండ్, సర్వర్స్, డేటా బేస్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇలా ప్రతి విభాగంలో పరిజ్ఞానం ఉన్న వ్యక్తినే ఫుల్‌స్టాక్ ప్రోగ్రామర్‌గా వ్యవహరిస్తారు. వీరికి ఉండాల్సిన నైపుణ్యాలు: హెచ్‌టీఎంఎల్ / సీఎస్ఎస్, వెబ్ అప్లికేషన్ ఆర్కిటెక్చర్, ఆల్గారిథమ్స్, డేటా స్ట్రక్చర్స్, బ్యాక్‌ఎండ్ లాంగ్వేజెస్ (ఎస్క్యూఎల్, జావా స్క్రిప్ట్ వంటివి).

ఐటీ ఆర్కిటెక్ట్

కంపెనీల అవసరాలకు అనుగుణంగా ఐటీ సిస్టమ్స్‌ను డిజైన్ చేసే వ్యక్తి ఐటీ ఆర్కిటెక్ట్. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వ్యవస్థకు సంబంధించిన అన్ని వ్యవహారాలకు ఇతనే బాధ్యుడు. ఈ రంగంలో ప్రవేశించాలనుకునే వారికి కావాల్సిన స్కిల్స్: ప్రోగ్రామింగ్ స్కిల్స్, డిజైన్, అనలిటికల్ నైపుణ్యాలు, పీపుల్ మేనేజ్‌మెంట్ స్కిల్స్.

సర్క్యూట్ డిజైన్ స్పెషలిస్ట్

ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అన్నీ బ్యాటరీ ఆధారంగా పని చేస్తున్నాయి. దీంతో అధిక కాలం మన్నేలా రూపొందే ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ లేదా 3డి డిజైన్ సర్క్యూట్ బోర్డ్ భారీగా అవసరమవుతున్నాయి. ఈ క్రమంలో కంపెనీలు సర్క్యూట్స్ బోర్డ్ లేదా చిప్స్, సెన్సార్స్‌తో కూడిన మల్టీ పర్పస్ సర్క్యూట్ బోర్డ్‌ను డెవలప్ చేసే నిపుణులను పెద్ద ఎత్తున నియమించుకుంటున్నాయి.

ఫ్రంట్ ఎండ్ ఇంజనీర్లు

వెబ్‌సైట్లు యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడటమే ఫ్రంట్ ఎండ్ ఇంజనీర్స్ బాధ్యత. ఉండాల్సిన నైపుణ్యాలు: హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జేఎస్ స్ట్రక్చర్, ప్రోటో టైపింగ్, ఎస్ఈఓ (సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్).

సెక్యూరిటీ ఇంజనీర్లు

ఐటీ రంగం ఎంత అభివృద్ధి సాధించినప్పటికీ భద్రత పరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుంది. దీంతో కంపెనీలు హ్యాకింగ్ నుంచి తమ సర్వర్లను కాపాడుకోవడానికి సెక్యూరిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు పెద్దపీట వేస్తున్నాయి. ఈ క్రమంలోనే సెక్యూరిటీ ఇంజనీర్స్, సెక్యూరిటీ డెవలపర్స్, నెట్‌వర్క్ సెక్యూరిటీ ప్రోగ్రామర్స్‌కు లక్షల్లో వేతనాలు చెల్లించి మరీ నియమించుకుంటున్నాయి. ఈ రంగంలో ప్రవేశించాలనుకునే వారికి కావల్సిన స్కిల్స్: ప్రాబ్లమ్ సాల్వింగ్, అనలిటికల్, జట్టుగా పని చేసే స్వభావం, సిస్కో సర్టిఫికేషన్స్.

క్యూఏ ఇంజనీర్లు

సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్‌ను టెస్ట్ చేయడానికి క్యూఏ ఇంజనీర్స్ సహాయకారిగా ఉంటారు. దాంతో ప్రతి ఐటీ సంస్థకు క్యూఏ ఇంజనీర్స్ సేవలు తప్పనిసరి. ఈ రంగంలో ప్రవేశించాలనుకునే వారికి కావాల్సిన స్కిల్స్: ఇంజనీరింగ్, టెక్నాలజీ, వెర్బల్ - రిటెన్ కమ్యూనికేషన్, రీజనింగ్.

ఎథికల్ హ్యాకర్లు

ఎథికల్ హ్యాకర్స్ లీగల్‌గానే వెబ్‌సైట్స్‌ను హ్యాక్ చేస్తుంటారు. ఇందుకు వారికి కొన్ని కంపెనీలు వేతనాలు కూడా చెల్లిస్తాయి. ఆన్‌లైన్ సెక్యూరిటీ సిస్టమ్‌లోని లోపాల ఆధారంగా కోడ్స్‌ను బ్రేక్‌ప్ చేయడం ద్వారా హ్యాకింగ్ చేయడం ఈ రోజుల్లో సర్వసాధారణమైంది. ఈ నేపథ్యంలో కంపెనీలు తమ ఆన్‌లైన్ లోపాలను తెలుసుకోవడానికి డబ్బులిచ్చి మరీ ఎథికల్ హ్యాకర్స్ ద్వారా వెబ్‌సైట్స్‌ను హ్యాకింగ్ చేయించుకుంటాయి. తద్వారా ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని సరిదిద్దుకుంటున్నాయి. కావాల్సిన స్కిల్స్: ప్రోగ్రామింగ్, నెట్‌వర్కింగ్, ఎస్క్యూఎల్.

నెట్‌వర్క్ ఇంజనీర్లు

ఒక కంపెనీ లేదా సంస్థ అంతర్గతంగా వినియోగించే అన్ని రకాల నెట్‌వర్క్‌లకు సంబంధించిన వ్యవహారాలను నెట్‌వర్క్ ఇంజనీర్స్ పర్యవేక్షిస్తారు. ఉదాహరణకు ఒక సంస్థలోని లోకల్ ఏరియా నెట్‌వర్క్, వైడ్ ఏరియా నెట్‌వర్క్, ఇంటర్నెట్ వంటి నెట్‌వర్క్‌ల పనితీరు సాఫీగా ఉండేలా చూడటం, ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించడం, అవసరాలకు అనుగుణంగా లోకల్ నెట్‌వర్క్‌ను రూపొందించడం వంటివి నెట్‌వర్క్ ఇంజనీర్స్ విధులు. ఉండాల్సిన నైపుణ్యాలు: అప్లికేషన్ ఫ్లోస్, సైబర్ సెక్యూరిటీ, ఎస్‌డీ-డబ్ల్యూఏఎన్, డీఎన్ఎస్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆటోమేషన్.

మొబైల్ / యాప్ డెవలపర్స్: ప్రస్తుతం ప్రతి కంపెనీ లేదా వ్యాపార నిర్వహణ సంస్థకు మొబైల్ లేదా యాప్ ద్వారా సేవలు అందించడం తప్పనిసరిగా మారింది. ఆయా సంస్థల అవసరాలను అనుసరించి సంబంధిత యాప్స్ / మొబైల్ అప్లికేషన్స్ డెవలప్ చేయడం మొబైల్ / యాప్ డెవలపర్స్ బాధ్యత. వ్యాపార, వాణిజ్య రంగాల్లో యాప్స్ / మొబైల్ అప్లికేషన్స్ వినియోగం పెరుగుతున్న క్రమంలో వాటిని రూపొందించే నిపుణులకు మంచి డిమాండ్ ఉంటోంది. ఉండాల్సిన నైపుణ్యాలు: యూఐ డిజైన్, ఎగైల్ మెథడాలజీస్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ప్రోగ్రామింగ్, క్రాస్ ప్లాట్‌ఫామ్ డెవలప్‌మెంట్.

మేక్ మై ట్రిప్, గో ఐబీబో, ఓయోపై సీసీఐ విచారణ

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ప్రయాణ సేవల సంస్థలు మేక్ మై ట్రిప్(ఎంఎంటీ), గో ఐబీబో(గో), హాస్పిటాలిటీ సేవల సంస్థ ఓయోపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) విచారణకు ఆదేశించింది. ఈ సంస్థలన్నీ వ్యాపారంలో తప్పుడు పద్ధతుల్ని అవలంబిస్తున్నాయంటూ ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌హెచ్‌ఆర్‌ఏఐ) చేసిన ఫిర్యాదు మేరకు ఈ ఆదేశాలను జారీ చేసింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ సంస్థలు నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలిందంటూ 26పేజీల ఆదేశాన్ని సీసీఐ జారీ చేసింది. కాంపిటీషన్ చట్టంలోని 3(4) సెక్షన్ నిబంధనల్ని ఎఎంటీ-గో, ఓయో ఉల్లంఘించాయని పేర్కొంది. మార్కెట్‌లోని తన ఆధిపత్య స్థానాన్ని ఎంఎంటీ-గో దుర్వినియోగపరిచినట్లు అనుమానాలున్నాయని తెలిపింది.

ఆర్థిక మందగమనం తాత్కాలికమే

మోదీ సంసర్కణలతో మళ్లీ పరుగులు

సౌదీలో ముకేశ్ అంబానీ

రియాద్ : ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న మందగమనం తాత్కాలికమేనని ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ అన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న సంస్కరణలు, చర్యలతో ఆర్థిక వ్యవస్థ త్వరలోనే మళ్లీ పరుగులు తీస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సౌదీ అరేబియాలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సులో ఆయ న ఈ అభిప్రాయం ప్రకటించారు. . 'అవును, ఇటీవల భారత ఆర్థిక వృద్ధిరేటు కొద్దిగా మందగించింది. అయితే ఇది తాత్కాలికమేనన్నది నా అభిప్రాయం' అని అంబానీ అన్నారు. పెట్టుబడులు, వినియోగం, డిమాండ్ పడిపోవడంతో ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత జీడీపి వృద్ధి రేటు గత ఆరేళ్లలో ఎన్నడూ లేని విధంగా అయిదు శాతానికి పడిపోయింది. దీంతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఉన్న పేరూ పోయింది. దీనికి తోడు ఇటీవల ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను మరింత తగ్గించాయి. దీంతో వృద్ధిరేటును మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఇటీవల కంపెనీలపై ఆదాయ పన్ను రేటు తగ్గించడంతో పాటు అనేక చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ముకేశ్ అంబానీ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం.

నాయకత్వాలే పెద్ద బలం

ప్రస్తుతం బలమైన నాయకత్వాల పాలనలో ఉండడమే భారత్, సౌదీ అరేబియాల ప్రధాన బలమని అంబానీ చెప్పారు. టెక్నాలజీ, జనాభాలో ఎక్కువ మంది పని చేసే యువకులు కావడమూ రెండు దేశాలకు కలిసొచ్చే అంశాలన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ రిఫైనింగ్, పెట్రో రసాయనాల వ్యాపారంలో 20 శాతం వాటా తీసుకునేందుకు సౌదీ ఆరామ్‌కో కంపెనీ ఇటీవల అంగీకరించింది. దీనిపై మరిన్ని చర్చలు జరిపేందుకు ముకేశ్ అంబానీ సౌది అరేబియాలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సుకు హాజరయ్యారని భావిస్తున్నారు.

జ్వరం మాత్రలిక కిరాణా షాపులోనే!

- నిబంధనలు సడలించే యోచనలో ప్రభుత్వం

న్యూఢిల్లీ: ఎలాంటి మాత్ర కావాలన్నా మెడికల్ షాపునకు వెళ్లాల్సిందే. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఔషధాలను ప్రభుత్వ గుర్తింపు కలిగిన మెడికల్ షాపుల్లో తప్ప మరెక్కడా విక్రయించడానికి వీల్లేదు. ఈ నిబంధనల కారణంగా గ్రామాల్లో, ముఖ్యంగా మందుల దుకాణం లేని మారుమూల ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులెదుర్కోవాల్సి వస్తోంది. ఈ దృష్ట్యా ప్రభుత్వం నిబంధనలను సడలించాలని యోచిస్తోంది. తలనొప్పి, జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ అస్వస్థతలను తగ్గించే మాత్రలను స్థానిక రిటైల్ షాపుల్లోనే విక్రయించేందుకు అనుమతించాలని భావిస్తోంది. రిటైల్ షాపుల్లో విక్రయించేందుకు అనుమతించే మందులపై వాటిని ఎంత మోతాదులో వేసుకోవాలి..? వాటి దుష్ప్రభావాలు వంటి సమాచారాన్ని స్థానిక భాషలో ముద్రించనున్నారు. నిబంధనల సడలింపు నిమిత్తం డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ యాక్ట్ ఫర్ ఓవర్ ది కౌంటర్ (ఓటీసీ)లో కొత్త షెడ్యూలును చేర్చే అవకాశం ఉంది.

పెద్ద నోట్ల రద్దు.. ఓ విపత్తు!

- సరిగా అమలు చేయలేదు..
- రద్దుకు ముందే కొత్త కరెన్సీతో సిద్ధంగా ఉండాల్సింది..
- ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రంగరాజన్

బెంగళూరు: పెద్ద నోట్ల రద్దును ప్రభుత్వం సరిగా అమలు చేయలేకపోయిందని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ సీ రంగరాజన్ అభిప్రాయపడ్డారు. నోట్ల రద్దు ప్రక్రియ నిర్వహణను ఘోర తప్పిదంగా ఆయన అభివర్ణించారు. "నోట్ల రద్దుకు ముందే కొత్త కరెన్సీతో సిద్ధంగా ఉండి ఉంటే ఏ సమస్యా ఉండేది కాదు. రద్దు చేసిన నోట్లను ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్ చేయాల్సి రావడం, వాటికి బదులు కొత్త కరెన్సీని పొందే అవకాశం లేకపోవడం వల్లే పలు సమస్యలు తలెత్తాయి. తత్ఫలితంగా అల్పాదాయ వర్గాల్లో భారీ సంఖ్యలో ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. పెద్ద నోట్ల రద్దుతో నల్లధనానికి అడ్డుకట్ట పడుతుందా లేదా తర్వాత విషయం. కాని ఆ ప్రక్రియ నిర్వహణ తీరు పూర్తిగా తప్పిదమే. నా దృష్టిలో ఇదొక విపత్తు" అని రంగరాజన్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై ఆయన అభిప్రాయాలు..

జీడీపీ

స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) విషయంలో ప్రధానంగా రెండు అంశాలను చూడాలి. జాతీయ ఆదాయ గణన విధానం ఒకటైతే.. మార్కెట్ నుంచి సేకరించే డేటా గణనకు సరిపోతుందా లేదా అన్నది మరో అంశం. విధానపరంగా పెద్దగా సమస్యేం లేదని నాకనిపిస్తోంది. అయితే, గణనలో ఏదైనా తప్పుందా అని కేంద్ర గణాంక కార్యాలయం (సీఎస్ఓ) సమీక్షించుకోవాలి.

ఆర్‌బీఐ స్వయం ప్రతిపత్తి

రిజర్వ్ బ్యాంకుకు ఏయే అంశాల్లో పూర్తి స్వాతంత్రం ఉండాలనేది ప్రభుత్వం నిర్ణయించాలి. ఒక సారి పూర్తి స్వేచ్ఛ కల్పించాక, ఆయా అంశాల నిర్వహణాధికారాన్ని ఆర్‌బీఐకే వదిలేయాలి.

బ్యాంకింగ్ మోసాలు

ఆర్‌బీఐ ఇప్పటికే పలు బాధ్యతలతో సతమతం అవుతోంది. సహకార బ్యాంకుల విషయానికొస్తే.. ద్వంద్వ నియంత్రణే అసలు సమస్య. వీటిని ఆర్‌బీఐతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నియంత్రిస్తున్నాయి. వీటిపై ఆర్‌బీఐకే ప్రాథమిక నియంత్రణాధికారం కల్పించేలా చట్టాల్లో అవసరమైన మార్పులు చేయాలి. అంతేకాదు, ఈ బ్యాంకులు సమర్పించే డేటా విశ్వసనీయతపై ఆర్‌బీఐ తనిఖీలు చేయాల్సిన అవసరం కూడా ఉంది. నిఘా వ్యవస్థను సైతం పటిష్ఠపర్చుకోవాలి.

పెట్టుబడులతో తరలిరండి!

భారత ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టాలని సౌదీ కంపెనీలను ప్రధాని మోదీ కోరారు. ఈ రంగంలో 10,000 కోట్ల డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రియాద్‌లో జరిగిన 'ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇన్షియేటివ్ (ఎఫ్ఐఐ) 2019' సెషన్‌లో మోదీ మాట్లాడారు.

భారత ఇంధన రంగంలో అపార అవకాశాలు .. సౌదీ కంపెనీలకు ప్రధాని మోదీ ఆహ్వానం

ముఖ్యాంశాలు

- భారత మౌలిక సదుపాయాల రంగంలోనూ పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయి. వచ్చే ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థను 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
- కేవలం మౌలిక సదుపాయాల రంగంలోనే వచ్చే ఐదేళ్లలో 1.5 లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలన్నది మా లక్ష్యం.
- దేశంలో వ్యాపార నిర్వహణకు అనుకూలతను పెంచేందుకు మా ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టింది. దాంతో ప్రపంచ బ్యాంక్ 'సులభతర వ్యాపార దేశాల' జాబితాలో భారత ర్యాంకింగ్ అనూహ్యంగా పుంజుకుంది. లాజిస్టిక్స్ సేవలు, ఆవిష్కరణల సూచీల్లోనూ స్థానం మరింత మెరుగైంది.
- భారత పన్ను వ్యవస్థ, ఐపీఆర్ చట్టాలు ప్రపంచంలోనే అత్యుత్తమం.
- స్టార్టప్‌ల విప్లవం ద్వారా లబ్ధి పొందండి. మా దేశ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టండి. ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్‌ల దేశంగా భారత్ అవతరించింది. మా దేశంలోని స్టార్టప్‌లు పెట్టుబడులపై ఇన్వెస్టర్లకు అత్యధిక ప్రతిఫలాలు అందిస్తున్నాయి.
- నైపుణ్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ప్రజలకు వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు ఉద్యోగులకు నైపుణ్య పెంపు శిక్షణ ఇస్తున్నాం. వచ్చే 3-4 ఏళ్లలో 40 కోట్ల మందికి శిక్షణ అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

వాణిజ్యంలో సమతూకం లేకే ఆర్థిక అనిశ్చితి

అంతర్జాతీయ వాణిజ్యంలో సమతూకం లేకపోవడం వల్లే ఆర్థిక అనిశ్చితులు ఎదురవుతున్నాయని 'అరబ్ న్యూస్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ చెప్పారు. భారత్, సౌదీ అరేబియా వంటి పెద్ద వర్ధమాన దేశాలు అనుసరించే అభివృద్ధి పంథాపైనే ప్రపంచ ఆర్థిక భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ఈ సంవత్సరం ప్రపంచ జీడీపీ వృద్ధిరేటు పదేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోతుందని ఐఎంఎఫ్ ఇటీవల పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఆర్థిక అభివృద్ధి కోసం అన్ని దేశాలు కలిసికట్టుగా, నమ్మకంతో పని చేయాలని ప్రధాని కోరారు. ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి ముడి చమురు ధరలు స్థిరంగా ఉండడమూ అత్యంత ముఖ్యమన్నారు. మారుతున్న భారత-సౌదీ అరేబియా సంబంధాల స్వరూపాన్నీ ప్రధాని వివరించారు. రెండు దేశాల మధ్య ఇప్పటి వరకు ముడి చమురు అమ్మకందారు-కొనుగోలుదారుగా ఉన్న సం బంధం, ఇపుడు వ్యూహాత్మక బంధంగా మారుతోందన్నారు. భారత్‌లో చమురు శుద్ధి, పెట్రో రసాయనాల రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సౌదీ అరేబియా ఆసక్తి చూపిస్తోందన్నారు. భారత ముడి చమురు దిగుమతుల్లో ఇరాక్ తర్వాత సౌదీ అరేబియానే ఎక్కువ సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మహారాష్ట్రలో ఆయిల్ కంపెనీలు ఏర్పాటు చేసే భారీ రిఫైనరీ ప్రాజెక్టులో వాటా తీసుకునేందుకు సౌదీ ఆరామ్‌కో ఆసక్తి చూపిస్తున్నట్టు ప్రధాని చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే
మీ మొబైల్ ఫోన్‌లో టెండర్ నోటీసులు పరిశీలించండి మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును
ఇ-టెండరు నోటీసు నం.35-2019
తేది: 28.10.2019
భారత రాష్ట్రపతి తరఫున, సీనియర్ డివిజనల్ ఇంజినీర్/కో-ఆర్డినేషన్/గుంతకల్ వారు దిగువ పనులకు ఇ-టెండర్లు కోరుచున్నారు.
ముగింపు తేది, సమయం: 25.11.2019న 15.00 గం.కు
క్ర.సం.1: టెండరు నం. Engg-GTL-వంతెనలు-0758 పని వివరణ: GTL డివిజన్: రేణిగుంట-గుత్తి సెక్షన్: బాలపల్లె-శెట్టి గుంట స్టేషన్ల మధ్య కి.మీ. 154/1-3 (1x6.50 + 2x6.90 + 1x6.50m SK) వద్ద వంతెన నం.232UP. ప్రకటిత విలువ: రూ. 35,89,361.67/-, బయానా: రూ.71,800/-, టెండరు ఫారం ధర: రూ.3,000/-
క్ర.సం.2: టెండరు నం. Engg-GTL-వంతెనలు-0759 పని వివరణ: GTL డివిజన్: రేణిగుంట-గుత్తి సెక్షన్: వంతెన నం.లు 222 UP(1x9.10m), 232 DN (2x14-965m), 249 UP (2x9.14m) & 305 UP (2x9.05m) కొరకు PSC స్లాబ్స్‌తో గిర్డరు వంతెన రిప్లేస్‌మెంట్ ప్రతిపాదన. ప్రకటిత విలువ: రూ. 1,39,34,544.97/-, బయానా: రూ.2,19,700/-, టెండరు ఫారం ధర: రూ.5,000/-
క్ర.సం.3: టెండరు నం. Engg-GTL-west-0760. పని వివరణ: కాట్పాడి-పాకాల-ధరవరం సెక్షన్లు: తొమ్మిది నెలల కాలానికి SSE (వర్క్స్)/పాకాల మరియు SSE (వర్క్స్)/మదనపల్లి అధికార పరిధిలో సిబ్బంది క్వార్టర్లు, స్టేషన్ భవనాలు, సర్వీసు భవనాలలో చిన్న పనులకు సంబంధించి నిర్వహణ, మరమ్మతులు/రిప్లేస్‌మెంట్ (మిగిలిన పని). ప్రకటిత విలువ: రూ. 30,73,363.15/-, బయానా: రూ.61,500/-, టెండరు ఫారం ధర: రూ.3,000/-
క్ర.సం.4: టెండరు నం. Engg-GTL-North-0761. పని వివరణ: GTL డివిజన్-GY-WD సెక్షన్ యొక్క UP & DN లైన్లపై ఒక సంవత్సరానికి నిర్వహణతో కలిపి ప్రొటెక్టివ్ వార్నింగ్ సిస్టం (రక్షక్) సరఫరా, స్థాపన మరియు పని చేయుట. ప్రకటిత విలువ: రూ. 2,45,25,120/-, బయానా: రూ.2,72,600/-, టెండరు ఫారం ధర: రూ.10,000/-
బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు http://ireps.gov.inకి లాగిన్ చెయ్యండి.
ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.
డివిజినల్ రైల్వే మేనేజర్/వర్క్స్/గుంతకల్
బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. C/E.29/TRD/10/2019-20
తేది. 29.10.2019
భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు దిగువ పని కొరకు దిగువ సూచించిన తేదీన 15.00 గం॥ల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.
క్ర.సం. 1 టెండరు నం. C/E/29/TRD/10/2019-20. పని వివరణ: పగిడిపల్లి-నల్గొండ లైన్‌కు ఫీడర్ అరెంజ్‌మెంట్ మరియు OHEకు మాడిఫికేషన్ మరియు PGDP వద్ద స్విచ్చింగ్ స్టేషన్ (SSP) ఏర్పాటు. పూర్తి చేయాల్సిన కాలం: 120 రోజులు, ఆఫర్ చెల్లుబాటు: 45 రోజులు, సుమారు విలువ: రూ.60,96,903/-, బయానా: రూ.1,21,900/-, టెండరు డాక్యుమెంట్ ధర: రూ.5,000/-, టెండరు తెరుచు తేది & సమయం: 21.11.2019
1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలయును. ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
2. కాగోరు టెండరుదారులందరూ టెండరుఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించవలయును.
3. కాగోరు టెండరుదారులందరూ GSTIN గుర్తింపు సంఖ్యలను పొంది మరియు వారి ఆఫర్లతో దాఖలు చేయవలసిందిగా సూచింపబడుచున్నారు.
సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TRD/సికింద్రాబాద్
A1780
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

టెలికాం కష్టాల పరిశీలనకు కమిటీ

- కేబినెట్ కార్యదర్శి నాయకత్వంలో ఏర్పాటు
- ఉచితకాల్స్, చౌకధరల డేటాకు స్వస్తి పలికే యోచన

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో టెలికాం కంపెనీలు చెల్లించాల్సిన భారీ బకాయిల వ్యవహారంతో పాటు ఆ కంపెనీలను కష్టాల నుంచి వెలుపలికి తెచ్చేందుకు ఆర్థిక ప్యాకేజి ఏదైనా ప్రకటించవచ్చునా అనే అంశం పరిశీలించేందుకు ప్రభుత్వం కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. స్పెక్ట్రమ్ చార్జీలు తగ్గించడంతో పాటు ఉచిత కాల్స్, చౌకధరలకు డేటా వంటి భిన్న అంశాలు కూడా ఈ ఆర్థిక ప్యాకేజిలో భాగంగా ఉండవచ్చునంటున్నారు. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నాయకత్వంలో ఆర్థిక, న్యాయ, టెలికాం కార్యదర్శులు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ వివిధ టెలికాం కంపెనీల ఆర్థిక ఒత్తిడిని పరిశీలించి తగు నివారణోపాయాలను ప్రభుత్వానికి సూచిస్తుందని టెలికాం శాఖ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం టెలికాం రంగం వృద్ధికి అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు, టెలికాం కంపెనీల వనరుల విస్తరణ అవకాశం కల్పించేందుకు, బ్రాడ్‌బాండ్ అందరికీ అందుబాటులో ఉంచేందుకు కట్టుబడి ఉన్నదని ఆ వర్గాలంటున్నాయి. దేశంలో టెలికాం రంగం పరిస్థితిని మొత్తంగా పరిశీలనలోకి తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నదని వారు చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో గిగాబైట్‌కు రూ.8 రూపాయల మేరకు డేటా చార్జీ నడుస్తోంది. ఇది ప్రపంచంలోనే అతి తక్కువ. 2014-15లో ఒక్కో వినియోగదారునిపై కంపెనీకి వచ్చే సగటు ఆదాయం (ఆర్పు) రూ.174 ఉండగా 2018-19 నాటికి రూ.113కి తగ్గింది. ఒక్కో టెలికాం వినియోగదారుడు నెలకు సగటున 10 జిబి డేటా, 700 నిముషాల టాక్‌టైమ్ వినియోగిస్తున్నట్టు అంచనా.

ప్రభుత్వానికి మొర

ప్రభుత్వానికి తాము చెల్లించాల్సిన బకాయిలపై పెనాల్టీలు లేకుండా చూడాలని, వడ్డీ మాఫీ చేయాలని కోరుతూ టెలికాం కంపెనీలు ప్రభుత్వానికి అత్యవసర సందేశం పంపాయి. అలాగే ప్రిన్సిపల్ లైసెన్సు ఫీజు 10 సంవత్సరాల కాలవ్యవధిలో వాయిదాల పద్ధతిలో చెల్లించేందుకు అనుమతించాలని కూడా కోరాయి. భారతి ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిట్టల్, ఆయన సోదరుడు రాజన్ మిట్టల్ సోమవారం టెలికాం మంత్రి రవిశంకర్ ప్రసాద్‌ను, ఆ శాఖ కార్యదర్శి అన్షు ప్రకాశ్‌ను కలిశారు. అయితే ప్రభుత్వానికి కంపెనీ ఎలాంటి అభ్యర్థన పంపలేదని, త్వరలో సెల్యులార్ ఆపరేటర్ల అసోసియేషన్ ద్వారా ఒక అభ్యర్థన పంపుతామని ఎయిర్‌టెల్ ప్రతినిధి తెలిపారు.

ఎయిర్‌టెల్ ఫలితాలు వాయిదా

టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ రెండో త్రైమాసికం ఫలితాలను నవంబరు వరకు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశం మేరకు చెల్లించాల్సిన రూ.42 వేల కోట్ల బకాయిలపై ప్రభుత్వం నుంచి స్పష్టత, మద్దతు కోరినందు వల్ల జూలై-సెప్టెంబరు నెల ఫలితాల ప్రకటనను నవంబరు 14కి వాయి దా వేసినట్టు కంపెనీ తెలిపింది. ఇటీవల సుప్రీంకోర్టు ప్రకటించిన తీర్పు ప్రకారం ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పాటు వివిధ టెలికాం కంపెనీలు ప్రభుత్వానికి రూ.1.42 లక్షల కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇందులో ఎయిర్‌టెల్ రూ.42 వేల కోట్లు చెల్లించాల్సి ఉంటుందని డాట్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే తీవ్ర పోటీతో కూడిన టెలికాం కస్టమర్లను నిలబెట్టుకునేందుకు పోరాడుతున్న ఈ కంపెనీలకు సద్దుబాటు చేసిన వార్షిక స్థూల ఆదాయాలపై సుప్రీంకోర్టు తీర్పు అశనిపాతంగా పరిణమించింది. దీనిపై ప్రభుత్వ జోక్యం కోరుతూ అభ్యర్థన పంపినందు వల్ల రెండో త్రైమాసికం ఫలితాల పరిశీలనకు డైరెక్టర్ల బోర్డు సమావేశాన్ని నవంబరు 14 వరకు వాయిదా వేసినట్టు ఆ ప్రకటనలో తెలిపింది.

టాప్-10 సీఈఓల్లో ముగ్గురు భారతీయులు

- మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లకూ చోటు

న్యూయార్క్ : అంతర్జాతీయ కార్పొరేట్ ప్రపంచంలోనూ భారతీయులు తమ సత్తా చాటుతున్నారు. మంచి పనితీరుతో తమ కంపెనీలను ముందుకు నడిపిస్తూ అంతర్జాతీయ వ్యాపార పత్రికల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రపంచంలోని టాప్-10 సీఈఓల్లో ఈ సంవత్సరం ప్రవాస భారతీయులు మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, మాస్టర్‌కార్డ్ సీఈఓ అజయ్ బంగాకు చోటు దక్కింది. వీరిలో శంతను నారాయణ్ ఆరో స్థానం, అజయ్ బంగా ఏడో స్థానంలో నిలవగా, సత్య నాదెళ్ల తొమ్మిదో స్థానం సంపాదించారు. ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ బిజినెస్ రివ్యూ పత్రిక 'ది బెస్ట్ పర్‌ఫార్మింగ్ సీఈఓస్ ఇన్ ది వరల్డ్, 2019' పేరుతో ఈ జాబితా విడుదల చేసింది. ఎన్‌విడియా కంపెనీ సీఈఓ జెన్‌సెన్ హుయాంగ్ టాప్-10 సీఈఓల జాబితాలో అందరికంటే ముందున్నారు. టాప్-100 సీఈఓల జాబితాలో డీబీఎస్ బ్యాంక్ సీఈఓ పీయూష్ గుప్తాకు 89వ స్థానం లభించింది. ఏటా ఈ జాబితాలో టాప్‌లో ఉండే అమెజాన్ సీఈఓ జెఫ్ బెజోస్‌కు ఈ సంవత్సరం అసలు చోటే దక్కలేదు.

అనాథలు, దివ్యాంగుల కోసం అధికంగా వెచ్చించండి..

- సీఎస్ఆర్ కార్యక్రమాలపై కంపెనీలకు రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ: కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా అనాథలు, దివ్యాంగుల కోసం అధికంగా వెచ్చించాలని కంపెనీలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సూచించారు. అభివృద్ధి సవాళ్లకు వినూత్న పరిష్కారాలు సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారానే లభిస్తాయని నమ్ముతున్నానని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన తొలి జాతీయ సీఎస్ఆర్ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ఉపన్యసించారు. కంపెనీల చట్టం 2013లో పొందుపర్చిన సీఎస్ఆర్ నిబంధనలు 2014 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చాయి. ఈ నియమావళి ప్రకారం, బడా లిస్టెడ్ కంపెనీలు తమ మూడేళ్ల లాభాల సరాసరిలో 2 శాతాన్ని సామాజిక ప్రయోజన కార్యక్రమాల కోసం వెచ్చించాల్సి ఉంటుంది. సీఎస్ఆర్ కార్యక్రమాల పట్ల కంపెనీల స్పందన శ్లాఘనీయమని రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి కార్పొరేట్ కంపెనీలు ప్రతి యేటా సీఎస్ఆర్ కార్యక్రమాల కోసం కనీసం రూ.10,000 కోట్లకు పైగా కేటాయించాయన్నారు. ఇకపై కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతి యేటా మహాత్మా గాంధీ జయంతి (అక్టోబరు 2) నాడు జాతీయ సీఎస్ఆర్ అవార్డులను ప్రదానం చేయనుంది.

మేం ఉగ్రవాదులు కావాలా?

- ప్రధానికి పీఎంసీ డిపాజిటర్ల సూటి ప్రశ్న
- ఆర్‌బీఐ ముందు నిరసన

ముంబై : పంజాబ్ అండ్ మహారాష్ట్ర సహకార (పీఎంసీ) బ్యాంకు డిపాజిటర్ల నిరసనలు కొనసాగుతున్నాయి. బ్యాంకులో మిగిలిన తమ డిపాజిట్ల చెల్లింపులకు భరోసా కల్పించాలని ముంబై సబర్బన్ ప్రాంతంలోని ఆర్‌బీఐ స్థానిక కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన జరిపారు. సతీష్ ధాపర్ అనే డిపాజిటర్ అయితే ప్రధాని మోదీ దీనిపై నోరెత్తక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 16,000 మంది డిపాజిటర్ల జీవితాలతో ముడిపడిన ఈ అంశంపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడినా మోదీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. 'పరిస్థితి ఇలానే ఉంటే ఉగ్రవాదులం కావడం మినహా మాకు మరో మార్గం లేదు, ఏం చేయమంటారు' అని ప్రశ్నించారు. తర్వాత వారు జీఎం స్థాయి ఆర్‌బీఐ అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. పీఎంసీ బ్యాంకును వేరే ఏదైనా మంచి బ్యాంకులో విలీనం చేయడం లేదా ఆర్‌బీఐ స్వయంగా నిధులు సమకూర్చి పునరుద్ధరించడం ద్వారా తమ డిపాజిట్లకు రక్షణ కల్పించాలని కోరారు. లేదంటే బ్యాంకు ప్రధాన అధికారులు, హెచ్‌డీఐఎల్ ప్రమోటర్ల నుంచి స్వాధీనం చేసుకున్న రూ.4,000 కోట్లకుపైగా ఆస్తులను వేలం వేసి తమ డిపాజిట్లు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. తమ ఎస్‌బీ, కరెంట్ ఖాతాలను వెంటనే పునరుద్ధరిస్తే రోజు వారీ ఖర్చులకు అవసరమైన నగదునైనా వెనక్కి తీసుకుంటామని కోరారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి (కిలో)	రూపాయి (ఒక డాలర్‌కు)	ముడి చమురు
581.64	159.70				
39,831.84	11,786.85	38,321	45,840	70.84	61.79
		ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)		6 పైసలు	

రూ.2.73 లక్షల కోట్లు!

భారీగా పెరిగిన మార్కెట్ సంపద

ఉద్దీపనలు, ఆదాయం పన్ను తగ్గింపు అంచనాలతో జూమ్

సెన్సెక్స్ లాభం 582 పాయింట్లు.. 160 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

ముంబై: దలాల్‌స్ట్రీట్ వర్గాల్లో దీపావళి కొత్త ఉత్సాహం నింపింది. మూరత్ ట్రేడింగ్‌లో లాభాలతో శుభారంభం చేసిన స్టాక్ సూచీలు.. 'సంవత్ 2076'లో తొలి పూర్తి సెషన్ అయిన మంగళవారం నాడు మరింత జోరందుకున్నాయి. ఇంట్రాడేలో ఏకంగా 666 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్.. చివరికి 581.64 పాయింట్ల లాభంతో 39,831.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 159.70 పాయింట్లు బలపడి 11,786.85 వద్ద ముగిసింది. కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఉద్దీపన చర్యలు చేపట్టడంతోపాటు ఆదాయం పన్ను తగ్గించవచ్చన్న అంచనాలు ఇందుకు దోహదపడ్డాయి. ఆశాజనక త్రైమాసిక ఫలితాలు, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందంపై సానుకూల అంచనాలు కూడా మార్కెట్లో జోష్ పెంచాయి. బ్లూచిప్ కంపెనీలతోపాటు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్లలోనూ కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దాంతో బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 1.12 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.55 శాతం పెరిగాయి. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ ఒక్క రోజులో రూ.2.73 లక్షల కోట్లు పెరిగి రూ.152,04,693.34 కోట్లకు చేరుకుంది.

30లో 26 లాభాల్లోనే..

సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీల్లో 26 లాభాల్లో ముగిశాయి. సెప్టెంబరు త్రైమాసిక ఫలితాల్లో నష్టాలను గణనీయంగా తగ్గించుకోగలిగిన టాటా మోటార్స్ షేరు 16.63 శాతం బలపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. టాటా స్టీల్ 7.09 శాతం పుంజుకోగా, యెస్ బ్యాంక్ 6.30 శాతం ఎగబాకింది. యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ 4 శాతం పైగా పెరిగాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, వేదాంత లిమిటెడ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 3 శాతం పైగా లాభపడ్డాయి. డిజిటల్ సేవల కోసం రూ.1.08 లక్షల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక హోల్డింగ్ కంపెనీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 2.30 శాతం పెరిగింది. త్రైమాసిక ఫలితాల ప్రకటనను వాయిదా వేసిన యెస్‌బ్యాంక్ షేరు 3.41 శాతం క్షీణించింది. సెన్సెక్స్‌లో అత్యధికంగా నష్టపోయిన షేరు ఇదే. కోటక్ మహీంద్రా బ్యాంక్ 1.14 శాతం తగ్గగా.. ఎన్‌టీపీసీ, పవర్ గ్రిడ్ షేర్లు అర శాతంపైగా జారుకున్నాయి.

ఆటో, మెటల్ మెరుపుల్

రంగాలవారీగా చూస్తే వాహన, లోహ కంపెనీల షేర్లకు అధిక ఆదరణ కన్పించింది. దాంతో బీఎస్ఈ ఆటో సూచీ 4.25 శాతం, మెటల్ ఇండెక్స్ 4.19 శాతం పెరిగాయి. ఐటీ, ఎనర్జీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్ ఒక శాతం పైగా బలపడ్డాయి. టెలికాం రంగ సూచీ మాత్రం అత్యధికంగా 4.39 శాతం క్షీణించింది.

పసిడి దిగొచ్చింది

బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మంగళవారం ఢిల్లీ మార్కెట్లో 24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములకు రూ.548 తగ్గి రూ.39,405గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు తగ్గడం ఇందుకు కారణమైంది. పుత్తడితోపాటు వెండి కూడా దిగొచ్చింది. కిలో వెండి రేటు ఏకంగా రూ.1,190 తగ్గి రూ.47,090కి జారుకుంది. ఇంటర్నేషనల్ కమోడిటీ మార్కెట్లో ఔన్సు బంగారం 1,493 డాలర్లు, వెండి 17.77 డాలర్ల వద్ద ట్రేడైంది.

300 విమానాలకు ఇండిగో ఆర్డర్

ముంబై : బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో ఎ 320 నియో శ్రేణికి చెందిన 300 విమానాలకు ఆర్డర్ చేసింది. ఆర్డర్ చేసిన వాటిలో ఎ 320నియో, ఎ 321 నియో, ఎ 321 ఎక్స్‌ఎల్‌ఆర్ విమానాలున్నాయని కంపెనీ తెలిపింది. అయితే ఈ ఆర్డర్ విలువ ఎంత అన్నది ప్రకటించలేదు. ఈ కొత్త ఆర్డర్‌తో ఇండిగో చేతిలో ఎ 320 కుటుంబానికి చెందిన విమానాల సంఖ్య 730కి చేరుతుంది. ఇండిగో 2005-2015 సంవత్సరాల మధ్య కాలంలోనే 530 ఎయిర్‌బస్‌లకు పలు విడతలుగా ఆర్డర్లు జారీ చేసింది. కాగా ఈ ఆర్డర్ ఇండిగోకు ఒక కొత్త మైలురాయి అని, భారత విమాన యాన రంగం సాధించనున్న బలమైన వృద్ధిని పరిగణనలోకి తీసుకుని ఆ డిమాండును తట్టుకునేందుకు ఇంత భారీ ఆర్డర్ జారీ చేశామని ఇండిగో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రోనోజోయ్ దత్తా అన్నారు. ఎయిర్‌బస్‌కు ఒక విమానయాన సంస్థ ఇంత భారీ ఆర్డర్ ఇవ్వడం కూడా ఇదే ప్రథమమని కంపెనీ పేర్కొంది. ఎ 320 నియో విమానాలకు ప్రపంచంలోనే అతి పెద్ద కస్టమర్ ఇండిగో అని ఎయిర్‌బస్ సీఈఓ గిలోమీ ఫారీ అన్నారు.

ఇంజన్లు మార్చాలని గో ఎయిర్‌కు ఉత్తర్వులు

3 వేల గంటలకు పైగా తిరిగిన 13 ఎ 320 నియో విమానాలకు అమర్చిన ప్రాట్ అండ్ విట్నీ (పీడబ్ల్యూ) ఇంజన్లు వచ్చే 15 రోజుల్లోగా మార్చాలని గో ఎయిర్ విమానయాన సంస్థను డీజీసీఏ ఆదేశించారు. ఆ విమానాలన్నింటికీ ఆధునీకరించిన కొత్త పీడబ్ల్యూ ఇంజన్లు అమర్చాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించినట్లు అధికారి ఒకరు తెలిపారు.

హైదరాబాద్‌లో 'వెల్‌స్పన్ ఫ్లోరింగ్' స్టోర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): టైల్స్‌ను విక్రయిస్తున్న వెల్‌స్పన్ ఫ్లోరింగ్ హైదరాబాద్‌లో 10 స్టోర్‌లను ప్రారంభించింది. రిటైల్ నెట్‌వర్క్‌ను విస్తరించే వ్యూహంలో భాగంగా హైదరాబాద్‌లో 10 స్టోర్లను ప్రారంభించినట్లు వెల్‌స్పన్ ఫ్లోరింగ్ సీఈఓ ముకేశ్ సావ్లానీ తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 51 స్టోర్లు ఉన్నాయని.. 2020 నాటికి 500కు పైగా స్టోర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని చెప్పారు. వచ్చే మూడు నాలుగేళ్లలో రూ.1,000 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

విమాన లీజింగ్ కంపెనీలకు సేవలు

'క్యామ్స్' అభివృద్ధికి ఎవ్‌రెక్సీ సంయుక్త సంస్థ

టి-హబ్‌లో కేంద్రం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విమానయాన, విమానాల లీజింగ్, మరమ్మతు కంపెనీలకు లీజింగ్, తనిఖీల మేనేజిమెంట్, జీఐఎస్ ఇంటిగ్రేషన్ వంటి సేవలను అందించడానికి హైదరాబాద్‌కు చెందిన ఎవ్‌రెక్సీ ఎంటర్‌ప్రైజెస్ కొత్త సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ప్రొడక్ట్ సొల్యూషన్‌ను అభివృద్ధి చేయనుంది. ఇందుకు ఐర్లాండ్‌కు చెందిన సెలామ్ ఏవియేషన్‌తో కలిసి సంయుక్త సంస్థను ఏర్పాటు చేసినట్లు ఎవ్‌రెక్సీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ మనీశ్ సింగ్ తెలిపారు. సివిల్ ఎయిర్‌క్రాఫ్ట్ అసెట్ మేనేజిమెంట్ సొల్యూషన్ (క్యామ్స్) అభివృద్ధికి టి-హబ్‌లో అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని.. క్యామ్స్ అభివృద్ధిపై 25 మంది ఇంజినీర్లు, 75 మంది విద్యార్థులు పని చేయనున్నారని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఏరోనాటికల్ రంగంలో ఇంజినీరింగ్ చేసిన విద్యార్థులకు నిపుణులతో కలిసి పని చేయడానికి అవకాశం ఇవ్వనున్నట్లు చెప్పారు. క్యామ్స్ అభివృద్ధిపై మొదటి ఏడాదిన్నరలో 10 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నామని.. ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిలో మార్పులు చేర్పులు చేయడానికి వచ్చే అయిదేళ్లలో మొత్తం 50 లక్షల డాలర్ల నిధులను వెచ్చించనున్నామని మనీశ్ సింగ్ అన్నారు. విమానాల లీజింగ్, విమానయాన కంపెనీలకు ప్రాసెస్ సమయాన్ని 50 శాతం వరకూ, వ్యయాన్ని 45 శాతం వరకూ క్యామ్స్ తగ్గించగలదన్నారు. క్యామ్స్ సొల్యూషన్ అభివృద్ధికి కృత్రిమ మేధ, అగ్‌మెంటెడ్ రియాలిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ తదితర టెక్నాలజీలను వినియోగిస్తారు. ఏడాదిన్నరలో క్యామ్స్ మార్కెట్‌లోకి వస్తుంది. విమానాల లీజింగ్, విమానయాన కంపెనీలకు సేవలందించే మార్కెట్‌లో వచ్చే అయిదేళ్లలో 10-15 శాతం వాటాను చేజిక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సింగ్ అన్నారు. 4-5 లీజింగ్ కంపెనీలను ఖాతాదారులుగా సంపాదించాలని భావిస్తున్నట్లు చెప్పారు.

ఢిల్లీ విమానాశ్రయం నుంచి యూపీఎస్ రవాణా విమానాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): లాజిస్టిక్స్ రంగంలో అగ్రగామి అయిన యూపీఎస్ తన రవాణా విమానాలను ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నడపనున్నట్లు జీఎంఆర్ ఇన్‌ఫ్రా వెల్లడించింది. యూపీఎస్ రవాణా విమానాలు ఢిల్లీ విమానాశ్రయం నుంచి సేవలు అందించడం వల్ల ఉత్తరాదిలోని వ్యాపార సంస్థలకు త్వరగా పశ్చిమ దేశాలకు సరకును రవాణా చేసేందుకు అవకాశం లభిస్తుంది. కంపెనీకి చెందిన అతిపెద్ద రవాణా విమానం బోయింగ్ 747-8ఎఫ్ బ్యాంకాంక్ నుంచి ఢిల్లీకి వచ్చి అక్కడ నుంచి వెళుతుంది. బోయింగ్ రవాణా విమానాలతో ఢిల్లీ, యూపీఎస్ అతిపెద్ద అంతర్జాతీయ హబ్ అయిన కొలోన్, ఢిల్లీ-దుబాయ్- కొలోన్ మార్గాలలో యూపీఎస్ సేవలు అందించనున్నట్లు ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సీఈఓ వేదేహ్ కుమార్ జైపురియర్ తెలిపారు. యూపీఎస్‌కు చెందిన అతిపెద్ద రవాణా విమానం బోయింగ్ 747-8 విమానంలో మంగళవారం ఢిల్లీ విమానాశ్రయంలో లోడింగ్ జరిగింది.

ముంబై, లండన్‌ల మధ్య నేరుగా విమానం

ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వర్జిన్ అట్లాంటిక్ లండన్‌కు విమాన సేవలను ప్రారంభించింది. ముంబై, లండన్‌ల మధ్య వర్జిన్ నేరుగా విమాన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జీవీకే ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వెల్లడించింది. వారానికి ఏడు రోజులు ఈ సర్వీస్ అందుబాటులో ఉంటుంది. దీంతో ముంబై, లండన్‌ల మధ్య వారానికి 33 ఫ్లైట్లు నిర్వహిస్తున్నట్లు అవుతుంది. ముంబై నుంచి లండన్‌కు వెళ్ల ప్రయాణికులు 27 శాతం పెరిగే వీలుందని పేర్కొంది.

ఫార్మసీ వ్యాపారం బదిలీ అందుకే: అపోలో

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అపోలో ఫార్మసీకి చెందిన ఔషధ విక్రయ కేంద్రాలను 5,000కు, ఆదాయాన్ని రూ.10,000 కోట్లకు పెంచడానికే ఫార్మసీ వ్యాపారాన్ని అపోలో ఫార్మసీకి బదిలీ చేసినట్లు అపోలో హాస్పిటల్స్ పేర్కొంది. రూ.527.8 కోట్లకు ఫార్మసీ వ్యాపారాన్ని అపోలో ఫార్మసీకి బదిలీ చేస్తున్నట్లు గత ఏడాది నవంబరులో అపోలో హాస్పిటల్స్ తెలిపింది. ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తుల అమ్మకాలు, ఎబిటా, పెట్టుబడులపై రాబడిని పెంచుకోవాలని భావిస్తున్నాం. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. అదే సమయంలో డిజిటల్ విక్రయాలపై దృష్టి పెడతామని అపోలో హాస్పిటల్స్ వెల్లడించింది.

డీహెచ్‌ఎఫ్‌ఎల్ అక్రమాలపై ఎస్‌ఎఫ్‌ఐఓ దర్యాప్తు?

న్యూఢిల్లీ: వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను దిగమింగిన డీహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లపై, ఉచ్చు బిగుస్తోంది. కేంద్ర కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ) త్వరలోనే వీరి అక్రమాలపై తీవ్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఎస్‌ఎఫ్‌ఐఓ) విచారణకు ఆదేశించవచ్చని సమాచారం. డీహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.97,000 కోట్ల రుణాల్లో రూ.31,000 కోట్ల వరకు, డొల్ల కంపెనీల ద్వారా దారి మళ్లించినట్టు వార్తలు వచ్చాయి. దీనిపై విచారణ జరిపిన రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌ఓసీ) రెండు రోజుల క్రితమే ఎంసీఏకు తన నివేదిక సమర్పించింది.

టెక్నో స్ట్రాటెజీ

తదుపరి నిరోధం 11810

నిఫ్టీ ప్రారంభంలోనే సానుకూల ట్రెండ్‌లో పడి తదుపరి నిరోధం 11700 దాటింది. గత మూడు నెలలుగా సాగిన మూడో ప్రయత్నంలో ఈ స్థాయిని ఛేదించడం సానుకూల సంకేతం. ప్రధాన నిరోధాన్ని ఛేదించినందు వల్ల ఫుల్‌బ్యాక్ రియాక్షన్‌కు ఆస్కారం లేకపోలేదు. ట్రేడర్లు అప్రమత్తంగా ఉండాలి. అలాగే మార్కెట్ 700 పాయింట్లకు పైగా లాభపడి గరిష్ఠ స్థాయిలకు చేరువైనందువల్ల స్వల్పకాలిక ఇన్వెస్టర్లు కూడా అప్రమత్తంగా ఉండాలి.

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 11810 మద్దతు : 11700

◆ తదుపరి నిరోధం గతంలో సాధించిన ప్రధాన గరిష్ఠ స్థాయి 11810. ఆ పైన నిలదొక్కుకుంటే మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమిస్తుంది. ప్రధాన నిరోధ స్థాయిలు 11900, 12000. ఈ స్థాయిల్లో రియాక్షన్ లేదా కన్సాలిడేషన్‌కు ఆస్కారం ఉంది.

◆ రియాక్షన్‌లో పడితే మద్దతు స్థాయి 11700 వద్ద రికవరీ తప్పనిసరి. అంత కన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్‌కు ఆస్కారం ఉంటుంది.

◆ బ్యాంక్ నిఫ్టీకి తదుపరి నిరోధం 30100. సెప్టెంబరు 27న ఏర్పడిన ప్రధాన గరిష్ఠ స్థాయి ఇదే.

■ వి.సుందర్ రాజా

స్టోక్ స్ట్రాటెజీ

ద్వితీయార్ధం మెరుగు

తిథి : కార్తీక శుక్ల తదియ

నక్షత్రం-అప్రమత్తం : అనూరాధ; భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్ర జాతకులు, ధనుస్సు, మేష రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 11786.85 (+159.70)

ట్రెండ్ మార్పు వేళలు : 10.28

ధోరణి : నిఫ్టీ ఫ్యూచర్స్ నిస్తేజంగా ప్రారంభమై మధ్యాహ్నం 2.30 వరకు అదే ధోరణిలో ట్రేడవుతూ ఆ తర్వాత చివరి వరకు మెరుగ్గా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం : నిఫ్టీ ఫ్యూచర్స్ 2.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

నిరోధం : 11825, 11860

మద్దతు స్థాయిలు : 11745, 11710

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

29న ఫారం గేటు అమ్మకం ధరలు

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.50		నెక్ (100 గుడ్లు)	
హైదరాబాద్	393	30వ తేదీకి..	
బెంగళూరు	418	విశాఖపట్నం	400
విజయవాడ	400	వరంగల్	396
గోదావరి	400	చెన్నై	430
నమక్కల్	415	చిత్తూరు	423
		ముంబై	448



ఫామ్‌గేట్ ధర (కిలో) రూ.		వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్	
హైదరాబాద్	71	విజయవాడ	76
వరంగల్	71	గుంటూరు	77
మహబూబ్‌నగర్	71	ఒంగోలు	78
కరీంనగర్	71	చిత్తూరు	78
కర్నూలు	71	నెల్లూరు	78
విశాఖపట్నం	64	అనంతపురం	76
గోదావరి	72		

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	38,420	38,400	39,590	38,450	---
క్రితం ముగింపు	38,760	38,670	39,790	38,850	38,480
22 క్యారెట్లు	36,580	35,600	36,420	35,600	---
క్రితం ముగింపు	36,880	35,850	36,600	35,584	36,850
వెండి (కిలో)	46,900	47,800	47,300	47,300	---
క్రితం ముగింపు	46,500	48,200	47,700	47,700	50,400

బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM .32(.33)1000
ADITYA SPIN. 3.4(3.47)52
AGRO TECH FO 615.6(607.7)2391
ALPHAGEO (I) 192.15(183)558
ALU FLUORIDE 98.2(96.85)3211
AMAR RAJA BA 662(654.2)6689
ANDHRA BANK 16.35(16.35)27878
ANDHRA CEMEN 2.33(2.22)2590
ANDHRA PETRO 41(39.5)33364
ANJANI PORTL 144.55(143.85)101
ASTRA MICRO 75.65(76.95)12835
AUROB.PHARMA 471.9(470.75)61474
AVANTEL LTD 206(209.9)320
AVANTI FEEDS 430.35(440.2)22476
B.N.RATHI SE 19.2(18.9)105
BALAJI AMINE 334.25(323.8)2039
BAMBINO AGRO 123(120.5)199
BARTRONICSIN 1.28(1.34)18250
BCG 2.65(2.7)55811
BHAGIRA.CHEM 400.1(386.65)152
BNR UDYOG 17.35(17.7)600
CAMBRIDGE 28.25(30.7)1569
CCHHL 3.43(3.29)2893
CCL PRODUCTS 198.7(197.75)2817
CELESTIAL 3.67(3.57)1064
CIL SECURITS 15.39(15.41)2787
COROM INTER 471.65(472.7)210368
CUBEX TUBING 15.61(14.88)600
CYBERMATE 1.25(1.3)25039
CYIENT 405.2(408.7)6271
DANLAW TECH. 68.9(68.75)530
DECAN CEMENT 351.05(353.4)26
DHAN ROTO SP 23.65(23.65)1005
DIAMONPOWER .42(.42)500
DIVI'S LAB. 1754.45(1758.25)7230
DIVYA.GRANIT 64(67.45)1588
DQ ENT 2.5(2.41)930
DR.REDDY'S 2801.15(2786.45)8654
EMPEE SUGARS .57(.57)100
EVEREST ORG. 213.75(214)959
FACOR ALLOYS .97(.98)9453
FIRSTOBJ 6.1(6.37)1
FOURTH GEN. 3.04(3.04)957
GATI LTD. 58.9(56.45)73683
GAYATRI PROJ 132.05(129)86211
GENNEX LAB 3.16(3.09)89458
GMR INFRASTR 20.8(19.95)2586964
GODAVARI DRU 18.95(16.75)3371
GOLDSTONE EN 9.93(9.98)8257
GRANULES (I) 129(125.45)178864
GVK POWERINF 4.38(4.18)193053
HBL P SYS 17.3(17.65)11444
HERITGFOOD 306.95(315.05)1714
HIND.FLUROCA 9.63(9.33)2
HINDUSTN BIO 2.6(2.55)1531
I.C.S.A. IND .66(.66)1300
INCAP LTD. 19(19)5
IPAPPM 338.55(340)1317
KAKATIYA CEM 165.05(160.95)1029
KALLAM 7.5(7.04)4999
KAVERI SEED 501.9(496.8)18175
KCP LTD 64.4(64)1659
KERNEX MICRO 24.5(25.1)1560
KNR CONST 233.5(230.75)1330
KREBS BIOCHM 93.6(99.75)626
LOKESH MACH 36(35.4)200
LOTUS CHOC 15.05(15.05)873
MADHUCON PRJ 3.86(4.03)4252
MOSCHIP 13.95(14.34)27836
MSR INDIA 7.97(8.21)2007
N C L IND. 92(93.6)3876
NACLIND 29.1(28.05)9222
NATCO PHARM 586.5(579.35)2791
NCC 56.9(53.85)2292397
NEHA INTER. .57(.55)2200
NETTLINX LTD 32.55(34)8579
NEULAND LAB. 493.95(489.9)788
NIHAR INFO 8.46(8.9)74225
NILE LTD. 205.85(195.05)2186
NTL .41(.43)185
OIL COUNTRY 6.6(7)854
OLECTRA 186.2(186.5)1885
PADMALAYA TE 1.3(1.24)400
PALRED 21(20)1154
PENNAR STEEL 26.15(26.35)12145
PHYTOCHEM I. 20.1(20.95)65
PITTIENG 41.2(41.65)772
POKARNA LTD 166.5(162.35)5009
PREMIER EXPL 172(172)335
PRSMJOHNSN 75.6(74.25)9348
RAIN 96.2(92.05)164981
RESTILE CER. 2.51(2.61)5369
SAGAR CEM. 585.75(558.9)936
SAMKRG PIST. 123.75(117.35)2657
SAMPRE NUTRI 8.55(9)105
SANGHI IND. 47.45(47.4)6402
SATVAH.ISPAT 3.53(3.71)200
SAVEN TECHNO 14.2(14.3)945
SMPL .19(.19)21000
SMS PHARMACE 41(42.4)543
SREE RAYALA 99.8(98)7247
STEEL EXCH 11.12(10.99)2376
SURANATP 3.34(3.28)750
SURYACHAKRA .27(.27)508
SURYAMBA SP 46.6(45.7)1904
SURYLAK.COTT 17(16.45)58
SUVEN LIFE S 299.95(295.3)25586
TAJ GVK HOTL 164.1(165.45)1568
TANLA 47.85(49.15)5547
TRANSCORP IN 17.2(16.5)303
TRANSGENE BI 2.32(2.3)2911
TRANSPORT CO 283.15(279.8)985
VICEROY HOTE 1.32(1.27)4324
VIJAY TEXTIL 26.95(26.45)1473
VIMTA LABS 112.8(109)1826
VIRAT CRANE 21.25(20.95)3655
VIRINCHI 40.45(38.5)18450
VISAKA IND. 286.75(290.2)1154
VISTA PHARMA 7.99(7.61)16286
VIVIMED LABS 13.8(13.6)6207
VST INDUS. 3774.4(3803.35)157
WATERBASE 107.8(103.2)20411
XLENERGY .36(.35)300
ZEN TECH 58.9(60)12880
ZENOTECH 28.1(27.4)2874

ఎన్ఎస్ఈ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 525.75(527.3)14804
AARTIIND 875.15(877.55)103890
ABAN 25.7(25.2)45802
ABB 1469.65(1515.6)109724
ABFRL 205.75(208.55)131325
ACC 1531.2(1528.95)582262
ADANIENT 195.55(183.4)9534790
ADANIPORTS 398.95(399.8)2269051
ADANIPOWER 66.25(64.5)9957744
ADANITRANS 263.9(264.05)287174
AEGISCHEM 175.1(166.55)164953
AHLUCONT 301.1(292.15)2339
AIAENG 1713.75(1673.9)24015
AJANTPHARM 1026.45(989.75)73497
AKZOINDIA 2046.7(2048.7)21033
ALBK 25.75(25.7)680720
ALLCARGO 99.35(98.95)105331
ALOKTEXT 1.45(1.45)3654357
AMARAJABAT 662.55(654.15)401455
AMBUJACEM 199.2(197.55)2409517
ANANTRAJ 31.25(31.2)179798
ANDHRABANK 16.4(16.35)414892
APARINDS 548.65(548.25)10766
APLLTD 541.95(540)357959
APOLLOHOSP 1431(1529.65)2296243
APOLLOTYRE 186.85(181.85)3239605
ARVIND 50.75(46.9)3338923
ASHIANA 95.2(95)25786
ASHOKA 103(106.7)355537
ASHOKLEY 79.25(75.85)43289235
ASIANPAINT 1814.25(1792.6)1050123
ASTRAL 1123.05(1138.35)268199
ASTRAZEN 2589(2551.65)23528
ATUL 4276.6(4322.5)19225
AUROPHARMA 471.85(470.85)1673171
AXISBANK 738.45(710.1)10422117
BAJAJ-AUTO 3180.75(3143.35)383452
BAJAJCON 244.3(245.9)331090
BAJAJELEC 379.85(382.5)62894
BAJAJFINSV 8150.9(8001.5)389923
BAJAJHIND 6.15(6.15)705091
BAJAJHLDNG 3695.35(3692.3)23522
BALKRISIND 868.65(840)756890
BALLARPUR .5(.45)1599489
BALMLAWRIE 192.4(184.3)276678
BALRAMCHIN 153.6(154.2)737510
BANKBARODA 93.05(91.6)19787731
BANKINDIA 67.2(66.1)6293802
BASF 982.85(968.1)13749
BATAINDIA 1781.65(1767.35)389498
BBTC 1209.7(1184.1)256339
BEML 1008.25(944.65)1636118
BERGEPAINT 499.1(489.75)1447753
BFUTILITIE 237.15(215.6)481503
BGRENERGY 31.85(31.8)74483
BHARATFORG 463.4(452.95)3311695
BHARTIARTL 359.9(373.1)36231891
BHEL 53.8(51.7)24273377
BIOCON 244.1(242.7)3420282
BIRLACORPN 569.6(578.2)45792
BLISSGVS 136.75(138.9)117813
BLUEDART 2382(2372.65)4211
BLUESTARCO 846.15(843.3)39231
BOMDYEING 80.35(78.6)2714702
BOSCHLTD 15654.8(14685)36658
BPCL 522.9(526.8)8316972
BRFL 3.85(3.95)133775
BRIGADE 195.8(188.55)69844
BSOFT 68.6(70.7)188119
CADILAHC 250.05(246.05)615376
CANBK 195.25(192.5)5772432
CARERATING 535.45(544.95)99740
CASTEXTECH .35(.3)101582
CASTROLIND 150.55(151.8)1294497
CCL 200(197.3)346374
CEATLTD 966.55(955.95)156611
CENTRALBK 18(17.65)722465
CENTURYPLY 163.75(162.35)137945
CENTURYTEX 423.75(415.2)902003
CERA 2544.1(2549.05)26711
CESC 810.75(795.5)239006
CHAMBLFERT 159.7(159.55)82555
CHENNPETRO 155.2(155.65)176504
CIPLA 473.05(461.05)3498572
CLNINDIA 283.8(287.75)20152
COALINDIA 209.75(202.85)6925785
COLPAL 1513(1527.9)386782
COROMANDEL 472.5(472.5)313370
CORPBANK 14.7(14.55)109094
COX&KINGS 1.85(1.9)491839
CRISIL 1392.75(1393.45)6021
CUB 211.25(212.65)723640
CUMMINSIND 540.8(545.8)489114
CYIENT 406.25(408.25)94689
DABUR 465.85(469.3)1134661
DBCORP 152.7(161.8)48473
DBREALTY 7.2(6.9)332940
DCBBANK 176(178.05)744037
DCMSHRIRAM 377.05(374.75)94965
DEEPAKFERT 103.95(102.65)206336
DELTACORP 201.1(196.55)1281280
DEN 49.2(49.5)25971
DHANUKA 294.35(291.3)10619
DHFL 15.9(16.7)629000
DISHTV 11.15(11.8)39867278
DIVISLAB 1754.35(1759.5)343418
DLF 180.95(179.8)7767341
DREDGECORP 359.75(340.1)581076
DRREDDY 2802.5(2785.6)533768
DYNAMATECH 1132.55(1151.15)2302
ECLERX 459.5(455.1)19186
EDELWEISS 89.5(85.25)708351
EICHERMOT 22049.4(21323.65)191047
EIDPARRY 169.6(167.55)105434
EIHOTEL 171.05(172.05)84307
ELECTCAST 13.35(13.5)204752
ELGIEQUIP 278.7(275.15)13058
EMAMILTD 329.75(331.1)244166
ENGINERSIN 111.05(109.55)871643
EROSMEDIA 15.7(15.05)195277
ESCORTS 667.7(641.35)2765790
ESSDEE 3.15(3.3)1171
ESSELPACK 110.45(107.8)85652
EVEREADY 52.55(50.05)1863201
EXIDEIND 183.3(177.65)3371009
FCONSUMER 24.75(23.7)1132835
FDC 180.3(170.6)114823
FEDERALBNK 82.1(80.85)20074360
FINCABLES 382.5(379.8)45001
FINPIPE 609.8(613.9)21655
FLFL 415.85(414.85)12783
FORTIS 138.65(139.15)642313
FSL 50.5(50.05)1333780
GAIL 125.85(123.65)12817648
GATI 59.15(56.5)764273
GDL 92.65(94.05)92306
GEPIL 724.55(702.3)12558
GESHIP 297.05(305.3)43603
GET&D 192.75(178.2)48987
GFLLIM

ఇసుక లేదు... ఇటుక లేదు!

పనిలేక ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య

పిడుగురాళ్ల రూరల్, అక్టోబరు 29: ఇసుక కొరత వెంటాడింది. ఇటుకల ధర పడిపోయినా... కొనే వాళ్లు కరువయ్యారు. బట్టీలు మూతపడ్డాయి. వాటినే నమ్ముకుని జీవిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌కు పని కరువైంది. అప్పులు, ఆర్థిక ఇబ్బందులు... వీటిని తట్టుకోలేక ప్రాణాలే తీసుకున్నాడు. గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో ఈ విషాదం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం... వీరాపురానికి చెందిన రావి గోపి(23) బంధువుల పొలాన్ని కౌలుకు తీసుకుని సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గత రెండేళ్లుగా వ్యవసాయం కలిసి రాకపోవటంతో రూ.4లక్షలు అప్పు చేశాడు. ఆ అప్పులు తీర్చేందుకు పిడుగురాళ్ల వచ్చి వ్యవసాయ కూలీ పనులు చేసేవాడు. పనులు దొరక్కపోవడంతో ఇటుకల బట్టీలో డ్రైవర్‌గా చేరాడు. పనులు లేకపోవటంతో యజమాని కొన్ని రోజులు రావద్దన్నాడు. మరోవైపు... నిండు గర్భిణి అయిన భార్య కళావతి కొద్ది రోజుల కింద పుట్టింటికి వెళ్లింది. సరైన ఉపాధి దొరక్క ఇంట్లో ఒంటరిగా గడుపుతున్న గోపి తీవ్ర మనోవేదనతో మంగళవారం పిల్లుట్ల రోడ్డులోని బైపాస్ సమీపంలో ఓ చెట్టుకు ఉరివేసుకున్నాడు. 'పలస వచ్చినప్పటికీ పనులు లేక, పూట గడవక బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు' అని గోపి భార్య కళావతి కన్నీటి పర్యంతమయింది.

వరద మాటున ఇసుక అవినీతి

- బ్లాక్ మార్కెట్ చేస్తున్న వైసీపీ నేతలు: బీజేపీ, సీపీఐ

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్): వైసీపీ నేతలు ఇసుకతో అవినీతికి పాల్పడుతున్నారని పలు పార్టీలు మండిపడ్డాయి. ఇసుక కొరత వైసీపీ సృష్టేనని విరుచుకుపడ్డాయి. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బీజేపీ నేత పైడికొండల మాణిక్యాలరావు మీడియాతో మాట్లాడారు. "ఇసుక కొరతకు వరదను బూచిగా చూపించి అవినీతికి పాల్పడుతున్నారు. నదులకు వరదలు రావడంతో ఇసుక దొరకడం లేదని ప్రభుత్వం చెబుతోంది. గోదావరి జిల్లాల్లో పుష్కలంగా లభించే ఇసుక ఇక్కడి ప్రజల అవసరాలకు ఉండటం లేదు. హైదరాబాద్, బెంగళూరు తరలిపోతోంది" అని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి విజయవాడలో మాట్లాడుతూ.. ఇసుకను ఉచితంగా అందచేయాలని డిమాండ్ చేశారు. ఇసుక కొరతతో ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు రూ.20 వేల భృతి ఇవ్వాలంటూ విజయవాడ ధర్నా చౌక్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడారు. 'వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వారి అనుయాయులు బ్లాక్ మార్కెట్ చేసి రాత్రి పూట ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అందువల్లే లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు' అని ఆరోపించారు.

వైసీపీ ఒత్తిడి లేదు: పురందేశ్వరి

ఏలూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): వైసీపీలో చేరాలని తనపై ఎలాంటి ఒత్తిడీ లేదని, బీజేపీలోనే ఉంటానని కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తాళ్లపూడిలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీలో చేరాలని ఒత్తిడి వస్తోందా? అని ప్రశ్నించగా, 'ఎన్నికల ముందు పార్టీలో చేరాల్సిందిగా ఆహ్వానించిన విషయం వాస్తవమే. అప్పట్లోనే తిరస్కరించా. బీజేపీలోనే కొనసాగుతానని తెగేసి చెప్పా' అన్నారు. తన భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు వైసీపీలో చేరినప్పుడు, తమ కుమారుడు ఆ పార్టీలోకి వెళ్లినప్పుడు తాను బీజేపీలో ఉన్నా అభ్యంతరం లేదని ఆ పార్టీ నేతలే చెప్పారని గుర్తు చేశారు.

కౌలు రైతు ఆత్మహత్య

రాంబిల్లి, అక్టోబరు 29: వర్షాలకు పంట దెబ్బతినడంతో ఆవేదనకు గురై విశాఖ జిల్లా రాంబిల్లి మండలం దిమిలి గ్రామానికి చెందిన కౌలు రైతు గేదెల శ్రీనివాసరావు(38) సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, మృతుడు కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గేదెల శ్రీనివాసరావుకు సొంతంగా అర ఎకరా భూమి ఉంది. మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. గత ఏడాది వరి సాగుచేయగా పంట దెబ్బతినడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. ఈ ఏడాది వడ్డీకి అప్పు తెచ్చి వరి వేశాడు. ఇటీవలి వర్షాలకు పంట ముంపునకు గురై దెబ్బతినడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

కొరత వల్లే కొరకొర!

(మొదటి పేజీ తరువాయి)

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే ఇసుకను సిద్ధం చేసి ఉంచుతారు. ఇది ప్రతిఏటా జరిగేదే. ఈసారి ఈ విషయాన్ని 'విస్మరించారు'. జగన్ సర్కారు మే నెలాఖరులో అధికారంలోకి వచ్చీ రాగానే... 'ప్రక్షాళన' పేరిట ఇసుక రీచ్‌లన్నీ మూసివేశారు. అప్పటికి వానల్లేవు. వరదలూ రాలేదు. కానీ... ఇసుకను అందుబాటులోకి తేలేదు. అక్కడే తొలి దెబ్బ పడింది. రోజురోజుకూ పరిస్థితి తీవ్రమైంది. అయినా... ప్రభుత్వం లెక్కచేయలేదు. ఈలోపు ఎగువన భారీ వర్షాలు కురిశాయి. కృష్ణా నదిలో ఒక్కో ప్రాజెక్టు దాటి వరద ప్రవాహం వస్తున్నప్పుడు కూడా ఇసుక విషయంలో అప్రమత్తం కాలేదు. గోదావరిదీ అదే పరిస్థితి. వెరసి... దాదాపు ఐదు నెలలుగా ఇసుకకు కొరత ఏర్పడింది. అందుబాటులో ఉన్న ఇసుక ధర కూడా కొండెక్కింది. దీని ఫలితమే... భవన నిర్మాణ రంగంలో సంక్షోభం!

విజయవాడ ధర్నా చౌక్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన, ధర్నా

'మద్యం'పై ఒకలా... ఇసుకకు మరోలా!

మద్యం విషయంలో ప్రభుత్వం నూతన విధానం ప్రవేశపెడతామని ప్రకటించింది. ఏటా 20శాతం షాపులను తగ్గించడం ద్వారా దఫాల వారీ మద్యనిషేధం అమలు చేస్తామంది. అలాగని... కొత్త విధానం వచ్చేదాకా మద్యం దుకాణాలను మూసి వేయాలని ఆదేశించలేదు. అవి యథాతథంగా నడిచాయి. కానీ, ఇసుక విషయంలో ఇలా చేయలేదు. మూడు నెలల్లో కొత్త విధానం తీసుకొస్తామని చెబుతూ... పాత విధానానికి మాత్రం పాతరేసింది. అప్పటి వరకు నడుస్తున్న 200ల ఇసుక రేవులను ఒక్కసారిగా ఆపేసింది. రోజుకు లక్షన్నర టన్నుల ఇసుక ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా అవుతున్న పరిస్థితిలో ఒక్కసారిగా కుదుపు ఏర్పడింది. దీంతో భవన నిర్మాణ రంగానికి 'ఆక్సిజన్' ఆపివేసినట్లయిందని బిల్దర్లు తెలిపారు. తీవ్రమైన కొరత... ఇసుక దొరకడం లేదన్న భయంతో డిమాండ్ మరింత అధికమైపోయింది. అప్పటివరకు రూ.1500లు ఉన్న ట్రాక్టర్ ఇసుక ధర క్రమక్రమంగా పెరుగుతూ రూ.7వేలకు చేరింది. పరిస్థితిని గమనించిన ప్రభుత్వం కొన్ని రీచ్‌లను ప్రారంభించేందుకు అనుమతించింది. అయితే, ఒక్కసారిగా 200ల రీచ్‌లను రోజులతరబడి మూసేసి, భారీ కొరత ఏర్పడిన తర్వాత కేవలం 50 రీచ్‌లను మాత్రమే తెరవడం ఏమాత్రం ఫలితమివ్వలేదు.

ఆ తర్వాతా జాప్యమే...

సెప్టెంబరు 5 నుంచి ఇసుక కొత్త విధానం అమలులోకి వచ్చింది. కానీ... త్వరలో ఇసుక విధానం వస్తుంది' అని ప్రభుత్వం ప్రకటించింది. అంటే... ఆ తేదీ నాటికి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచేందుకు 'రెడీ టు రిలీజ్' అన్నట్లుగా అన్ని చర్యలు తీసుకోవాలి. కానీ, ఈ ముందస్తు కసరత్తు పకడ్బందీగా జరగలేదు. పాత విధానంలో నేరుగా రీచ్‌లలోకి వాహనాలు వెళ్లిపోయేవి. అక్కడే లోడింగ్ జరిగేది. నూతన విధానంలో తెలంగాణ తరహాలో రీచ్‌ల నుంచి స్టాక్ పాయింట్‌కు తీసుకువచ్చి అక్కడి నుంచి విక్రయించాలని నిర్ణయించారు. కానీ... స్టాక్ పాయింట్లకు తగినంత ఇసుకను ముందుగా తరలించలేదు. ఆ తర్వాత వరదలు రావడం, దాంతో రీచ్‌లలోకి నీళ్లు రావడంతో చాలాచోట్ల ఇసుక తరలింపు అవకాశం లేకుండా పోయింది. నిజానికి... గోదావరి, కృష్ణా నదుల్లో అనేక చోట్ల పడవల ద్వారా ఇసుక తీసే అవకాశం ఉంది. గతంలో ఇలా తీసిన సందర్భాలూ ఉన్నాయి. కానీ, ఆ ప్రత్యామ్నాయం కూడా పెద్దగా కార్యాచరణలోకి రాలేదు.

దళారుల రంగ ప్రవేశం

పలురకాల కారణాలతో ఐదు నెలలుగా ఇసుక కొరత కొనసాగుతూనే ఉంది. ఒక్కసారి కూడా కొరతను అధిగమించేలా... కావాల్సినంత ఇసుక సరఫరా చేసేలా ఏర్పాట్లు జరగలేదు. కొరత కొనసాగడం దళారులకు వరంగా మారింది. కాసులు పెట్టేవాళ్లకు వందల కిలోమీటర్ల దూరం నుంచి ఇసుక సరఫరా సాగింది. గోదావరి నుంచి కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలకు... అదేవిధంగా కృష్ణా నదినుంచి కొన్ని ఇతర ప్రాంతాలకు దళారుల ద్వారా ఇసుక సరఫరా అడ్డులేకుండా జరిగింది. కాకపోతే... ఒకటే తేడా. డబ్బు లెక్కచేయని వాళ్లు, నిర్మాణం ఆగిపోతే అంతకంటే ఎక్కువ నష్టం వస్తుందనుకున్న వాళ్లు ధరను పట్టించుకోకుండా ఇసుక దక్కించుకున్నారు. ఇతరులు మాత్రం నిర్మాణాలు ఆపివేశారు. ఈ ప్రభావం మేస్త్రీలు, సెంట్రింగ్ వర్కర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, పెయింటర్లు, ఇంటీరియర్ డిజైనర్లు... ఇలా భవన నిర్మాణంతో ముడిపడిన ప్రతి ఒక్కరి మీద పడింది.

ఇలా చేస్తేనే పరిష్కారం

తాజాగా ప్రభుత్వం ఇసుకపైనే పూర్తి దృష్టిపెట్టాలని నిర్ణయించింది. 'ఇసుక వారోత్సవాలు' నిర్వహించి... ఆ ఏడురోజుల పాటు ఇసుక సరఫరాపైనే దృష్టి పెడతామని స్వయంగా ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. నిజంగానే ఇది తక్షణ అవసరం. 'అడిగిన వాళ్లకు అడిగినంత ఇసుక ఇవ్వగలిగితే ధర దానంతటదే దిగొస్తుంది. దళారులూ ఉండరు. ఇందుకు... గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి తదితర నదుల్లోని రీచ్‌లన్నింటినీ ఒకేసారి ప్రారంభించాలి. వందల సంఖ్యలో ఉన్న పట్టా రీచ్‌లలోనూ ఇసుక తవ్వకాలు మొదలుపెట్టాలి. అప్పుడు కొరత తీరుతుందని నిర్మాణ రంగ నిపుణులు చెబుతున్నారు.

ఇసుకోత్సవాలు!

(మొదటి పేజీ తరువాయి)

రిపేరు చేస్తున్నాం. ఎక్కడైనా అక్రమాలు జరిగితే అడ్డుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలకు ఎప్పుడో చెప్పాను. అక్రమాలను అడ్డుకునే గ్రీన్ కార్డు ఎస్పీ, కలెక్టర్లకు ఉంది. కానీ పండ్లిచ్చే చెట్టుమీదే రాళ్లు వేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా వర్షాలు కురుస్తున్నాయి.. వరద లొస్తున్నాయి. ఇలా వర్షాలు కురవడం రైతులకు మంచిదే. వరదల వల్ల గత పాలకులు దోచేసిన ఇసుక స్థానంలో కొత్త ఇసుక వచ్చి చేరుతోంది. ఇదీ మంచిదే. కానీ రాబందుల్లా మనపై ఆరోపణలు చేస్తున్నారు. వరదల కారణంగా 90 రోజులుగా ఇసుకను ఆశించినంత రీతిలో తీయలేకపోతున్నాం. వచ్చేవారానికి వరదలు తగ్గుతాయని భావిస్తున్నాం. ఇసుక అందుబాటులోకి వస్తుంది. కలెక్టర్లు సిద్ధంగా ఉండాలి. ఇసుక వారోత్సవం నిర్వహిద్దాం. మళ్లీ ఎవరూ మాట్లాడకుండా చేద్దాం. దుష్ప్రచారాలను వెంటనే ఖండించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఇసుక వెళ్లకూడదు. డీజీపీ స్వయంగా దగ్గరుండి ఇసుక అక్రమ రవాణాను నిరోధించాలి. ఇందుకోసం నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. ప్రభుత్వం ఎంత బాగా చేస్తున్నా విమర్శలు వస్తున్నందున స్పందించాలి. తప్పులు జరగకుండా చూసుకోవాలి' అని సూచించారు.

ఉపాధి దొరకలేదనడం సరికాదు..

భవన నిర్మాణ కార్మికులకు ఇంతకు ముందు పని దొరికేది.. ఇప్పుడు దొరకలేదనడం సరికాదని సీఎం స్పష్టం చేశారు. గతంలో అవినీతి, మాఫియాలతో తరలించేవారన్నారు. ఇప్పుడు ప్రభుత్వమే ఇసుక తరలిస్తున్నందున మరింతగా పనులు వారికి లభిస్తాయని చెప్పారు. పనులు దొరకలేదన్న సమస్యే తలెత్తదన్నారు. వాగులు, వంకల్లో సుమారు 70 చోట్ల రీచ్‌లను గుర్తించారని.. గ్రామ సచివాలయాల్లో ఎవరైనా చలానా కట్టి 20 కిలోమీటర్ల వరకూ ట్రాక్టర్ ద్వారా తరలించుకోవచ్చని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ఎవరైతే ఉన్నారని చెబుతున్నారో.. వారు గ్రామ సచివాలయం ద్వారా ఇసుక రీచ్‌ల్లో పనిచేసుకోవచ్చని స్పష్టం చేశారు. వరద తగ్గినవెంటనే ఆ రీచ్‌ల్లో ఎవరు పనులు అడిగినా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తప్పులు చేయకున్నా చేస్తున్నామని పదే పదే ఆరోపణలు చేస్తున్నప్పుడు వాటిని ఖండించాలని అధికారులకు సీఎం సూచించారు. ఇసుక కిలోమీటరుకు రూ.4.90 చొప్పున రవాణా చార్జీ కింద నిర్ణయించామని.. దీనికి ఎవరైనా ముందుకు వస్తానంటే.. వెంటనే రమ్మనాలని చెప్పారు. '267 రీచ్‌లు ఉంటే వరదల కారణంగా 69 చోట్ల మించి ఇసుకను తీయలేకపోతున్నాం. ఇప్పుడు నవంబరు వస్తోంది. కచ్చితంగా వరదలు తగ్గుతాయి. వచ్చే వారం రోజుల్లో పరిస్థితులు మెరుగుపడతాయి. వెంటనే ఇసుకను భారీగా అందుబాటులోకి తీసుకురావాలి. అప్పటివరకూ వాగులు, వంకలు, చిన్న నదుల్లో గుర్తించిన 70 చోట్ల రీచ్‌ల్లో వెంటనే తవ్వకాలు ప్రారంభించాలి' అని జగన్ నిర్దేశించారు. ఇంత పారదర్శకంగా చేస్తున్నామని.. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు.

దౌర్జన్యంగా పంటల కోత

- కర్నూలులో వైసీపీ దుశ్చర్య

ఎమ్మిగనూరు, అక్టోబరు 29: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం పార్లపల్లిలో వైసీపీ నాయకులు.. రైతులు సాగు చేసుకొంటున్న భూముల్లో దౌర్జన్యానికి దిగారు. పొలంలోని సజ్జపంటను రైతుల ఎదుటే బలవంతంగా కోసుకెళ్లిపోయారు. ఆ వివరాల్లోకి వెళితే.. పార్లపల్లిలోని మాన్యం భూమిని కొందరు రైతులు సాగు చేసుకుంటున్నారు. వీరు మొదటినుంచీ టీడీపీ మద్దతుదారులు. వైసీపీ అధికారంలోకి వచ్చిన గత ఐదు నెలలుగా వీరిపై రాజకీయ వేధింపులు పెరిగాయి. ఈ క్రమంలో ఆదివారం ఒక అధికారపార్టీ నాయకుడు ఈ గ్రామానికి చెందిన భీమన్న అనే రైతు సాగు చేసిన 4.50 ఎకరాల సజ్జ పంటను ఆదివారం దౌర్జన్యంగా కోయించేశాడు. మంగళవారం అదే గ్రామానికి చెందిన గుడి పూజారి కేశన్న 5.30 ఎకరాల్లో సాగు చేస్తున్న సజ్జపంటను కోయించి బలవంతంగా ఎత్తుకెళ్లారు. ఈ విషయంపై బాధితులు కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అయినా, తమకు న్యాయం జరగలేదని భీమన్న వాపోయాడు. తన తమ్ముడు టీడీపీలో తిరగడం వైసీపీ నాయకుల కన్నెర్రకు కారణమయిందని పార్లపల్లి పూజారి కేశన్న వాపోయారు.

పార్లపల్లి గ్రామంలో రైతు పొలంలోని సజ్జపంటను బలవంతంగా కోసేస్తున్న దృశ్యం

మొక్కను నాటి నీళ్లు పోస్తూ 'వన రక్షణ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పవన్ కల్యాణ్

మొక్కలు నాటితే నరకానికి వెళ్లరు

- వన భోజనాలు వర్గ, కులాలుగా జరగొద్దు: పవన్
- హైదరాబాద్ ఫాంహౌస్‌లో 'వన సంరక్షణ' ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): "ఒక్కో రావి, వేప, మర్రి మొక్క.. పది రకాల పూల మొక్కలు.. ఐదు మామిడి మొక్కలు, రెండేసి దానిమ్మ, నారింజ మొక్కలు నాటినవారు నరకానికి వెళ్లరు. వేద వ్యాసుడు రాసిన 'శ్రీ వరాహ పురాణం'లో ఈ విషయం ఉంది" అని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. భూదానం, గోదానం వల్ల ఎంత పుణ్యం వస్తుందో మొక్కలను నాటి సంరక్షించడం వల్ల అంతే పుణ్యం వస్తుందని ఈ పురాణం చెబుతోందని ఆయన పేర్కొన్నారు. కార్తిక మాసంలో పార్టీ చేపట్టిన వన సంరక్షణ కార్యక్రమాన్ని మంగళవారం హైదరాబాద్ శివారులోని తన ఫాంహౌస్‌లో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 'వన రక్షణ' అనే పేరును ఖరారు చేశారు. అనంతరం మాట్లాడారు. కార్తీక మాసంలో నిర్వహించే వన భోజనాలు వర్గ, కుల భోజనాలు కాకూడదని అన్నారు. అన్ని వర్గాల వారు కలిసి వన సంరక్షణ దిశగా వేసే వన సమారాధన వేదికలు కావాలని పిలుపునిచ్చారు. 'వన రక్షణ' ఒక నెలకే పరిమితం కాదని.. నిరంతరాయంగా సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు భాగస్వాములయ్యేలా చూడాలని కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాకు చెందిన పద్మశ్రీ పురస్కారగ్రహీత వనజీవి రామయ్యని తాను కలుస్తానని చెప్పారు.

నెలంతా ద్రవాహారమే

తాను కార్తీక మాస దీక్షను చేపట్టానని పవన్ కల్యాణ్ ట్విటర్ ద్వారా తెలిపారు. ఈ నెలంతా ఆయన ఘనాహారం స్వీకరించరని, ద్రవాహారం మాత్రమే తీసుకుంటారని జనసేన వర్గాలు తెలిపాయి.

బంగారమైనా దొరుకుతోంది

ఇసుక దొరకడం లేదు

- కార్మికుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే
- సీఎం వీడియో గేమ్స్ ఆడుకుంటున్నారు
- వేధిస్తున్న అధికారుల జాబితా రెడీ
- కృష్ణా జిల్లా టీడీపీ భేటీలో చంద్రబాబు

అమరావతి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బంగారమైనా దుకాణాల్లో దొరుకుతోంది గానీ ఇసుక మాత్రం దొరకడం లేదని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇసుక ధర సిమెంటు ధరను మించిపోయిందన్నారు. సిమెంటు బస్తా రూ.250 అయితే ఇసుక బస్తా రూ.300 పలుకుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో నాలుగైదు వేలకు దొరికిన లారీ ఇసుక ఇప్పుడు రూ.40 వేలయిందని బాధపడ్డారు. రాష్ట్రంలో తవ్వుతున్న ఇసుక ఇక్కడ దొరకడం లేదని.. కానీ హైదరాబాద్, బెంగళూరుల్లో ప్రత్యక్షమవుతోందని అన్నారు. మంగళవారం ఆయన విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ సర్వ సభ్య సమావేశంలో ప్రసంగించారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ఇసుక వ్యాపారంలో అయిన కాడికి దండుకుంటున్నారని మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డికి కనిపించడం లేదా అని నిలదీశారు. 'బయటకు వస్తే కనిపిస్తుంది. కానీ ఆయన హాయిగా ఇంట్లో కూర్చుని వీడియో గేమ్స్ ఆడుకుంటున్నారట. ఇదా పాలన? దీనికి ఏం పేరు పెట్టాలి' అని ధ్వజమెత్తారు. ఇసుక లభ్యత లేక పనులు ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులు దయనీయ పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆ ఆత్మహత్యలన్నీ ప్రభుత్వం చేసిన హత్యలేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అడుగడుగునా మోసమే విధానంగా పాలన సాగుతోందని విమర్శించారు. ఇంకా ఏమన్నారంటే..

కృష్ణా జిల్లా టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ కేశినేని నానీతో పార్టీ అధినేత చంద్రబాబు

వంశీపై తప్పుడు కేసు..

'టీడీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్న అధికారుల లెక్కలన్నీ నేను రాసి పెట్టుకుంటున్నా. ఇక గతంలో మాదిరిగా ఉండను. మళ్లీ మేం వస్తాం. మేమొచ్చాక ఇలా వేధింపులకు పాల్పడిన వారు వడ్డీతో మూల్యం చెల్లించాల్సి వస్తుంది. గన్నవరం నియోజకవర్గంలో ఒక వైసీపీ నేత డ్రాప్షు పంపిస్తే అక్కడి ఎమ్మార్వో దానిని యథాతథంగా ఎస్పీకి పంపారు. దానిని ఆధారం చేసుకుని పోలీసులు టీడీపీ ఎమ్మెల్యే వంశీపై కేసు పెట్టారు. వైసీపీ నేతలు రాసిచ్చినట్లు కేసులు పెడతారా? ఆ ఎమ్మార్వో ఉద్యోగం పోవడం ఖాయం. ఇళ్ల పట్టాల ఫోర్జరీ జరిగితే ముందు ఆ ఎమ్మార్వోపైనే కేసు పెట్టాలి. ఇవన్నీ చూస్తున్నాం. వంశీతో మాట్లాడాలని ఎంపీ నాని, మాజీ ఎంపీ కొనకళ్లకు చెప్పాం. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే వైసీపీ నేతల్లో ఒక్కరైనా బయటకు వచ్చేవారా? బాబాయిని చంపినవాళ్లను పట్టుకోవడం చేతగానివాళ్లు మనపై కేసులు పెడతారా? కోడి కత్తి కేసు ఏమైంది? వీరి వేధింపులు తట్టుకోలేక సీనియర్ నేత కోడెల శివప్రసాదరావు ఆత్మహత్య చేసుకున్నారు. తల్లీతండ్రీ లేని బిడ్డ అఖిలప్రియ కుటుంబాన్ని రకరకాలుగా వేధిస్తున్నారు. చింతమనేని ప్రభాకర్‌పై ఇంకా ఫిర్యాదులివ్వాలని అక్కడి ఎస్పీ విలేకరుల సమావేశం పెట్టి పిలుపిస్తున్నారు. దివాకర్ ట్రావెల్స్‌కు చెందిన 40 బస్సులపై కేసులు నమోదు చేశారు. నాపై కేసులు పెడతానని డీజీపీ బెదిరిస్తున్నారు. ఏం పెడతారో పెట్టుకోండి. ఒక వైసీపీ నేత ఒక మహిళను ఇంట్లో పెట్టి బంధించి అత్యాచార ప్రయత్నం చేస్తే ఈ డీజీపీకి కనిపించదా? మా ప్రభుత్వంలో ఇలా జరిగి ఉంటే తాట తీసేవాళ్లం. దాచేపల్లిలో ముక్కుపచ్చలారని ఒక బాలికపై అత్యాచారం జరిగితే ఏం చర్య తీసుకున్నారు? మన హయాంలో ఇలా జరిగిన సంఘటనలో మన చర్యలకు భయపడి నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పుడు చర్యలేమిటని మంత్రిని ఎవరైనా నిలదీస్తే వారిపైనే కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. తప్పుడు కేసులకు, జైళ్లకు టీడీపీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదు. ఎన్టీఆర్ పెట్టిన పార్టీలో ఉన్న మనం కొడమ సింహాల్లా అన్యాయాలపై పోరాడాలి. తప్పుడు కేసులు పెట్టిన ప్రతి అధికారికీ శిక్ష తప్పదు'

..అయినా సిగ్గులేదు

'టీవీ చానళ్ల ప్రసారాలను నిలిపివేసినందుకు ట్రైబ్యునల్ రోజుకు రూ.లక్ష జరిమానా విధించినా ఈ ప్రభుత్వానికి సిగ్గు లేదు. పేపర్లు, టీవీలపై కేసులు పెడతామని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుని దానిని చాటింపు వేసుకుంటున్నారు..'

జే ట్యాక్స్ కట్టకుంటే రద్దే!

'పోలవరం, బందర్ పోర్టు పనులు ఎందుకు రద్దు చేశారు? జే ట్యాక్స్ కట్టకపోతే రద్దు చేస్తారా? ధరలన్నీ తగ్గినా.. ఒక్క మద్యం రేటే ఎందుకు పెరిగింది? వైసీపీ కార్యకర్తలు ఊరూరా బెల్టు షాపులు పెట్టి మద్యం అమ్ముతున్నారు. జే ట్యాక్స్, కార్యకర్తల ట్యాక్స్ కలిపి మద్యం తాగేవారిపై డబుల్ ట్యాక్స్ పడుతోంది. మనం కరెంటు చార్జీలు పెంచలేదు. వీళ్లు కరెంటు ఇవ్వకపోగా రేపో ఎల్లుండో చార్జీలు పెంచబోతున్నారు. పీపీఏల విషయంలో మనపై ఆరోపణలు చేసి చివరకు చతికిలబడ్డారు. మనం పింఛను రూ.200 నుంచి 2 వేలకు పెంచాం. వీళ్లు 2 వేల నుంచి కేవలం రూ.250 పెంచారు. రైతులకు ఇవ్వడానికి డబ్బుల్లేవంటున్నారు గానీ.. వలంటీర్లుగా ఉన్న వారి కార్యకర్తలకు మాత్రం కోట్ల రూపాయలు జీతాలుగా ఇస్తున్నారు. అగ్రిగోల్డ్ బాధితులను, కౌలు రైతులను మోసం చేశారు. ప్రజా వేదిక ఏం పాపం చేసుకుందని కూలగొట్టారు? కార్మికులకు పనులు కల్పించలేకపోగా వారికి కడుపు నింపే అన్న క్యాంటీన్లు కూడా రద్దు చేశారు. రివర్స్ టెండరింగ్ రిజర్వు టెండరింగ్‌గా మారింది. పోలవరంలో రివర్స్ టెండరింగ్‌లో రూ.750 కోట్లు మిగులు అబద్ధం. నిజానికి దానివల్ల రూ.7,500 కోట్లు నష్టం వాటిల్లుతోంది. దానిని నిరూపించడానికి నేను సిద్ధం. జగన్ పాలన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూడా చులకనైపోయింది. జగన్ కథేమిటో ఆరు నెలల్లో తెలుస్తుందని.. అప్పుడు చెబుతానని కేసీఆర్ అంటున్నారు. తెలంగాణ మీదుగా నదుల అనుసంధానం కబుర్లు అయిపోయాయి.'

ప్రజల్లో ఉన్నవారికే పదవులు..

'మనది 75 లక్షల మంది సభ్యుల కుటుంబం. ఎవరికి ఏ కష్టంవచ్చినా అందరం అండగా ఉంటాం. కులం, మతం, ప్రాంతం పేరుతో మనపై దుష్ప్రచారం చేశారు. వాటిని బలంగా తిప్పికొట్టి ప్రజల్లో అవగాహన పెంచాలి. బీసీలు, కాపులు, మాదిగల్లో మునుపటి ఆదరణ పొందాలి. పనిచేసేవాళ్లు నా వద్దకు రారు. ఫైరవీలు చేసేవాళ్లే వస్తుంటారు. వారి ప్రభావంతో కొన్ని తప్పులు చేశాం. ఇకపై అటువంటివి జరగనివ్వం. పార్టీ పదవులకు ఇకపై నామినేషన్లు చెల్లవు. ఎవరు ప్రజల్లో ఉంటారో వారికే పదవులు.'

పట్టిసీమ నీళ్లిస్తే రెండు సీట్లా?

'కృష్ణా నదిలో పై నుంచి నీళ్ళు రాని రోజుల్లో ఎంతో శ్రమపడి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లిస్తే కృష్ణా జిల్లాలో టీడీపీని కేవలం రెండు స్థానాల్లోనే గెలిపిస్తారా? రాత్రింబవళ్లూ పనిచేస్తే ఇలాంటి ఫలితం రావడం బాధ కలిగించింది. ఏం మాయ జరిగిందో అర్థం కావడం లేదు. నన్ను అవమానించి టీడీపీని బలహీనపరచాలని కలలు కంటున్నారు. నేను అలాంటి వాటికి భయపడే వాడిని కాను. టీడీపీ దమ్మున్న పార్టీ.' -చంద్రబాబు

జలాశయాలు నిండలేదని ఇప్పుడు గుర్తుకొచ్చిందా?

జలాశయాలు ఎందుకు నింపలేదని ముఖ్యమంత్రి అధికారులను ఇప్పుడు ప్రశ్నించడం హాస్యాస్పదమని చంద్రబాబు అన్నారు. మంగళవారం ఉదయం టీడీపీ శ్రేణులతో ఆయన



సభలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

జాతీయ నాయకుడు ఒక జాతికి నేతగా మిగిలిపోయారు

- చంద్రబాబుకు సొంత పుత్రుడు లోకేశ్.. దత్తపుత్రుడు పవన్
- భూ కుంభకోణంలో ఎవరినీ వదలం: విజయసాయిరెడ్డి

తాటిచెట్లపాలెం(విశాఖపట్నం), అక్టోబరు 29: 'మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకప్పుడు జాతీయ స్థాయి నాయకుడు. ప్రస్తుతం ఒక జాతికి చెందిన నాయకుడిగా మిగిలిపోయారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక చంద్రబాబు, లోకేశ్ దుష్ప్రచారం చేస్తున్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా రకరకాలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబుకు సొంత పుత్రుడు లోకేశ్ కాగా, దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ అని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. మంగళవారం కైలాసపురం డీఎల్‌బీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు తెలుగుదేశం పార్టీని నాశనం చేశారన్నారు. ఇప్పుడేమో బీజేపీకి భజన చేస్తూ తమ ఎంపీలు, ఎమ్మెల్యేలను ఆ పార్టీలోకి పంపిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో వెలుగుచూసిన భూ కుంభకోణంలో ఎవరినీ వదలమని, దీనిపై సిట్ ప్రత్యేక దర్యాప్తు చేపడుతోందన్నారు.

వార్డు వలంటీర్లకు రీనోటిఫికేషన్

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): వలంటీర్లు మానేస్తే ఆ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండు నెలలకు మించి ఖాళీలు ఉండకూడదని, అప్పటివరకూ పక్క వలంటీర్లకు వారి బాధ్యతలు అప్పగించాలని అధికారులను ఆదేశించింది. ఈ క్రమంలో.. పట్టణాల్లో తొలి దశ భర్తీలో ఏర్పడిన ఖాళీలకు మంగళవారం రీనోటిఫికేషన్ జారీచేసింది. పట్టణ ప్రాంతాల్లో 19,170 పోస్టులకు ప్రభుత్వం తాజాగా నోటిఫికేషన్ ఇచ్చింది. డిసెంబరు 1 నాటికి నూతన వార్డు వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని పేర్కొంది. నవంబరు ఒకటో తేదీ నుంచి పదో తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. 15న దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని, 16 నుంచి 20వరకూ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని వివరించింది. డిసెంబరు 1నుంచి నూతన వలంటీర్లు విధుల్లోకి వస్తారని పేర్కొంది.

21 ఏళ్లు దాటితేనే వేట నిషేధ భృతి!

వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే భృతిపై ఆర్థిక శాఖ అనేక షరతులు విధించింది. 21 ఏళ్ల నుంచి 50ఏళ్ల లోపు వారికే భృతి ఇవ్వాలని స్పష్టం చేస్తూనే, ఈ పథకం కింద లబ్ధి పొందే మత్స్యకారులు ఇతర ఉద్యోగాలేమీ చేయకూడదని, ప్రభుత్వం నుంచి మరే పథకం వర్తింపు కాకుండా ఉండాలని నిర్దేశించింది. అక్టోబరు 16న జరిగిన కేబినెట్‌లో భృతిని రూ.4,000నుంచి రూ.10,000కు పెంచడం తెలిసిందే.

ఏడాదిలో డైకీ ఉత్పత్తి

- మంత్రి మేకపాటితో కంపెనీ ప్రతినిధుల భేటీ

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జపాన్‌కు చెందిన ప్రసిద్ధ అల్యూమినియం అల్లాయ్ కంపెనీ 'డైకీ' రాష్ట్రంలో మరో ఏడాదిలో తన ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఇప్పటికే రాష్ట్రంలోని శ్రీసిటీ సెజ్‌లో నిర్మాణ దశలో ఉన్న ఈ ప్లాంటు నుంచి ఉత్పత్తిని ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. డైకీ ప్రతినిధులు మంగళవారం ఇక్కడ రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రోత్సాహకం కోసం ముఖ్యమంత్రి జగన్ పలు చర్యలు తీసుకుంటున్నారంటూ ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. డైకీ కర్మాగారం ద్వారా 500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

ఏఎంటీజెడ్ ఎండీ, సీఈవో ఎంపికకు సెర్చ్ కమిటీ

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్‌కు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంపికకు ప్రభుత్వం ప్రత్యేకంగా సెర్చ్ కమిటీని నియమించింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీకి ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, జీఏడీ(సర్వీసెస్) ముఖ్య కార్యదర్శి, ఏపీఐఐసీ ఎండీ, డీఎంఈ, మరో ఇద్దరు ఎయిమ్స్ స్పెషలిస్టులు సభ్యులుగా ఉంటారు. 30 రోజుల్లో ఈ రెండు పోస్టులకు అర్హులైన వారిని కమిటీ ఎంపిక చేసి ప్రభుత్వానికి తెలియజేయాల్సి ఉంటుంది.

బోధన, జిల్లా ఆస్పత్రులకు స్వతంత్ర ప్రతిపత్తి!

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 11 బోధనాసుపత్రులు, 13 జిల్లా ఆసుపత్రులను స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కేఎస్‌జవహర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో వైద్యవిద్య డైరెక్టర్, ఏపీ వైద్య విధాన పరిషత్ కమిషనర్, ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ మాజీ వీసీ డాక్టర్ ఐవీ రావు, జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్లు సభ్యులుగా ఉంటారు. అయితే, ఈ ఉత్తర్వులపై ప్రభుత్వ వైద్యుల సంఘం(జీడీఏ) తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. దీని వల్ల రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో చాలా ఇబ్బందులొస్తాయని, డైరెక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారని ఆరోపించింది.

పోలవరం నిధుల కోసం ఢిల్లీకి

అమరావతి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు తుది అంచనాల ఆమోదంపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ నెల మూడోవారంలో ఢిల్లీలో భేటీ అయిన కేంద్ర ఆర్థిక శాఖ డైరెక్టరేట్ బృందం.. ఆఖరి సమావేశంలోనూ కొర్రీలు వేసింది. దీంతో.. భూసేకరణ, సహాయ పునరావాసం కార్యక్రమాలపై సందేహాలను నివృత్తి చేసేందుకు పోలవరం ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రత్యేకంగా ఢిల్లీకి పంపారు. రాష్ట్రప్రభుత్వం తుది అంచనాగా పేర్కొన్న రూ.55,548.87 కోట్లకు కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలుపుతుందా లేక కుదిస్తుందా అనే సందేహాలు నెలకొన్నాయి.

సీడీఎస్‌లలో 300 రకాల మందులు!

- 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందించిన సీఎం

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరతను నివారించేందుకు సీఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందని ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. 'సూది లేదు..దూది లేదు' శీర్షికన ఈ నెల 24న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు అదే రోజు వివరణ ఇచ్చారు. తాజాగా సీఎం జగన్ 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందించి మందుల కొరత నివారణకు చర్యలు చేపట్టారు. మందుల సరఫరాదారుల్లో విశ్వాసాన్ని, జవాబుదారీతనాన్ని తీసుకొచ్చేందుకు పాత బకాయిలన్నింటినీ చెల్లించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టిందని జవహర్‌రెడ్డి తెలిపారు. అదనంగా 250 రకాల మందుల కొనుగోలుకు కొత్తగా టెండర్లు పిలిచి ఖరారు చేసిందన్నారు. జిల్లా కేంద్రాల్లోని సీడీఎస్‌లలో 300 రకాల ముఖ్యమైన మందులు, 250 సర్జికల్ ఐటంలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నవంబరు 10 కల్లా రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేస్తామన్నారు.

ఎక్సైజ్ స్టేషన్‌కు రూ.30వేలు

ఎక్సైజ్ స్టేషన్ల ఆర్థిక కష్టాలపై ప్రభుత్వం స్పందించింది. 'టీ నీళ్లకూ డబ్బు లేవు' శీర్షికన మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై తొలుత ఆరాతీసింది. ఇది నిజమేనని నిర్ధారించుకుని వెంటనే ఒక్కో స్టేషన్‌కు రూ.30వేలు విడుదల చేయాలని ఆదేశించింది. ప్రస్తుతానికి ఏపీఎస్‌బీసీఎల్ నుంచి ఈ నిధులు సర్దుబాటు చేసి, బుధ, గురువారాల్లో ఆయా స్టేషన్ల ఖాతాలకు జమచేయనున్నట్లు ఎక్సైజ్ కమిషనర్ ఎంఎం నాయక్ తెలిపారు. ఆర్థిక కష్టాలు నిజమేనని, అయితే నాటుసారాపై దాడులు ఎక్కడా ఆపలేదని ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం అధ్యక్షుడు బి.నర్సింహులు ఓ ప్రకటనలో తెలిపారు.

అధికారులూ భేష్..!

- మీ స్పందన బాగుంది
- ప్రజల్లో సంతృప్తి నెలకొంది
- సీఎం జగన్ వెల్లడి

సీఎం జగన్‌ను కలిసిన జస్టిస్ నాగార్జున రెడ్డి

అమరావతి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల స్థాయి నుంచి జిల్లా వరకూ ప్రజల నుంచి స్వీకరిస్తున్న వినతులపై అధికారులు స్పందిస్తున్న తీరు బాగుందని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రశంసించారు. ఈ విషయంలో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోందని చెప్పారు. వినతుల్లో అధికభాగం ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అంశాలే ఎక్కువగా ఉన్నాయని స్పందన కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఆయన అన్నారు. స్పందన కింద ఇప్పటి వరకూ 6,99,548 వినతులు అందగా.. 5,57,553 (80శాతం) పరిష్కరించామని.. ఇంకా 49,337 వినతులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మరో 92,656 తిరస్కరించామని చెప్పారు. వినతుల పరిష్కారంలో నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా అధికారులు జిల్లాలకు వెళ్తారని.. వీరిలో సీఎం కార్యాలయం నుంచి సెక్రటరీ సాల్మన్ ఆరోఖ్యరాజ్‌తో పాటు వంరికొంత మంది ఉంటారని.. కొందరు పోలీసు అధికారులు కూడా ఉంటారని వెల్లడించారు. వీరు ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు, క్షేత్రస్థాయి అధికారులను కలుస్తారని.. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా వినతులను ఎలా పరిష్కరించాలో వారికి ప్రణాళికలను వివరిస్తారని చెప్పారు. స్టాండర్డ్ ఆపరేషన్స్ ప్రొసీజర్స్‌పై వీరు పని చేస్తారన్నారు. నవంబరు 5 నుంచి ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. తన కళ్లూ చెవులూ కలెక్టర్లు, ఎస్పీలేనని.. స్పందనపై వచ్చే వినతులను నాణ్యతతో పరిష్కరించగలిగినప్పుడే వారికి మంచి పేరు వస్తుందన్నారు. పనితీరు బాగుంటే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి అన్నదే కనిపించకూడదన్నారు. ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్లలో అవినీతి లేకుండా చూడాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. మీరు నవ్వుతూ ప్రజలను ఆహ్వానించినప్పుడే 50 శాతం సంతృప్తి ఉంటుందని చెప్పారు.

ఇళ్లపట్టాలపై ప్రత్యేక దృష్టి

ఇళ్ల పట్టాల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించామని సీఎం అన్నారు. ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అర్బన్ ప్రాంతాల్లోనూ ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇక్కడ అభ్యంతరం లేని చోట్ల రెండు సెంట్ల భూమి వరకూ ఒక రూపాయికే రిజిస్ట్రేషన్ చేయిస్తామన్నారు. వలంటీర్ల పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసా మీద వచ్చేవారం దృష్టి సారిస్తామన్నారు. భరోసా కింద కౌలు రైతుల చేతిలో డబ్బు పెట్టామని.. దీనివల్ల ఇంకా పనులు కల్పించే వీలుంటుందని చెప్పారు.

జనవరి ఫస్టుకల్లా పూర్తి స్థాయి సచివాలయాలు

డిసెంబరు 15 నాటికే గ్రామ సచివాలయాలు పనిచేయడం ప్రారంభించాలని.. జనవరి ఒకటో తేదీ నాటికి పూర్తి స్థాయిలో పనిచేస్తాయని సీఎం చెప్పారు. కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానరు, లామినేషన్ యంత్రం తదితర సామగ్రంతా సెక్రటేరియేట్‌లో ఉండాలన్నారు. జనవరి 1 నుంచి రేషన్ కార్డులు, పెన్షన్ కార్డులు గ్రామ సచివాలయాల్లోనే ప్రింటింగ్ చేసి ఇచ్చేలా వ్యవస్థ ఉండాలని చెప్పారు. నవంబరు 1 తేదీ నుంచి హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరుల్లో ఆరోగ్యశ్రీ అమలవుతుందని సీఎం వెల్లడించారు. 'కంటివెలుగు' రెండో విడత నవంబరు 2 నుంచి మొదలవుతుందన్నారు.

7న అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు

నవంబరు 7వ తేదీన అగ్రిగోల్డ్ బాధితులకు సంబంధించి పేమెంట్లు విడుదల చేస్తామని సీఎం చెప్పారు. రూ.10వేల లోపు డిపాజిట్ చేసిన 3,69,655 మందికు రూ.264 కోట్లు అందించనున్నట్లు చెప్పారు.

14 నుంచి నాడూ-నేడూ

నవంబరు 14 నుంచి పాఠశాలల్లో నాడూ నేడూ కార్యక్రమం ప్రారంభమవుతుందని జగన్ చెప్పారు. తొలివిడతలో 15 వేలకు పైగా స్కూళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని.. వచ్చే మార్చి 30 కల్లా ఇవి పూర్తవుతాయని తెలిపారు. బాత్‌రూమ్, నీళ్లు, ఫర్నీచర్, బ్లాక్‌బోర్డు, కాంపౌండ్‌వాల్, ఫినిషింగ్, పెయింట్స్, ఫాన్లు ఈ సదుపాయాలన్నీ స్కూళ్లలో ఉండాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నుంచి ఒకటో తరగతి నుంచి 9వ తరగతి దాకా.. మరుసటి ఏడాది 10వ తరగతి దాకా ఇంగ్లిష్ మీడియంలో స్కూళ్లు నడుస్తాయన్నారు.

21న మత్స్యకారులకు సబ్సిడీ

నవంబరు 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు లీటరు డీజిల్ మీద రూ.6.03 ఉన్న సబ్సిడీని రూ.9కి పెంచామని సీఎం తెలిపారు. దీనికి సంబంధించి 81 పెట్రోల్ బంకులను గుర్తించామన్నారు. వేట సమయంలో ఎన్నికలు వచ్చాయి కాబట్టి.. సముద్రంలో వేట నిషేధ కాలంలో చెల్లించాల్సిన సొమ్ము రూ.10 వేలిస్తున్నామని చెప్పారు. డిసెంబరు 3న 'వైఎస్ ఆర్ లా నేస్తం' ప్రారంభిస్తామని ప్రకటించారు.

కొత్త ప్రియుడిపై మోజుతోనే..

- దొరికిపోతాననుకోలేదంటూ కీర్తి కన్నీళ్లు

హైదరాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): కొత్త ప్రియుడి మోజులో పడి పాత ప్రియుణ్ని వదిలించుకోవాలనుకుంది. 'ఇదేం పని' అంటూ మందలించిన తల్లిపై కోపం పెంచుకుంది. కొత్త ప్రియుడితో కలిసి నిర్దాక్షిణ్యంగా 'అమ్మ'ను చంపేసింది!! తల్లి మృతదేహాన్ని రైల్వే ట్రాక్ దగ్గర పారేస్తే తాను చంపిన విషయం ఎవరికీ తెలియదనుకుంది. ఇప్పుడు అన్నీ బయటపడడంతో 'ఇలా దొరికిపోతాననుకోలేదు.. కేసులతో గొడవ అవుతుందనుకోలేదు.. జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఊహించలేదు' అంటూ పోలీస్‌స్టేషన్‌లో కన్నీళ్లు పెడుతోంది. తల్లిని చంపిన కేసులో నిందితురాలైన కీర్తి కథ ఇది. కీర్తి ముందుగా బాల్‌రెడ్డి అనే యువకుడిని ప్రేమించింది. ఆ విషయం ఇద్దరి కుటుంబసభ్యులకూ తెలియడంతో వారికి పెళ్లి చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో కీర్తి బాల్‌రెడ్డి వల్ల గర్భం దాల్చింది. ఆ గర్భాన్ని తొలగించుకునేందుకు తన ఇంటి పక్కన ఉండే శశి అనే యువకుడి సాయం తీసుకుంది. శశి తనకు వరుసకు అన్నయ్య అవుతాడంటూ బాల్‌రెడ్డికి పరిచయం చేసింది. ముగ్గురూ కలిసి జనవరిలో మహబూబ్‌నగర్ జిల్లా అమన్‌గల్ ప్రాంతానికి వెళ్లి ఒక గదిని అద్దెకు తీసుకుని ఉన్నారు. కీర్తి అక్కడ గర్భస్రావం(అబార్షన్) చేయించుకున్నట్లు సమాచారం. అయితే, ఈ అవకాశాన్ని అనుకూలంగా మార్చుకున్న శశి.. 'నాకు లొంగిపోకపోతే మీ అమ్మానాన్నలకు చెబుతా' అంటూ కీర్తిని బెదిరించడం ప్రారంభించాడు. శశికి లొంగిపోయిన కీర్తికి.. ఆ తర్వాత అతడే లోకమయ్యాడు. కానీ, అందుకు తల్లి అడ్డు చెప్పడంతో చంపేశారు.

'కమ్మరాజ్యంలో కడపరెడ్లు' మార్చాలి

- సెన్సార్ బోర్డులో బీజేవైఎం నేతల ఫిర్యాదు

హైదరాబాద్, అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): 'కమ్మరాజ్యంలో కడపరెడ్లు' సినిమా టైటిల్‌ను మార్చాలని ఏపీ బీజేవైఎం డిమాండ్ చేసింది. డబ్బులు సంపాదించడం కోసం సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని సెన్సార్ బోర్డులో యువమోర్చా అధ్యక్షుడు రమేశ్ నాయుడు మంగళవారం ఫిర్యాదు చేశారు. కాగా, సమాజంలో కుల, ప్రాంతీయ వర్గాలను రెచ్చగొట్టి సినిమాలు తీసి లబ్ధి పొందాలని చూస్తున్న రామ్‌గోపాల్ వర్మను రాష్ట్రం నుంచి బహిష్కరించాలని, సినిమాను విడుదల చేయకూడదని బీజేపీ ఏపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

'ప్రజారవాణా'కు పచ్చజెండా!

- 1న ఆర్టీసీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం
- వర్ల రాజీనామాకు సర్కారు ఆమోదం

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీ విలీన ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రోడ్డు రవాణా సంస్థను ప్రజా రవాణా శాఖగా మార్చే ప్రక్రియకు నవంబరు 1న కీలక అడుగు పడనుంది. ఆర్టీసీని విలీనం చేయడం కుదరక పోవడంతో సిబ్బందిని మాత్రమే ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు నేతృత్వంలో ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసి, నవంబరు లోపే నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల సమావేశమైన కమిటీ తమకు అనుబంధంగా రవాణ, న్యాయ, ఆర్థిక, సాధారణ పరిపాలన శాఖల నుంచి అడిషనల్ సెక్రటరీ స్థాయి అధికారులతో మరో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ రెండు కమిటీలు వేగంగా పనిచేస్తున్నాయి. నవంబరు 1న ఆర్టీసీ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసిన ఇన్‌చార్జి ఎండీ కృష్ణబాబు అజెండాలో పలు కీలకాంశాలను చేర్చినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్టీసీగా ఉన్న సంస్థను ఇకపై ప్రజా రవాణా విభాగం(పీటీడీ)గా మార్చేందుకు బోర్డు ఆమోదం తెలపనుంది. సంస్థలో పనిచేస్తున్న 52వేల మంది కార్మికులు, సిబ్బంది, అధికారులను పీటీడీలో విలీనం చేసేందుకు బోర్డు పచ్చజెండా ఊపనుంది. సంస్థ ఆస్తులు, అప్పులు, బస్సులు ఆర్టీసీ పరిధిలోనే ఉంటాయి. తెలంగాణతో ఆస్తుల పంపిణీ తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో యాజమాన్యం ఉన్నట్లు తెలిసింది.

పీటీడీ నుంచే జనవరి జీతాలు

ఆర్టీసీ సిబ్బంది జీత భత్యాలను జనవరి నుంచి ప్రజా రవాణా విభాగం ద్వారా చెల్లించనున్నారు. ఏటా రూ.3,300 కోట్ల వరకు సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న సంస్థ సుమారు రూ.1200 కోట్ల నష్టాన్ని చవిచూస్తోంది. అయితే, 2020 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు చెల్లించనున్న నేపథ్యంలో ఆర్టీసీపై 3,300 కోట్ల రూపాయల భారం తగ్గుతుంది. నష్టం పోను రూ.2 వేల కోట్లు మిగలనుంది. దీంతో ఈ మొత్తాన్ని అప్పులు తీర్చేందుకు వినియోగిస్తారు.

సిబ్బంది రుణాలకు రూ.50 కోట్లు

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆర్టీసీ.. సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది నిధులను కూడా వాడుకుంది. దీంతో సీసీఎస్, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ తదితర లోన్లు ఆగిపోయాయి. ఈ విషయమై వైఎస్సార్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకుడు చల్లా చంద్రయ్య, సుబ్రహ్మణ్యం, శేషగిరి, వీవీ రావు బృందం ఎండీ కృష్ణబాబు దృష్టికి మంగళవారం సమస్యను తీసుకెళ్లింది. వెంటనే రూ.50 కోట్లు విడుదల చేయాల్సిందిగా ఆర్థిక విభాగం అధికారులకు ఎండీ ఆదేశాలు జారీ చేసినట్లు యూనియన్ నేతలు వెల్లడించారు. కాగా, ఆర్టీసీ ఛైర్మన్ పదవికి వర్ల రామయ్య చేసిన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. టీడీపీ హయాంలో ఛైర్మన్‌గా నియమితులైన రామయ్య ఈ నెల 26న పదవికి రాజీనామా చేశారు. ఆయనతోపాటు విజయవాడ జోనల్ ఛైర్మన్ ఎం.పార్థసారథి రాజీనామా కూడా ఆమోదం పొందింది.

జాతీయ జెండా రంగూ మారిపోయింది!

రాజకీయ అధికారం మార్పుతో జాతీయ జెండా రంగులు కూడా మారిపోతున్నాయి. అనంతపురం జిల్లా అమరాపురం మండలం తమ్మడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వేసిన జాతీయ జెండా రంగును తొలగించి వైసీపీ పార్టీ రంగు వేస్తున్నారు. గ్రామ సచివాలయానికి జాతీయ జెండా రంగు ఉండకూడదా అంటూ వైసీపీ నాయకుల తీరును స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

- అమరాపురం

పదం పలికి.. పాదం కలిపి..

విద్యార్థినులతో డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే నృత్యాలు!

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాముల పుష్పశ్రీవాణి విద్యార్థినులతో కలిసి డ్యాన్స్ చేశారు. విశాఖ శివారు మారికవలసలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌లో మంగళవారం రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న కొందరు విద్యార్థినులు.. వేదికపై ఉన్న డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిని కూడా తమతో డ్యాన్స్ చేయాలని అభ్యర్థించారు. మొదట్లో కొంచెం తటపటాయించినా తర్వాత మంత్రి, ఎమ్మెల్యే వారితో కలిసి మైకులో వచ్చిన పాటకు అనుగుణంగా పదం పలికి.. నృత్యం చేసి అలరించారు. -ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

ఉల్లంఘనలపై కొరడా!

- కాలేజీల అంశంపై సీఎం సీరియస్
- నాణ్యతపై రాజీ పడొద్దని ఆదేశం
- విద్యా సంస్కరణల కమిటీతో సమీక్ష

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): నిబంధనలను పాటించని కళాశాలలపై కఠినంగా వ్యవహరించాలని సీఎం జగన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్య నాణ్యత విషయంలో ఏ ఒక్కరూ రాజీ పడాల్సిన అవసరం లేదని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణలపై ప్రొఫెసర్ ఎన్.బాలకృష్ణన్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ తమ సిఫారసులను ముఖ్యమంత్రి జగన్‌కు మంగళవారం అందజేసింది. దీంతో ఆయా సిఫారసులపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్, ఉన్నత విద్యలపై కమిటీ ఛైర్మన్ బాలకృష్ణన్ ఈ సందర్భంగా కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..

● వచ్చే విద్యాసంవత్సరం నుంచి 1-8 తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెడుతున్నాం. దీనికి సంబంధించి పాఠ్యప్రణాళికను తయారు చేయాల్సి ఉంది. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా టీచర్లు ఉండేలా చూడాలి. టీచర్లకు ఉత్తమ శిక్షణ ఇవ్వాలి. స్కూళ్లలో ప్రారంభించిన 'నాడు-నేడు' కార్యక్రమం కొనసాగాలి. ఇవన్నీ సక్రమంగా చేయగలిగితేనే మార్పులు వస్తాయి. 45 వేల స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం. పిల్లల కోసం ఏర్పాటు చేసే ఫర్నిచర్ క్వాలిటీ విషయంలో రాజీపడొద్దు. పాఠ్యప్రణాళిక చాలా బలోపేతంగా ఉండాలి.

● ప్రైవేటు స్కూల్స్ ఇబ్బడిముబ్బడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్ స్కూళ్లలో ఉన్న నాణ్యతా ప్రమాణాలను కూడా పరిశీలించాలి. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని పరిశీలన చేయాలి. ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో నాణ్యతను పరిశీలించాలి. అగ్రికల్చర్ కాలేజీకి 100 ఎకరాలు ఉంటేనే అనుమతి ఇవ్వాలి. కానీ, రాష్ట్రంలోని ప్రైవేట్ అగ్రికల్చర్ కాలేజీల్లో ఈ భూమి ఉండటం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఫీజులు మాత్రం వసూలు చేస్తున్నారు. దీనిపై రెగ్యులేటరీ కమిషన్ నియంత్రణ ఉండాలి. ప్రైవేట్ జూనియర్ కాలేజీలు సరైన సదుపాయాలు, ప్రమాణాలు లేకుండా నడుస్తున్నాయి. ప్రమాణాలను ఉల్లంఘించిన వాటిని వెంటనే మూసేయాలి.

● ప్రైవేట్ వర్సిటీల్లో నాణ్యతా ప్రమాణాలపై నియంత్రణ చేయలేనప్పుడు వాటిని ఎందుకు ప్రోత్సహించాలి? వర్సిటీల ప్రమాణాలను తనిఖీచేసే అవకాశం లేనప్పుడు ఎందుకు ప్రోత్

విరాట్.. వరల్డ్ బెస్ట్ కెప్టెన్

న్యూఢిల్లీ: ప్రపంచ క్రికెట్‌లో విరాట్ కోహ్లీయే ఉత్తమ కెప్టెన్ అని జార్ఖండ్ స్పిన్నర్ షాబాజ్ నదీమ్ కొనియాడాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో ముగిసిన టెస్టు సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో నదీమ్ అరంగేట్రం చేశాడు. 'విరాట్ చేతుల మీదుగా టెస్టు క్యాప్ అందుకోవాలన్న నా చిరకాల స్వప్నం నెరవేరినందుకు సంతోషంగా ఉంది. నా దృష్టిలో ప్రపంచ క్రికెట్‌లో అతడే ఉత్తమ కెప్టెన్. ఇక, దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో నా ప్రదర్శన సంతృప్తిని ఇచ్చింది. దేశవాళీ క్రికెట్‌లోని అనుభవాన్నంతా ఉపయోగించి దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీశా' అని నదీమ్ చెప్పాడు.

షకీబల్‌పై ఐసీసీ కొరడా

గతవారం రోజులుగా కొనసాగుతున్న సంక్షోభానికి తోడు బంగ్లాదేశ్ క్రికెట్‌కు మరో ఝలక్ తగిలింది. పలు డిమాండ్లతో ఆటగాళ్ల సమ్మెకు నేతృత్వం వహించడంతో పాటు తమ బోర్డు వ్యతిరేక కంపెనీకి అంబాసిడర్‌గా ఉంటూ వార్తల్లో నిలిచిన స్టార్ ఆల్‌రౌండర్, కెప్టెన్ షకీబల్ హసన్ ఫిక్సింగ్ ఆరోపణల్లో చిక్కుకున్నాడు. దాదాపు రెండేళ్ల క్రితం తనను సంప్రదించిన భారత బుకీ వివరాలను సకాలంలో తమకు అందించనందుకు అతడిపై ఐసీసీ రెండేళ్ల నిషేధం విధించింది. దీంతో భారత్‌లో పర్యటించడానికి ఒక రోజు ముందే ఆ జట్టుకు గట్టి షాక్ తగిలినట్టయింది.

- బంగ్లా ఆల్‌రౌండర్‌పై రెండేళ్ల నిషేధం
- బుకీ విషయం చెప్పనందుకు ఫలితం

ఢాకా/దుబాయ్: ఆధునిక క్రికెట్‌లో స్టార్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు తెచ్చుకున్న షకీబల్ హసన్‌పై ఐసీసీ కొరడా ఝుళిపించింది. బంగ్లాదేశ్ టెస్టు, టీ20 కెప్టెన్‌గా ఉన్న అతడిపై అంతర్జాతీయ క్రికెట్ ఆడకుండా రెండేళ్లపాటు నిషేధం విధించింది. దీంతో త్వరలో భారత పర్యటనతో పాటు వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్, టీ20 ప్రపంచకప్‌నకు కూడా అతను దూరమైనట్టే. ఏడాదిన్నర కాలంగా ఫిక్సింగ్ కోసం భారత బుకీ దీపక్ అగర్వాల్ మూడు సార్లు సంప్రదించినా షకీబల్ ఆ విషయాన్ని ఐసీసీ అవినీతి నిరోధక యూనిట్ (ఏసీయూ)కు చేరవేయడంలో నిర్లక్ష్యం వహించాడు. ఇందులో ఒకటి గతేడాది ఐపీఎల్ సందర్భంగా చోటు చేసుకోవడం గమనార్హం. దీంతో సీరియస్ అయిన ఐసీసీ.. ఆర్టికల్ 2.4.4 ప్రకారం మూడు అభియోగాలు నమోదు చేసింది. అయితే విచారణలో భాగంగా తన తప్పులను అంగీకరించడంతో రెండేళ్ల నిషేధంలో ఓ ఏడాది కాలాన్ని సస్పెన్షన్‌లో ఉంచింది. దీని ప్రకారం అతడు ఐసీసీ నిబంధనలను సరిగా పాటిస్తే 2020, అక్టోబర్ 29 నుంచి తిరిగి క్రికెట్ ఆడే వీలుంటుంది. 'నేనెంతగానో ప్రేమిస్తున్న ఆట నుంచి నిషేధానికి గురైనందుకు చింతిస్తున్నా. అయితే బుకీ గురించి వివరాలు తెలపకపోవడం నేను చేసిన పొరపాటు. అందుకే నాపై విధించిన శిక్షను అంగీకరిస్తున్నాను. క్రికెట్‌లో అవినీతికి వ్యతిరేకంగా పోరాడే విషయంలో ఆటగాళ్లపై ఐసీసీ ఏసీయూ నమ్మకాన్ని ఉంచింది. కానీ ఈ విషయంలో నా బాధ్యతను విస్మరించాను. ఈ ఆట పారదర్శకంగా జరగాలని కోరుకునేవారిలో నేనూ ఒకడిని' అని షకీబల్ ఓ ప్రకటనలో పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. తప్పును అంగీకరించిన షకీబల్ యువ ఆటగాళ్లకు అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చాడని ఐసీసీ జీఎం అలెక్స్ మార్షల్ తెలిపారు. ఐసీసీ నుంచి వచ్చిన సూచనల మేరకే బంగ్లా జట్టు ప్రాక్టీస్ సెషన్లలో షకీబల్ పాల్గొనలేదు.

అసలేం జరిగింది..: నిబంధనల ప్రకారం ఏ స్థాయి క్రికెట్‌లోనైనా ఓ ఆటగాడిని ఫిక్సింగ్ కోసం బుకీలు సంప్రదిస్తే ఆ విషయాన్ని వెంటనే ఆయా బోర్డులు ఏసీయూకు తెలపాలి. కానీ ఇక్కడ షకీబల్ చూసీచూడనట్టుగా వదిలేయడం అతడి కెరీర్‌కు విఘాతమైంది. తొలిసారిగా 2018లో బంగ్లాదేశ్, శ్రీలంక, జింబాబ్వేల మధ్య జరిగిన ముక్కోణపు ట్రోఫీలో రెండుసార్లు భారత బుకీ దీపక్ అగర్వాల్ వాట్సాప్ ద్వారా సందేశం పంపాడు. ఆ తర్వాత అదే ఏడాది ఐపీఎల్‌లో ఏప్రిల్ 26న సన్‌రైజర్స్, పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్ సమయంలోనూ అగర్వాల్ అతడి సహాయం కోరాడు. జట్టు తుది కూర్పు, వ్యూహాలకు సంబంధించిన వివరాలు వెల్లడించాల్సిందిగా ఈ మూడు సందర్భాల్లో షకీబల్‌పై ఒత్తిడి తెచ్చాడు. అయితే ఇందుకు షకీబల్ అంగీకరించకపోయినా ఈ విషయాన్ని బంగ్లా బోర్డుకు కానీ, ఏసీయూకు కానీ చెప్పలేదు. అయితే ఆ తర్వాత ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న బీసీబీ ఏసీయూ షకీబల్‌తో పాటు సహచర ఆటగాళ్లను ప్రశ్నించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అప్పుడే ఐసీసీ ఈ ఉదంతంపై సీరియస్ అయ్యింది. ఈ ఏడాది జనవరి, ఆగస్టులో షకీబల్‌ను ప్రశ్నించిన ఐసీసీ ఏసీయూ ఓ నిర్ధారణకు వచ్చి ఆర్టికల్ 2.4.4 ప్రకారం మూడు అభియోగాలు నమోదు చేసింది. దీని ప్రకారం 'ఎవరైనా ఫిక్సింగ్ కోసం తమను సంప్రదించినప్పుడు వారి వివరాలను సదరు ఆటగాడు ఏసీయూకు తెలపకపోవడం' నేరమవుతుంది. అదీగాకుండా ఆలస్యంగా ఈ విషయం వెలుగులోకి వస్తే విచారణకు విఘాతం కలిగినట్టుగా ఐసీసీ భావిస్తోంది.

బుకీతో వాట్సాప్

ఏప్రిల్ 26, 2018న పంజాబ్‌తో ఐపీఎల్ మ్యాచ్‌లో హైదరాబాద్ తరఫున షకీబల్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో తను 28 పరుగులు చేయగా జట్టు 13 పరుగులతో గెలిచింది. ఈ మ్యాచ్‌కు సంబంధించి అగర్వాల్ నుంచి షకీబల్‌కు వాట్సాప్ సందేశం వచ్చింది. ఫలానా ఆటగాడు తుది జట్టులో ఉన్నాడా? అని అడగడంతో పాటు జట్టు అంతర్గత సమాచారాన్ని కోరాడు. ఇంతటితో ఆగకుండా బిట్ కాయిన్స్, డాలర్ అకౌంట్స్ గురించి మాట్లాడాడు. అలాగే షకీబల్ డాలర్ అకౌంట్ వివరాలను కూడా అడిగాడు. అయితే ఇందులో చాలా మెసేజ్‌లను షకీబల్ తొలగించాడు. కానీ విచారణలో అవన్నీ కూడా అగర్వాల్‌తో జరిపినవేనని అంగీకరించాడు. దీంతోపాటు 2017 బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్)లోనూ అతన్ని సంప్రదించినట్టు సమాచారం. వాస్తవానికి షకీబల్‌ను అగర్వాల్ ప్రత్యక్షంగా కలుసుకోవాలనుకున్నాడని ఐసీసీ తెలిపింది. అయితే అగర్వాల్ తీరు చూసి షకీబల్ ఆందోళన చెందాడని, అలాగే అతడు అడిగే విధానంతో అగర్వాల్ ఓ బుకీ అని నిర్ధారించుకున్నట్టు పేర్కొంది. ఈ అభియోగాలపై వాస్తవానికి గరిష్ఠంగా ఐదేళ్లు, కనిష్ఠంగా ఆరు నెలల నిషేధం పడుతుంది. అయితే షకీబల్ తన నేరాన్ని అంగీకరించడంతో అప్పీల్ చేసుకునే వీల్లేదు.

షకీబల్‌కు బంగ్లా ప్రధాని మద్దతు

ఢాకా: ఫిక్సింగ్ వ్యవహారంలో రెండేళ్ల నిషేధానికి గురైన స్టార్ క్రికెటర్ షకీబల్ హసన్ పొరపాటు చేశాడని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. అయితే అతడికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) మద్దతుగా ఉంటుందని భరోసానిచ్చారు. 'బుకీ గురించి సమాచారం ఇవ్వకపోవడం షకీబల్ చేసిన తప్పు. అది అందరికీ చాలా స్పష్టంగా అర్థమవుతోంది. దీన్ని అతడు కూడా అర్థం చేసుకున్నాడు. అయితే ఐసీసీ తీసుకున్న నిర్ణయంలో మా ప్రభుత్వం జోక్యం చేసుకోదు. కాకపోతే అతడికి బీసీబీ మద్దతుగా నిలుస్తుంది' అని ప్రధాని తెలిపారు. మరోవైపు ఈ కష్టకాలంలో అతడికి అండగా ఉంటామని, నిషేధం పూర్తయ్యాక షకీబల్ కోసం జట్టు ద్వారాలు తెరిచే ఉంటాయని బీసీబీ ప్రకటించింది.

బంగ్లా క్రికెట్‌కు కష్టమే..

షకీబల్ హసన్.. బంగ్లాదేశ్ క్రికెట్‌లో దిగ్గజ ఆటగాడే కాకుండా జట్టు విజయాల్లో అతడిదే కీలక పాత్ర. బ్యాటింగ్‌తో పాటు స్పిన్నర్‌గానూ అతడు ప్రత్యర్థి జట్లపై ఆధిక్యం ప్రదర్శిస్తుంటాడు. క్రీజులో షకీబల్ ఉంటే తమ విజయంపై బంగ్లా భరోసాగా ఉంటుంది. ఓవరాల్‌గా మూడు ఫార్మాట్లలో 11,752 పరుగులు, 562 వికెట్లు తీసిన ఈ 32 ఏళ్ల స్టార్ క్రికెటర్‌కు ఎన్నోసార్లు అద్భుత ఆటతీరుతో జట్టును గట్టెక్కించిన అనుభవం ఉంది. ఈ ఏడాది వన్డే వరల్డ్‌కప్‌లో అతడు 8 మ్యాచ్‌ల్లో 2 శతకాలతో 606 పరుగులు చేసి రన్స్ పరంగా మూడో స్థానంలో నిలిచాడు. అలాగే ఐసీసీ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో వన్డేల్లో నెంబర్‌వన్‌గా, టీ20ల్లో నెంబర్ టూగా, టెస్టుల్లో నెంబర్ 3గా ఉన్నాడంటేనే షకీబల్ సత్తా ఏమిటో అర్థమవుతుంది. అయితే, తాజాగా అతడిపై వేటు పడడం బంగ్లాదేశ్ క్రికెట్‌కు గడ్డుకాలమనే అనుకోవచ్చు. రాబోయే భారత పర్యటనతో పాటు టీ20 ప్రపంచకప్‌లోనూ అతడి ఆటతీరుపైనే అతిగా ఆధారపడిన బంగ్లా ఇప్పట్లో కోలుకోవడం కష్టమే. ఈ నేపథ్యంలో ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకుంటూ ముందుగా పటిష్ఠ టీమిండియాకు ఏమేరకు పోటీనిస్తుందో చూడాల్సిందే.

'ధోనీ రిటైర్మెంట్' హ్యాష్ ట్యాగ్ కలకలం!

న్యూఢిల్లీ: వరల్డ్‌కప్‌లో టీమిండియా సెమీస్ ఓటమి తర్వాత ధోనీ మళ్లీ బ్యాట్ పట్టలేదు. వెస్టిండీస్ టూర్, స్వదేశంలో దక్షిణాఫ్రికా పర్యటనకు మహీ దూరమయ్యాడు. దీంతో అతడు రిటైర్మెంట్ ప్రకటిస్తాడనే ఊహాగానాలు బలంగా వినిపించాయి. కానీ, ధోనీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయమూ ప్రకటించలేదు. తాజాగా బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు అతడిని ఎంపిక చేయలేదు. దీంతో మహీ భవిష్యత్‌పై పెద్దఎత్తున చర్చ జరుగుతుండగా.. మంగళవారం మహీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడన్నట్టుగా 'ధోనీ రిటైర్మెంట్స్ హ్యాష్ ట్యాగ్ ట్విటర్‌లో ట్రెండ్ కావడం కలకలం రేపింది. అయితే ఇది ఎవరో చేసిన తప్పుడు ప్రచారమని తెలియడంతో మహీ అభిమానులు మండిపడ్డారు. దీనికి కౌంటర్‌గా 'నెవర్ రిటైర్ ధోనీ' అంటూ ఫ్యాన్స్ ట్విటర్‌లో ట్రెండ్ చేశారు. 'ఎవరో కల్పితాలను ప్రచారం చేస్తున్నారు. అతడు టీ20లు తప్పకుండా ఆడతాడ'ని ఒకరు ట్వీట్ చేయగా.. 'కెరీర్‌కు ఎప్పుడు గుడ్‌బై చెప్పాలో మహీకి తెలుసు. అతడు కెరీర్ ముగించాలని ఎవరూ కోరుకోవడం లేద'ని మరో నెటిజన్ కామెంట్ చేశాడు.

సెమీస్‌లో నిఖత్, శివ థాపా

ఒలింపిక్ టెస్ట్ ఈవెంట్ బాక్సింగ్

టోక్యో: ఒలింపిక్ టెస్ట్ ఈవెంట్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో తెలుగమ్మాయి నిఖత్ జరీన్ (51 కిలోలు), శివ థాపా (63 కి) సహా ఏడుగురు భారత బాక్సర్లు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లి పతకాలు ఖాయం చేసుకున్నారు. నాలుగుసార్లు ఆసియా పతక విజేత శివ క్వార్టర్స్ బౌట్‌లో 5-0తో స్థానిక ఫేవరెట్ బాక్సర్ యుకి హిరకవాను చిత్తుచేశాడు. సెమీస్‌లో జపాన్‌కే చెందిన డైసుకె నరిమత్సుతో శివ తలపడతాడు. శివ మినహా మిగతా ఆరుగురు భారత బాక్సర్లు నిఖత్ జరీన్, సుమిత్ సాంగ్వాన్ (91 కి), ఆశిష్ (69 కి), వాన్లిమ్ పుయా (75 కి), సిమ్రన్‌జిత్ కౌర్ (60 కి), పూజా రాణి (75 కి) ఒక్క బౌట్ కూడా ఆడకుండానే నేరుగా సెమీస్ చేరారు. ప్రత్యర్థుల నుంచి వీళ్లకు తమ రౌండ్లలో బై లభించింది.

కొత్త కెప్టెన్లు మహ్మదుల్లా, మోమినుల్

షకీబల్‌పై నిషేధంతో భారత పర్యటనకు వెళ్లే టెస్టు, టీ20 జట్ల కెప్టెన్లను బంగ్లా క్రికెట్ బోర్డు మార్చింది. ఇంతకుముందు ఈ రెండు ఫార్మాట్లకూ షకీబల్ సారథిగా ఉన్నాడు. తాజా పరిస్థితుల నేపథ్యంలో టెస్టులకు మోమినుల్ హక్, టీ20లకు మహ్మదుల్లా రియాద్ కెప్టెన్లుగా నియమించారు. టీ20 జట్టులో షకీబల్ స్థానంలో లెఫ్టార్మ్ స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ జట్టులోకొచ్చాడు.

బుమ్రా.. వచ్చేస్తున్నాడట!

న్యూఢిల్లీ: పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అభిమానులకు శుభవార్త. వెన్నునొప్పితో నెల రోజులుగా ఆటకు దూరంగా ఉన్న బుమ్రా 'త్వరలో వచ్చేస్తున్నా' అంటూ ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేశాడు. జిమ్‌లో ఉన్న ఫొటోను ట్వీట్ చేశాడు. బుమ్రా అలా పోస్టు చేశాడో లేదో అది వైరల్‌గా మారింది. మితిమీరిన క్రికెట్ కారణంగా బుమ్రా వెన్ను కండరాల్లో చీలికలు వచ్చినట్టు పరీక్షల్లో బయటపడింది. వెంటనే మేల్కొన్న బీసీసీఐ అతడికి మెరుగైన చికిత్స కోసం ఏర్పాట్లు చేసింది. దీంతో స్వదేశంలో దక్షిణాఫ్రికా, బంగ్లాతో సిరీస్‌లకు బుమ్రాను ఎంపిక చేయలేదు.

రోహిత్

ప్రాక్టీస్‌కు కాలుష్యం అడ్డు

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉండడంతో భారత ఆటగాళ్ల అవుట్‌డోర్ ప్రాక్టీస్ కష్టంగానే కనిపిస్తోంది. వచ్చే నెల 3న బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టీ20కి అరుణ్ జైట్లీ స్టేడియం వేదిక కానుంది. 31న ఇక్కడకు చేరుకోనున్న భారత జట్టు.. రెండు ట్రైనింగ్ సెషన్లలో పాల్గొనే విధంగా షెడ్యూల్ చేశారు. అయితే శుక్ర, శనివారాల్లో నెలకొనే వాతావరణ పరిస్థితులను బట్టి ప్రాక్టీస్ సెషన్‌ను ఎలా నిర్వహించాలన్న నిర్ణయం తీసుకుంటామని జట్టు మేనేజ్‌మెంట్ వర్గాలు తెలిపాయి. 'మ్యాచ్ ఎలా అనేదే పెద్ద సమస్య. వాతావరణం మెరుగుపడకపోతే రోహిత్ అండ్ కో జిమ్‌లోనే ఎక్కువగా గడిపే అవకాశం ఉంటుంద'ని వివరించాయి. కాగా, గురువారం ఉదయం బంగ్లా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొననుంది. కానీ, అది ఆలస్యమయ్యే అవకాశాలున్నాయని డీడీసీఏ అధికారి తెలిపారు.

విరాట్ సహా జట్టుకు పటిష్ఠ భద్రత

న్యూఢిల్లీ: విరాట్ కోహ్లీకి ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో కెప్టెన్‌తో పాటు టీమిండియా ఆటగాళ్లందరికీ భద్రతను పటిష్ఠం చేశారు ఢిల్లీ పోలీసులు. వచ్చేనెల 3న బంగ్లాదేశ్-భారత్ మధ్య తొలి టీ20 జరగనుంది. దీంతో ఆటగాళ్లంతా రేపటినుంచి ఇక్కడి జైట్లీ స్టేడియంలో ప్రాక్టీస్ చేయనున్న సందర్భంగా జట్టుకు భద్రతను పెంచాలని ఢిల్లీ పోలీసులకు ఆదేశాలు అందినట్టు తెలిసింది. రెగ్యులర్ కెప్టెన్ కోహ్లీ ఈ సిరీస్‌కు దూరమైనప్పటికీ.. అతని భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోనున్నట్టు పోలీసులు వెల్లడించారు.

దాదా ఒప్పించాడు!

తొలి డే/నైట్ టెస్టు ఆడనున్న భారత్

వచ్చే నెల 22నుంచి ఈడెన్‌లో మ్యాచ్

కోల్‌కతా: భారత టెస్టు క్రికెట్‌లో చారిత్రక ఘట్టం చోటు చేసుకోనుంది. ఇన్నేళ్లుగా డే/నైట్ టెస్టుకు దూరంగా ఉన్న టీమిండియా.. ఇప్పుడా ముచ్చటను తీర్చుకోనుంది. వచ్చేనెల బంగ్లాదేశ్‌తో భారత్ తొలి డే/నైట్ టెస్టు ఆడనుందని బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మంగళవారమిక్కడ ధ్రువీకరించాడు. గులాబీ బంతి క్రికెట్‌కు ఎప్పుడో మద్దతు పలికిన దాదా.. బీసీసీఐ బాస్‌గా విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నాడు. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా వచ్చేనెల 22 నుంచి 26 వరకు ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే ఆఖరి మ్యాచ్ డే/నైట్ ఫార్మాట్‌లో జరగనుంది. తొలుత గంగూలీ ప్రతిపాదనను బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ), ఆ దేశ ప్లేయర్లు వ్యతిరేకించారు. అయితే, అనేక సంప్రదింపుల అనంతరం డే/నైట్ టెస్టు ఆడేందుకు బంగ్లాను దాదా ఒప్పించగలిగాడు. 'పింక్ బాల్ టెస్ట్ ఆడనున్నట్టు బీసీబీ ధ్రువీకరించింది. టెస్టు క్రికెట్‌కు ఇదో శుభ పరిణామం. డే/నైట్ టెస్టు ఆడేందుకు అంగీకరించిన కోహ్లీకి ధన్యవాదాల'ని గంగూలీ చెప్పాడు. దేశంలో తొలి పింక్ బాల్ మ్యాచ్ గంగూలీ హయాంలోనే నిర్వహించారు. 2016లో క్యాబ్ అధ్యక్షుడిగా సౌరవ్ ఆధ్వర్యంలో సూపర్ లీగ్ ఫైనల్ డే/నైట్ ఫార్మాట్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో ఆడిన వృద్ధిమాన్ సాహా, మహమ్మద్ షమి ఈ చారిత్రక మ్యాచ్‌లో ఆడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దులీప్ ట్రోఫీని కూడా మూడు సీజన్లపాటు ఇదే తరహాలో నిర్వహించినా.. బ్రాడ్‌కాస్టర్ల నుంచి పెద్దగా స్పందన లేక పోవడంతో కొనసాగించలేకపోయారు. మయాంక్ అగర్వాల్, అశ్విన్, కుల్దీప్ యాదవ్, ఇషాంత్‌లకు పింక్ బాల్ క్రికెట్ ఆడిన అనుభవం ఉంది. అయితే, తేమ కారణంగా బంతిని సరిగా పట్టుకోలేకపోవడంపై స్పిన్నర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కానీ, అది పెద్ద ఇబ్బంది కాబోదని గంగూలీ భరోసా ఇస్తున్నాడు. డే/నైట్ వన్డేల తరహాలో స్ప్రేను ఉపయోగిస్తామన్నాడు. టెస్టు క్రికెట్‌కు పునర్వైభవం తీసుకురావడానికి పింక్ బాల్ క్రికెట్ దోహదం చేయగలదన్న ఆశాభావంతో ఉన్నట్టు దాదా చెప్పాడు.

గంట ముందుగానే ఆరంభం!

తొలి డే/నైట్ టెస్టును విజయవంతం చేసేందుకు బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) ప్రయత్నిస్తోంది. దీంట్లో భాగంగా ఈ మ్యాచ్ సమయాన్ని ఓ గంట ముందుకు జరిపే ఆలోచనలో ఉంది. సహజంగా మధ్యాహ్నం 2.30కు మొదలవ్వాల్సిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకుల సౌకర్యార్థం 1.30 నుంచే జరపాలని భావిస్తున్నారు. దీంతో మ్యాచ్ రాత్రి 8.30కు ముగియడంతో ఇబ్బంది లేకుండా తమ ఇళ్లకు చేరుకోవచ్చని క్యాబ్ కార్యదర్శి అవిశేక్ దాల్మియా తెలిపారు. మ్యాచ్ సమయంపై బీసీసీఐ నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉంది. అలాగే స్టేడియం నిండేందుకు రోజువారీ టిక్కెట్ల రేటును రూ.50, 100, 150గా నిర్ణయించారు.

'డే/నైట్' బంగ్లాకు కలిసొచ్చేదే!

డొమింగో

ఢాకా: డే/నైట్ టెస్ట్ మ్యాచ్ నిర్ణయాన్ని బంగ్లాదేశ్ కోచ్ రస్సెల్ డొమింగో స్వాగతించాడు. ఇరు జట్లకూ పింక్ బాల్ టెస్ట్‌లు ఆడిన అనుభవం లేదు. దీంతో ఆతిథ్య భారత్‌పై బంగ్లాకు ఇది కలసి వచ్చే అంశమన్నాడు. 'కోచ్‌గా నాకు ఇదో మంచి అవకాశం. ఇరు జట్లకూ ఇదో కొత్త అనుభవం. ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్నామ'ని డొమింగో చెప్పాడు. సన్నద్ధమయ్యేందుకు తగిన సమయం లేకపోయినా.. పింక్ బాల్ టెస్ట్‌ను చాలెంజ్‌గా తీసుకుంటామన్నాడు. తనకున్న అనుభవాన్ని ఆటగాళ్లతో పంచుకుంటానని చెప్పాడు. తొలి టెస్ట్ ముగిసిన తర్వాతనే డే/నైట్ మ్యాచ్ గురించి ఆలోచిస్తామన్నాడు.

మళ్లీ ఓడిన హైదరాబాద్

ఐఎస్ఎల్

జంషెడ్‌పూర్: ఇండియన్ సూపర్ లీగ్ ఫుట్‌బాల్ పోటీల్లో హైదరాబాద్ జట్టు వరుసగా రెండో ఓటమిని మూటగట్టుకుంది. తొలి మ్యాచ్ ఓటమి నుంచి పాఠాలు నేర్వని హైదరాబాద్ జట్టు అవే తప్పిదాలు పునరావృతం చేసి అభిమానులను నిరాశపరిచింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో జంషెడ్‌పూర్ చేతిలో 1-3తో హైదరాబాద్ పరాజయం పాలైంది. ఈ గెలుపుతో జంషెడ్‌పూర్ 6 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. జంషెడ్‌పూర్ తరఫున ఫరూక్ (34వ ని.), అంకిత్ (62వ ని.), కాస్టల్ (75వ ని.) గోల్స్ చేయగా, హైదరాబాద్ నుంచి మార్సెలిన్హో (45వ ని.) ఏకైక గోల్ కొట్టాడు. ఆట తొలి అర్ధభాగంలో ఇరుజట్లు హోరాహోరీగానే తలపడ్డాయి. మిడ్ ఫీల్డర్ ఫరూక్ ఆట 34వ నిమిషంలో తొలి గోల్ చేసి జంషెడ్‌పూర్ ఖాతా తెరిచాడు. ఆట తొలి అర్ధభాగం మరికొద్ది సెకన్లలో ముగుస్తుందనగా మార్సెలిన్హో హైదరాబాద్ తరఫున గోల్ చేసి 1-1తో స్కోరును సమం చేశాడు. విరామం తర్వాత గేర్ మార్చిన జంషెడ్‌పూర్ స్ట్రయికర్లు హైదరాబాద్ గోల్ పోస్ట్‌పై విరుచుకుపడ్డారు. 62వ నిమిషంలో అంకిత్ గోల్ చేయగా మరో 13 నిమిషాల వ్యవధిలో కాస్టల్ మూడో గోల్ చేసి 3-1తో జట్టుకు తిరుగులేని ఆధిక్యం అందించాడు. ఇదే ఆధిక్యాన్ని మ్యాచ్ చివరిదాకా కొనసాగించిన జంషెడ్‌పూర్ గెలిచింది.

పదేళ్లలో 318 మంది పాత్రికేయుల హత్య

సోమాలియాలో అధికం.. జాబితాలో భారత్ కూడా..

వాషింగ్టన్, అక్టోబరు 29: పదేళ్ల కాలంలో 318 మంది పాత్రికేయులు హత్యకు గురయ్యారు. 13 దేశాల్లో 222 మంది జర్నలిస్టుల హత్యలు ఇప్పటికీ మిస్టరీగానే మిగిలాయి. పరిశోధనాత్మక జర్నలిస్టుల అణచివేతలో భాగంగానే హింసకు పాల్పడుతున్నట్టు కమిటీ టూ ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్(సీపీజే) తెలిపింది. ఈ విషయంలో సోమాలియా అగ్రభాగాన ఉంది. అక్కడ 25 మంది పాత్రికేయులు హత్యకు గురి కాగా.. ఆ కేసులను ఇప్పటికీ ఛేదించలేకపోయారు. సోమాలియా అగ్రభాగాన నిలవడం వరుసగా ఇది ఐదో ఏడాది. జర్నలిస్టుల హత్యల్లో సిరియాది రెండో స్థానం కాగా.. ఇరాక్ మూడోస్థానంలో ఉంది. దక్షిణ సూడాన్, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, బ్రెజిల్, బంగ్లాదేశ్, రష్యా, నైజీరియా, భారత్‌లలో విధుల నిర్వహణ జర్నలిస్టులకు కత్తి మీద సామే!

కొత్త కొలువుల కోసం పరుగులు!

రెండు నెలల్లో మూడు రెట్లు పెరిగిన 'సెర్చింగ్'.. అధిక వేతనాల కోసమే మార్పు కోరుకుంటున్న ఐటీ నిపుణులు

న్యూఢిల్లీ, అక్టోబరు 29: ఐటీ రంగంలో జంపింగ్ జిలానీలకు కొదవలేదు. కొత్త కొలువుల కోసం అన్వేషిస్తున్న ఐటీ నిపుణుల సంఖ్య రెండు నెలల్లోనే ఏకంగా మూడు రెట్లు పెరిగిందని ఎక్స్‌ఫీనో సంస్థ వెల్లడించింది. మార్పు కోరుకుంటున్న వారిలో 15 ఏళ్ల అనుభవం ఉన్న వారూ ఉండటం విశేషం. 13 అగ్ర ఐటీ కంపెనీల్లోని 17.2 లక్షల మంది ఉద్యోగులను అధ్యయనం చేసి ఈ విషయాలు తెలిపింది.

- ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కొత్త కొలువుల కోసం అన్వేషించిన వారు దాదాపు 4.72 లక్షలు(27శాతం).
- అంతకుముందు రెండు నెలల్లో వేరొక ఉద్యోగం కోసం వెతుకులాడిన వారి సంఖ్య 1.68 లక్షలే!
- ఐటీ సర్వీసుల కంపెనీల వేతనాల్లో పెరుగుదల 5 శాతం కన్నా తక్కువగా ఉండటంతో ఉద్యోగులు మరో ఉద్యోగాన్ని వెతుక్కుంటున్నారు.
- 10-25 ఏళ్ల అనుభవం ఉన్న మధ్య, ఎగువ స్థాయి మేనేజర్లు కొత్త కొలువుల కోసం ఎక్కువగా అన్వేషిస్తున్నారు.

సౌదీ రాజు సల్మాన్‌తో ప్రధాని మోదీ కరచాలనం

భద్రతపై భారత్-సౌదీ సహకారం

- ఇరు దేశాధినేతల భేటీలో నిర్ణయం.. ఉగ్రవాదానికి ఖండన

రియాద్, అక్టోబరు 29: ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం సౌదీ రాజు సల్మాన్ బిన్ అబ్దుల్ అజీజ్ అల్ సౌద్‌తో భేటీ అయ్యారు. భద్రతా అంశాల్లో పరస్పర సహకారం ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించారు. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. రెండు రోజుల పర్యటనకు సోమవారం రాత్రి ఇక్కడకు చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. మోదీ గౌరవార్థం సౌదీ రాజు విందు ఇచ్చారు. ఈ భేటీ వివరాలను విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి టీఎస్ త్రిమూర్తి మీడియాకు తెలిపారు. వ్యవసాయం, చమురు-సహజ వాయువు, తీర ప్రాంత భద్రత, పునరుత్పాదక శక్తి, సాంకేతిక విభాగాల్లో సహకారంపై వారు చర్చించారు.

కశ్మీర్‌లో బెంగాలీ కూలీల కాల్చివేత

శ్రీనగర్, అక్టోబరు 29: జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో మంగళవారం ఆరుగురు కశ్మీరేతర కూలీలను ఉగ్రవాదులు కాల్చి చంపారు. మరొక కూలీ పరిస్థితి విషమంగా ఉంది. వారందరూ పశ్చిమబెంగాల్‌కు చెందినవారే. పుల్వామా జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న ఓ పాఠశాలకు రక్షణగా ఉన్న సీఆర్పీఎఫ్ బలగాలపై మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. జమ్మూకశ్మీరులో వాస్తవ పరిస్థితులను అంచనా వేసేందుకు యూరోపియన్ యూనియన్‌కు చెందిన 23 మంది ఎంపీల బృందం శ్రీనగర్ చేరుకుంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం శ్రీనగర్ చేరుకున్న ఈ బృందానికి స్థానికులు సంపూర్ణ బంద్‌తో స్వాగతం పలికారు. భారీ భద్రత నడుమ ఈయూ ఎంపీలను బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల్లో విమానాశ్రయం నుంచి హోటల్‌కు తీసుకెళ్లారు. వీరి పర్యటనపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. మరోవైపు శ్రీనగర్‌తోపాటు లోయలోని అనేక ప్రాంతాల్లో ఆందోళనకారులకు, భద్రతా దళాలకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కాగా, కశ్మీరులో నెలకొన్న పరిస్థితులపై ఐక్య రాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేసింది. కశ్మీరీల హక్కులను పునరుద్ధరించాలంటూ భారత ప్రభుత్వాన్ని కోరింది.

మహా ప్రతిష్టంభన..?

వచ్చే ఐదేళ్లూ నేనే సీఎం

- సేనకు షా హామీ ఇవ్వలేదు: ఫడణవీస్
- శివసేన ఆగ్రహం- బీజేపీతో భేటీ రద్దు
- సేన ముందుకొస్తే మేం రెడీ: కాంగ్రెస్

ముంబై, అక్టోబరు 29: మహారాష్ట్రలో బీజేపీ-శివసేన మధ్య కీచులాట తారాస్థాయికి చేరింది. లోక్‌సభ ఎన్నికల ముందు కుదిరిన ఒప్పంద సమయంలో అధికారాన్ని చెరో రెండున్నరేళ్లూ పంచుకోడానికి అమిత్ షా ఒప్పుకున్నారంటూ శివసేన చేస్తున్న వాదనను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. 'నేను అమిత్ షాతో మాట్లాడాను. అధికారం చెరిసగం కాలం పంచుకోవడానికి తానెలాంటి హామీ ఇవ్వలేదని ఆయన స్పష్టంగా చెప్పారు. వచ్చే ఐదేళ్లూ బీజేపీ సారథ్య ప్రభుత్వమే ఉంటుంది. నేనే సీఎంగా ఉంటాను" అని ఫడణవీస్ మీడియా సమావేశంలో తేల్చిచెప్పారు. ఈ మాటలతో శివసేన చిందులు తొక్కింది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మంగళవారం సాయంత్రం 4 గంటలకు బీజేపీ నేతలతో జరగాల్సిన సమావేశాన్ని రద్దు చేసింది.

బీజేపీతో టచ్‌లో సేన ఎమ్మెల్యేలు

45 మంది శివసేన ఎమ్మెల్యేలు బీజేపీ సారథ్య ప్రభుత్వానికి సానుకూలంగా ఉన్నారని బీజేపీ ఎంపీ సంజయ్ కకాడే ఓ బాంబు పేల్చారు. 'వీరంతా ఫడణవీస్‌తో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. అందులో కొందరు మంత్రులు కూడా ఉన్నారు. వారంతా ఉద్ధవ్‌కు నచ్చజెప్పి మరికొన్ని మంత్రిపదవుల కోసం ఒప్పందం కుదుర్చుకుంటారు" అని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఆసక్తి

బీజేపీ-శివసేన మధ్య ప్రతిష్టంభనను సానుకూలంగా మల్చుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. "శివసేన నిర్దిష్ట ప్రతిపాదనలతో ముందుకొస్తే పరిశీలించడానికి సిద్ధం. మా అధినాయకత్వంతోనూ, మిత్రపక్షమైన ఎన్సీపీతోనూ చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ ప్రకటించారు.

వీడియో విడుదల చేసిన సేన

"మేం మాట తప్పలేదు. ఉద్ధవ్ నివాసానికి అమిత్ షా వచ్చినపుడు భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి హామీనీ ఇవ్వలేదు. నేనూ ఆ సమావేశంలో పాల్గొన్నాను. మా మీద విమర్శలు చేస్తూ సామ్నాలో శివసేన సంపాదకీయాలు రాయడం దురదృష్టకరం. ఇది మిత్రపక్ష స్ఫూర్తి కాదు" అని ఫడణవీస్ అన్నారు. మరి 50-50 ఫార్ములా ఏమిటని మీడియా ప్రశ్నించగా 'అది మీకు త్వరలోనే తెలుస్తుంది' అని బదులిచ్చారు. ఆదిత్య ఠాక్రేను డిప్యూటీ సీఎం చేస్తారా? అని ప్రశ్నించగా.. సరైన నిర్ణయం తీసుకుంటామని దాటవేశారు. ఫడణవీస్ వ్యాఖ్యలతో స్పందించిన శివసేన 'జరయాద్ కరో జబానీ(హామీ గుర్తుకు తెచ్చుకోండి) శీర్షికన ఓ పాత వీడియో క్లిప్పింగ్‌ను ఆయనకు పంపింది. అది ఈ ఏడాది ఫిబ్రవరి 18 నాటిది. అధికారంలోకి వచ్చాక పదవులు, బాధ్యతలు చెరిసగం పంచుకుందామని ఫడణవీస్ అందులో వ్యాఖ్యానించినట్లు ఉంది. "ఈ విషయాన్ని ఆయన కెమెరా ఎదుట స్పష్టంగా అన్నారు. మరిప్పుడు అనలేదంటే.. నిజానికి వేరే నిర్వచనం ఇవ్వాలేమో" అని సేన నేత సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. కాగా ఈ ప్రతిష్టంభనకు అమిత్ షా- ఉద్ధవ్ ఠాక్రే ముగింపు పలుకుతారని మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రకాంత్ పాటిల్ స్పష్టం చేశారు. 50-50 పంపిణీ విధివిధానాలను ఖరారు చేసేది వారిద్దరేనని వివరించారు. "చెరి సగం అన్నది అధికారం విషయంలోనే తప్ప సీఎం పదవిని చెరి రెండున్నరేళ్లు పంచుకోవడం కాదు" అని బీజేపీ వర్గాలు చెప్పాయి. బుధవారం జరిగే బీజేపీ శాసన సభా పక్ష సమావేశానికి షా హాజరుకావడం లేదు. కేంద్ర పరిశీలకులుగా నరేంద్రసింగ్ తోమర్, జాతీయ ఉపాధ్యక్షుడు అవినాష్ రాయ్ ఖన్నా హాజరవుతారు.

దుష్యంత్‌లు లేరు!

మరోవైపు- హరియాణాలో మాదిరిగా ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టేందుకు కూడా శివసేన నిరాకరించింది. "జైలు శిక్ష అనుభవిస్తున్న ఓ నేత కుమారుడు దుష్యంత్ ఇక్కడ లేడు" అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యపై దుష్యంత్ చౌటాలా కన్నుమన్నారు. 'మా నాన్న అజయ్ చౌటాలా ఆరేళ్లుగా జైలుశిక్ష అనుభవిస్తున్నారు. ఆ శిక్షా కాలం పూర్తి కాకుండా ఆయన బయటకు రారు. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగనివి. మహారాష్ట్ర గొడవలో మమ్మల్నెందుకు లాగుతారు?" అని ఆక్షేపించారు.

కిందపడ్డ కానిస్టేబుల్.. పరామర్శించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, అక్టోబరు 29: రాష్ట్రపతి కోవింద్ తన నిరాడంబరతను మరోసారి చాటుకున్నారు. దెబ్బ తగిలి బాధపడుతున్న ఓ కానిస్టేబుల్ దగ్గరకు వెళ్లి మరీ పరామర్శించారు. ఢిల్లీలో సీఎస్ఆర్ అవార్డుల ప్రదానోత్సవంలో కోవింద్ పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన సమయంలో వేదికకు దగ్గరగా ఉన్న ఓ మహిళా కానిస్టేబుల్ కాలు మడతపడి కింద పడిపోయింది. జాతీయ గీతం ముగిసిన వెంటనే కోవింద్ ఆమె దగ్గరకు వెళ్లి పరామర్శించారు.

ప్రవాసులను దోచుకునే 'చాకా'

న్యూయార్క్, అక్టోబరు 29: ప్రవాస భారతీయుల ఇళ్లనే టార్గెట్ చేసి మరీ దోచుకుంటున్న ఓ దొంగల రాణికి అమెరికా కోర్టు 37 ఏళ్ల జైలు శిక్ష విధించింది. టెక్సాస్‌లో చాకా కాస్మో(44) అనే మహిళ ఓ గ్యాంగ్‌ను నడుపుతోంది. ఈ బృంద సభ్యులు రెక్కీ నిర్వహించి ప్రవాస భారతీయుల ఇళ్లను గుర్తించేవారు. తర్వాత కాస్మో సూచనలమేరకు కొంతమంది ఆయా ఇళ్లకు వెళ్లి దొంగతనాలకు పాల్పడేవారు. ఒక రోజు వారి పాపం పండి పోలీసుల చేతికి చిక్కారు. కాస్మో నేరాలు రుజువుకావడంతో 37 ఏళ్ల జైలు శిక్ష విధించారు.

కిలో ప్లాస్టిక్ చెత్త ఇస్తే భోజనం

కోరాపుట్, అక్టోబరు 29: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలంటూ ప్రచారం చేయడమేకాదు.. ఆ దిశగా ప్రజలను మళ్లించేందుకు ఒడిసాలోని కోరాపుట్ జిల్లా కోట్‌పాడ్ ప్రాంతంలో వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎవరైనా కిలో ప్లాస్టిక్ చెత్తను తెచ్చి ఇస్తే వారికి ఉచితంగా భోజనం పెడతామని ప్రకటించారు. అంతేకాదు ఈ విధానాన్ని అమలు చేశారు కూడా. మొదటిరోజే ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. పదిమంది తలా కిలో చెత్తను తీసుకువచ్చి ఆహారం తీసుకున్నారు.

7 నెలల్లో 14 శిఖరాలు ఎక్కాడు!

కర్మాండు, అక్టోబరు 29: చెట్టులెక్కగలవా.. ఓ నరహరి పుట్టలెక్కగలవా అని.. ఎవరైనా నేపాల్‌కు చెందిన నిర్మల్ పూర్జాను అడిగితే.. చెట్లేం ఖర్మ.. ఏకంగా కొండలే ఎక్కగలను అంటూ బదులిస్తాడు. ప్రపంచంలోని 8వేల మీటర్లకు పైబడిన 14 శిఖరాలను ఏడు నెలల కాల వ్యవధిలో ఎక్కేశానని నిర్మల్ ప్రకటించాడు. ఇంత తక్కువ సమయంలో 14 శిఖరాలను ఎక్కడం ఓ రికార్డని పేర్కొన్నాడు. గతంలో పోలాండ్ పర్వతారోహకుడొకరు ఇదే ఫీట్‌ను ఏడేళ్లలో పూర్తిచేస్తే.. తనకు ఏడు నెలలే పట్టిందని చెప్పాడు.

టెర్రర్ హిట్ లిస్టులో కోవింద్, మోదీ, షా, కోహ్లీ!

న్యూఢిల్లీ, అక్టోబరు 29: రాష్ట్రపతి కోవింద్, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇంకా పలువురు ప్రముఖులను హతమార్చేందుకు ఒక ఉగ్రవాద సంస్థ కుట్రపన్నింది. ఈ మేరకు ఉగ్రవాద సంస్థ నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కు ఒక బెదిరింపు లేఖ అందింది. హిట్ లిస్టులో బీజేపీ వృద్ధ నేత ఎల్‌కే అడ్వాణీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్, భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ పేర్లు ఉన్నాయని తెలిసింది.

సుజిత్ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి కళామేరీ

బోరులో పడిన చిన్నారి మృతి

చెన్నై, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని తిరుచ్చి సమీప నడుకాట్టుపట్టిలో నాలుగు రోజుల క్రితం బోరుబావిలో పడిన రెండేళ్ల బాలుడు సుజిత్ విల్సన్‌ను కాపాడేందుకు చేసిన యత్నం ఫలించలేదు. 88 అడుగుల లోతులో కుళ్లిన స్థితిలో ఉన్న అతని మృతదేహాన్ని సహాయక బృందాలు మంగళవారం వేకువజామున వెలికితీశాయి. మంత్రులు, తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ సంతాపం వ్యక్తం చేశారు. సుజిత్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.10 లక్షలు, అన్నాడీఎంకే తరఫున మరో రూ.10లక్షల సాయాన్ని సీఎం పళనిస్వామి ప్రకటించారు. డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ రూ.10 లక్షల సాయం అందించారు.

● లాస్ ఏంజిలెస్‌లో మరో కార్చిచ్చు

లాస్ ఏంజిలెస్, అక్టోబరు 29: అమెరికాలోని కాలిఫోర్నియా అడవుల్లో మరో కార్చిచ్చు రేగింది. లాస్ ఏంజిలెస్‌కు 65కి.మీ. దూరంలోని గెట్టీ మ్యూజియం ప్రాంతంలో సోమవారం అంటుకున్న ఈ మంటను గెట్టీ ఫైర్‌గా పిలుస్తున్నారు. ఇది ఆవాస ప్రాంతాల వైపు విస్తరిస్తోంది. గంటకు 60-70 కి.మీ. వేగంతో వీస్తున్న గాలుల ఉధృతికి 615 కి.మీ. మేర పాకింది. కాలిఫోర్నియాలోనూ 10 కార్చిచ్చుల ధాటికి ఆ రాష్ట్ర వ్యాప్తంగా 2.5 కోట్ల మంది డేంజర్ జోన్‌లో ఉన్నారు.

సముద్రంలో బగ్దాదీ ఖననం

వాషింగ్టన్, అక్టోబరు 29: సొరంగంలో తనను తాను పేల్చుకుని చనిపోయింది ఐఎస్ చీఫ్ అల్ బగ్దాదీయే అని ఎలా నిర్ధారించారు? ఈ ప్రశ్నకు సమాధానం... డీఎన్ఏ పరీక్ష! మరి... బగ్దాదీ డీఎన్ఏ నమూనాలను అంతకుముందు ఎలా సేకరించారు? ఈ ప్రశ్నకు ఆసక్తికరమైన సమాధానం లభించింది. అదే... బగ్దాదీ లోదుస్తులు (డ్రాయర్లు). ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను సిరియన్ డెమొక్రటిక్ ఫోర్సెస్ (ఎస్డీఎఫ్) ప్రతినిధి పౌలాట్ క్యాన్ బయటపెట్టారు. ఆయన తెలిపిన ప్రకారం... బగ్దాదీ కదలికలపై ఈ ఏడాది మే 15వ తేదీ నుంచే కన్నేసి ఉంచారు. అమెరికా నిఘా విభాగం సీఐఏ, ఎస్డీఎఫ్ నిఘా విభాగం తరఫున పలువురు కుర్దు సీక్రెట్ ఏజెంట్లు రంగంలోకి దిగారు. బగ్దాదీ పిల్లి మార్చినట్లుగా తరచూ తన మకాం మార్చేవాడు. బగ్దాదీకి బాగా దగ్గరగా వెళ్లగలిగే సిరియన్ కుర్దు ద్వారా... రెండు డ్రాయర్లు సేకరించారు. దాని ద్వారా ముందుగానే డీఎన్ఏను గుర్తించారు. శనివారం సొరంగంలో బగ్దాదీ తనను తాను పేల్చుకున్న అనంతరం... పోర్టబుల్ డీఎన్ఏ టెస్టింగ్ యంత్రం ద్వారా పరీక్ష నిర్వహించారు. అండర్‌వేర్ ద్వారా సేకరించిన డీఎన్ఏతో ఇది సరిపోలడంతో 'చనిపోయింది బగ్దాదీయే. వందశాతం పక్కా' అని ప్రకటించారు. బగ్దాదీ ఇద్లిబ్ ప్రావిన్స్‌లో ఉన్నట్లు గుర్తించడం నుంచి అతడి మరణం దాకా మొత్తం ఆపరేషన్‌లో ఎస్డీఎఫ్ కీలక పాత్ర పోషించినట్లు పౌలాట్ క్యాన్ తెలిపారు. లాడెన్ విషయంలో చేసినట్లే... అల్ బగ్దాదీ మృతదేహాన్ని కూడా సముద్ర గర్భంలో పాతిపెట్టారు. అంత్యక్రియల్లో ఇస్లాం సంప్రదాయ పద్ధతులను అనుసరించారు.

తదుపరి సీజేఐ.. జస్టిస్ బోబ్డే

ఉత్తర్వులు జారీ, వచ్చే 18న ప్రమాణం.. పదవీకాలం 17 నెలలు

జస్టిస్ బోబ్డే

న్యూఢిల్లీ, అక్టోబరు 29: తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ శరద్ అరవింద్ బోబ్డే(63)నియమితులయ్యారు. ఆయన నియామక పత్రాలపై రాష్ట్రపతి కోవింద్ సంతకం చేయగా, న్యాయశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుత సీజేఐ రంజన్ గొగోయ్ నవంబరు 17న పదవీ విరమణ చేయనుండగా, ఆ మర్నాడు జస్టిస్ బోబ్డే ప్రమాణం చేయనున్నారు. ఆయన 17 నెలలు పదవిలో కొనసాగుతారు.

లాయర్ల కుటుంబం నుంచి జడ్జి: మహారాష్ట్రకు చెందిన జస్టిస్ బోబ్డే న్యాయవాదుల కుటుంబం నుంచి వచ్చిన న్యాయమూర్తి. ఆయన తండ్రి,తాత కూడా న్యాయవాదులే. జస్టిస్ బోబ్డే ఎన్నో కీలక తీర్పులిచ్చారు. అయోధ్యపై ఇటీవలే వాదనలు పూర్తయిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ బోబ్డే సభ్యుడు. త్వరలో ఈ ధర్మాసనం తీర్పు ఇవ్వనున్నది. ప్రైవసీ హక్కును ప్రాథమిక హక్కుగా ప్రకటిస్తూ 2017లో తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ బోబ్డే ఉన్నారు. సీజేఐ గొగోయ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను విచారించిన త్రిసభ్య కమిటీకి జస్టిస్ బోబ్డే నేతృత్వం వహించారు. నాగ్‌పూర్‌లో 1956 ఏప్రిల్ 24న పుట్టిన జస్టిస్ బోబ్డే 1978 నుంచి బాంబే హైకోర్టులో ప్రాక్టీసు చేపట్టారు. 2000లో అదే హైకోర్టులో జడ్జి అయ్యారు. 2012లో ఎంపీ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. 2013లో సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి లభించింది.

మానవ హక్కుల సంఘం ఏర్పాటు చేయించండి

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో మానవహక్కుల కమిషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ ఏపీ పౌరహక్కుల అసోసియేషన్(ఏపీసీఎల్ఏ) జాయింట్ సెక్రటరీ బి.మోహనరావు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఏపీ మానవహక్కుల కమిషన్ కొంతకాలంగా స్తబ్దుగా ఉందని, దీంతో ఆ కమిషన్‌లో 8వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కమిషన్‌కు సంబంధించిన ఇద్దరు సభ్యుల కాలపరిమితి 2015లో ముగియగా, చైర్మన్ జస్టిస్ ఎన్ఏ కక్రూ 2016 చివరిలో రిటైర్ అయ్యారన్నారు. అప్పటి నుంచి కమిషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నమూ చేయలేదని వివరించారు. అందువల్ల ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయించి, కమిషన్‌ను పునరుద్ధరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థించారు.

రైల్వే టికెట్ చార్జీ ఓటీపీతో వాపస్

న్యూఢిల్లీ, అక్టోబరు 29: అనివార్య కారణాలతో రైల్వే టికెట్‌ను రద్దు చేసుకునే వారికి ఇకపై వన్ టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ)తో చార్జీ డబ్బు వెనక్కి వస్తుంది. ఈ మేరకు ఐఆర్‌సీటీసీ ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతానికి ఈ సేవలు ఐఆర్‌సీటీసీ అధీకృత ఏజెంట్ల ద్వారా టికెట్ బుక్ చేసుకునే ప్రయాణికులకు మాత్రమే అందుతాయి.

మాపై వరకట్న వేధింపుల కేసు కొట్టేయండి

- హైకోర్టును ఆశ్రయించిన చిన్నారులు

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ముందూవెనుకా ఆలోచించకుండా పోలీసులు తమపై నమోదు చేసిన వరకట్న వేధింపుల కేసును కొట్టివేయాలని కోరుతూ కొంతమంది పెద్దలతో పాటు నలుగురు చిన్నారులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిని హైకోర్టు విచారణకు స్వీకరించింది. గుంటూరు జిల్లా చంద్రాపురానికి చెందిన పి.బిందుకు, గత ఏడాది ఆదరణకుమార్‌తో వివాహమైంది. అయితే అదనపు కట్నం తీసుకురావాలంటూ తన భర్త, అత్తమామలతో పాటు ఆడపడుచులు, వారి భర్తలు తనను వేధిస్తున్నారని గత సెప్టెంబరు 26వ తేదీన బిందు గుంటూరు టౌన్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు వరకట్న వేధింపుల కింద కేసు నమోదు చేశారు. ఇందులో బిందు పేర్కొన్న పెద్దలతో పాటు 11 ఏళ్లలోపు వయసున్న చిన్నారుల పేర్లనూ చేర్చడంతో వారు కోర్టుని ఆశ్రయించారు.

పీపీలు, జీపీల నియామకంపై తీర్పు వాయిదా

- హోంశాఖ, న్యాయశాఖల మెమోలపై హైకోర్టు స్టే

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): దిగువ కోర్టులో పీపీలు, జీపీలు, ఏజీపీల నియామకం కోసం కొత్త జాబితా పంపించాలని ఆయా జిల్లాల కలెక్టర్లను కోరుతూ రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి జారీ చేసిన మెమోలను హైకోర్టు సస్పెండ్ చేసింది. దీనిపై తీర్పు వెలువరించేంత వరకూ ఈ నిలుపుదల కొనసాగుతుందని పేర్కొంది. జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పీపీల పోస్టుల భర్తీ కోసం కొత్త ప్యానెల్ పంపించాలని గత నెల 18వ తేదీన హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమో జారీ చేశారు. దానికి అనుగుణంగా ప్యానెల్ పంపించాలంటూ ఆయా జిల్లాల కలెక్టర్లకు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లేఖలు పంపించారు. దీనిని వ్యతిరేకిస్తూ కృష్ణా, ప్రకాశం, కడప, అనంతపురం, పశ్చిమగోదావరి, నెల్లూరు, గుంటూరు, విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు జిల్లాలకు చెందిన 50 మంది పీపీలు, న్యాయాధికారులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అదేవిధంగా జీపీలు, ఏజీపీల నియామకం కోసం నూతన జాబితా పంపించాలని కోరుతూ న్యాయశాఖ కార్యదర్శి గత నెల 19న కలెక్టర్లకు మెమో జారీ చేశారు. దీనిని సవాల్ చేస్తూ ప్రకాశం, కృష్ణా జిల్లాలకు చెందిన 14 మంది ఏజీపీలు హైకోర్టును ఆశ్రయించారు. తమకు సమాచారం లేకుండానే కొత్త నియామకాల కోసం మెమోలు జారీ చేశారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలతోనే తమను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్లు వివరించారు. తమ మూడేళ్ల పదవీకాలం పూర్తికాక ముందే తొలగింపునకు ప్రయత్నిస్తున్నారని, అందువల్ల హోంశాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి జారీ చేసిన మెమోల అమలును నిలిపివేయాలని అభ్యర్థించారు.

ఏ కారణంతో తొలగిస్తారు?

- 'ఉపాధి'లో నాన్ అఫీషియల్ మెంబర్ల
- తొలగింపు జీవో నిలుపుదల.. ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు

అమరావతి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): 'ఉపాధి' చట్టం కింద రాష్ట్ర ఉపాధి హామీ మండలి ద్వారా నియమితులైన 2, 3 కేటగిరీలకు చెందిన నాన్ అఫీషియల్ మెంబర్లను తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో అమలును హైకోర్టు నిలుపుదల చేసింది. ఆరు వారాల పాటు దీనిని సస్పెండ్ చేస్తూ... దీనిపై తగిన వివరణ ఇవ్వాలని ప్రతివాదులను ఆదేశించింది. జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 'ఉపాధి'లో నాన్ అఫీషియల్ సభ్యులుగా ఉన్న వివిధ సంస్థలకు చెందిన పదిమందిని తొలగిస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జీవో (154) విడుదల చేసింది. ఇందులో 2, 3 కేటగిరీలకు చెందిన నాన్ అఫీషియల్ మెంబర్లుగా ఉన్న సింగంసెట్టి సుబ్బరామయ్య, సత్రం రామకృష్ణుడు, పోతుగంటి పీరయ్య, కట్టిపల్లి భవానీ, వీరంకి వెంకటగురుమూర్తి, మొవ్వా లక్ష్మీ సుభాషిణి, వి.సురేంద్రబాబు, జి.నారాయణస్వామి హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి ముందు విచారణ జరిగింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. పిటిషనర్లను ఆయా పదవుల్లో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2017 మార్చి 14వ తేదీన జీవో జారీ చేసిందని, ఆ మేరకు వారి పదవీకాలం మూడేళ్లపాటు కొనసాగాల్సి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి కనీసం ఎలాంటి నోటీసులూ ఇవ్వకుండా పదవుల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ఇలా వ్యవహరించిందన